


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :85 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 18 - నవంబర్- 2025

## స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దు



- రిజర్వేషన్ పరిమితులను ఉల్లంఘిస్తే స్థానిక సంస్థల ఎన్నికలు నిలిపివేయాల్సి ఉంటుంది
- స్పష్టం చేసిన సర్వోన్నత న్యాయస్థానం

## మరణశిక్షపై తొలిసారిగా
# స్పందించిన షేక్ హసీనా

- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష
- ఇది పక్షపాతంతో కూడిన రాజకీయ కుట్ర అని విమర్శించిన హసీనా
- అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో విచారణకు సిద్ధమంటూ సవాల్



ఢిల్లి : బంగ్లాదేశ్ రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. ఆ దేశ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనాకు మరణశిక్ష విధిస్తూ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసీటీ) కాసేపటి క్రితం సంచలన తీర్పు వెలువరించింది. గతేడాది జులైలో జరిగిన ప్రదర్శనల సందర్భంగా మానవతా వ్యతిరేక నేరాలకు పాల్పడ్డారని నిర్ధారిస్తూ ఈ శిక్ష ఖరారు చేసింది. అయితే, ఈ తీర్పును షేక్ హసీనా తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా పక్షపాతంతో కూడిన, రాజకీయ ప్రేరేపిత తీర్పు అని ఆమె అభివర్ణించారు. మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'రిగ్డ్ ట్రిబ్యునల్' ఈ తీర్పు ఇచ్చిందని హసీనా ఆరోపించారు. ఈ మేరకు ఐఏఎన్ఎస్ తన కథనంలో వెల్లడించింది. "ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాని ఈ ప్రభుత్వంలోని కొందరు తీవ్రవాదులు, నన్ను, నా పార్టీ అవామీ లీగ్‌ను మిగతా..2లో

## సౌదీ అరేబియా ప్రమాదం...
# ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేసిన ప్రధాని
- గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష
- సౌదీ ప్రభుత్వంతో మన అధికారులు సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడి



ఢిల్లి : సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారత యాత్రికులతో వెళుతున్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో అందరూ నిద్రలో ఉండటంతో 45 మంది సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రియాద్‌లోని భారత ఎంబసీ, జెడ్డాలోని కాన్సులేట్ అవసరమైన సహాయం అందిస్తాయని వెల్లడించారు. మిగతా..2లో

## సౌదీలో బస్సు ప్రమాదం.. రంగంలోకి కేటీఆర్.. మైనార్టీ నేతలకు కీలక ఆదేశాలు



- ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు,
- కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మైనార్టీ నాయకుల ప్రత్యేక బృందం సౌదీకి బయలుదేరేందుకు ఏర్పాట్లు ప్రారంభించింది.

హైదరాబాద్: : సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన మైనార్టీ సోదరుల

## విద్యతో పాటు విలువలు,
# విశ్వాసం అదే 'పెహచాన్'

- 'పెహచాన్ ద స్ట్రీట్ స్కూల్' పేరుతో మురికివాడల్లోని పిల్లలకు ఉచితంగా విద్య
- 10 కేంద్రాల్లో 1,200 మంది వాలంటీర్లతో 1700 మంది విద్యార్థులకు బోధన
- సామాజిక సేవలో రామోజీ ఎక్సెలెన్స్ అవార్డ్




వివరాలు 2లో..

హైదరాబాద్: : దిల్లీలోని నోయిడా ప్రాంతానికి చెందిన ఆకాశ్? టాండన్? మార్కెటింగ్? ప్రొఫెషనల్?, సోషల్? యాక్టివిస్ట్?. 'పెహచాన్? ద స్ట్రీట్? స్కూల్'? పేరుతో మురికివాడల్లోని పిల్లలకు చదవు చెబుతారు. ప్రస్తుతం 10 కేంద్రాల్లో 1,200 మంది వాలంటీర్లు, 1700 మంది విద్యార్థులున్నారు. పదేళ్లుగా క్రౌడ్? ఫండింగ్?తో ఉచితంగా విద్యను అందిస్తున్నారు. కార్పొరేట్? పాఠశాలల స్థాయిలో పేద విద్యార్థులకు జీవన నైపుణ్యాల్లోనూ శిక్షణ ఇస్తున్నారు. ఈయన చేసిన సేవలకుగానూ కస్టోడియన్? ఆఫ్? హ్యూమానిటీ అవార్డు, మోస్ట్? ప్రామిసింగ్ ఎన్జీవో ఇన్ ట్రాన్స్‌ఫార్మింగ్ లైవ్స్ త్రూ స్ట్రీట్, టీచర్ వారియర్స్ అవార్డులు

## అంగన్వాడీ చిన్నారుల కోసం ప్రభుత్వం
# సరికొత్త స్కీమ్.. దేశంలోనే తొలిసారిగా..

- రాష్ట్రంలోని పోషకాహార లోపాన్ని అధిగమించి, తెలంగాణ రాష్ట్రాన్ని పోషకాహార లోప రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని
- "అభివృద్ధిలో వెనుకున్న ములుగు జిల్లాను ఈ కార్యక్రమానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకోవడం జరిగిందని సీతక్క తెలిపారు.
- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు పనిచేసేలా అంగన్వాడీ టీచర్లు అంకితభావంతో కృషి చేయాలన్నారు.



అంగన్వాడీ చిన్నారుల కోసం తెలంగాణ ప్రభుత్వం సరికొత్త స్కీమ్ అమలుకు శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలిసారిగా అంగన్వాడీ ప్రీస్కూల్ చిన్నారులకు రోజూ 100 మి.లీ చొప్పున విజయ పాలు పంపిణీ చేసే పైలట్ ప్రాజెక్టును ములుగు జిల్లాలో ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని మంత్రి సీతక్క సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీ అంగన్వాడీ కేంద్రంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పోషకాహార లోపాన్ని అధిగమించి, తెలంగాణ రాష్ట్రాన్ని పోషకాహార లోప రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు.

## వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 నుంచి ఢిల్లీ-షాంఘై మధ్య నాన్‌స్టాప్ విమానాలు

- వారానికి నాలుగు సార్లు బోయింగ్ 787-8 విమానంతో సేవలు
- 2026లో ముంబై నుంచి కూడా షాంఘైకి సర్వీసులు ప్రారంభించే యోచన
- ఇటీవల ఇండిగో కూడా చైనాకు విమానాలు పునఃప్రారంభం



ఢిల్లి : టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిరిండియా విమానయాన సంస్థ సోమవారం కీలక ప్రకటన చేసింది. మిగతా..2లో

## సౌదీ బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం...

- మక్కా నుంచి మదీనాకు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదంలో 45 మంది మృతి
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రివర్గం
- అంత్యక్రియల కోసం ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీకి పంపించాలని నిర్ణయం

ఢిల్లి : సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం మిగతా..2లో

## పగబట్టిన వాన దేవుడు..



- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సోమవారం, మంగళవారం భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ప్రకటించింది
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచనలు జారీ చేసింది.

అమరావతి, నవంబర్ 17: నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంక సమీపంలో శనివారం ఏర్పడిన అల్పపీడనం మరింత చురుకుగా

# స్థానిక సంస్థల ఎన్నికలపై సర్కార్ కీలక నిర్ణయం

- హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది.
- దాదాపు నాలుగు గంటలుగా ఈ సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో గిగ్ వర్కర్ల బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.



హైదరాబాద్, నవంబర్ 17: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో అదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయబావుట ఎగురవేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాంటి వేళ రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 9వ తేదీ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. తొలుత సర్పంచ్ ఎన్నికలు వెళ్లాలని.. ఆ తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లకు ఆదేశాలు ఇవ్వాలని ఈ భేటీలో నిర్ణయించింది. అలాగే 50 శాతం రిజర్వేషన్లు మించకుండా ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. మరో వారం, పది రోజుల్లో ఈ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. డిసెంబర్, 8,9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. దాదాపు నాలుగు గంటలుగా ఈ సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో గిగ్ వర్కర్ల బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. 50% రిజర్వేషన్లకు లోబడి ఎన్నికలకు వెళ్లాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.

## ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్... సజ్జనార్ కు పవన్ కల్యాణ్ అభినందనలు



- ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడిని అరెస్ట్ చేయడంపై పవన్ కల్యాణ్ స్పందన
- పైరసీ వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోందని ఆందోళన
- బెట్టింగ్, పాంజీ స్కీమ్‌లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ చర్యలనూ కొనియాడిన పవన్
- ఈ చర్యలు భారత సినీ పరిశ్రమకు మేలు చేస్తాయని వ్యాఖ్య

## మొదటి పేజి తరువాయి

# సౌదీ బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం...

రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మంత్రివర్గం తీర్మానించింది. మక్కా నుంచి మదీనాకు యాత్రికులను తీసుకువెళుతున్న బస్సుకు ప్రమాదం జరిగిన దుర్ఘటనలో 45 మంది మృతి చెందిన విషయం విదితమే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ఈ ఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది. ప్రభుత్వ ప్రతినిధి బృందంగా మంత్రి అజారుద్దీన్, మజ్లిస్ ఎమ్మెల్యే, మరియు మైనార్టీ విభాగానికి చెందిన ఒక అధికారి వెంటనే సౌదీ అరేబియాకు వెళ్లాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. మరణించిన వారి కుటుంబ సభ్యుల అభీష్టం మేరకు మృతదేహాలను అక్కడే మత సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించడానికి, ఒక్కో బాధిత కుటుంబం నుంచి ఇద్దరు కుటుంబ సభ్యులను సౌదీ అరేబియాకు తీసుకువెళ్లడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 నుంచి ఢిల్లీ-షాంఘై మధ్య నాన్‌స్టాప్ విమానాలు

దాదాపు ఆరేళ్ల విరామం తర్వాత చైనాకు మళ్లీ తమ సర్వీసులను నడుపుతున్నట్టు వెల్లడించింది. వచ్చే ఏడాది (2026) ఫిబ్రవరి 1 నుంచి ఢిల్లీ, చైనాలోని షాంఘై నగరాల మధ్య నాన్‌స్టాప్ విమానాలను నడపనున్నట్లు తెలిపింది. ఈ మార్గంలో వారానికి నాలుగు సార్లు బోయింగ్ 787-8 విమానాలతో సేవలు అందిస్తామని ఎయిరిండియా పేర్కొంది. ఈ విమానంలో బిజినెస్ క్లాస్‌లో 18 ఫ్లాట్ బెడ్ సీట్లు, ఎకానమీ క్లాస్‌లో 238 విశాలమైన సీట్లు అందుబాటులో ఉంటాయని వివరించింది. అంతేకాకుండా, అవసరమైన అనుమతులు లభిస్తే 2026లోనే ముంబై నుంచి కూడా షాంఘైకి నాన్‌స్టాప్ సర్వీసులను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఈ సర్వీసుల పునఃప్రారంభంపై ఎయిరిండియా సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ మాట్లాడుతూ, “ఇది కేవలం ఒక కొత్త మార్గాన్ని ప్రారంభించడం కాదు. రెండు గొప్ప ప్రాచీన నాగరికతలు, ఆధునిక ఆర్థిక శక్తుల మధ్య ఇదొక వారధి వంటిది. వాణిజ్యం, విద్య, వైద్యం, సాంస్కృతిక రంగాల్లో ప్రయాణికులకు అవకాశాలు కల్పిస్తున్నందుకు సంతోషంగా ఉంది” అని అన్నారు. 2020 ప్రారంభంలో నిలిచిపోయిన విమాన సంబంధాలను పునరుద్ధరించేందుకు ఇటీవల భారత్-చైనా మధ్య కుదిరిన దౌత్య ఒప్పందాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సర్వీసుల కోసం దశలవారీగా బుకింగ్స్ ప్రారంభిస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. కాగా, ఇటీవలే ఇండిగో సంస్థ కూడా ఢిల్లీ నుంచి చైనాలోని గ్వాంగ్‌జౌకు రోజువారీ విమాన సర్వీసులను ప్రారంభించిన విషయం తెలిసిందే.

# మరణశిక్షపై తొలిసారిగా స్పందించిన షేక్ హసీనా

రాజకీయంగా అంతం చేయాలనే దురుద్దేశంతోనే ఈ కుట్ర పన్నారని” ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూనస్ పాలనలో దేశంలో ప్రజా సేవలు కుప్పకూలాయని, శాంతిభద్రతలు క్షీణించాయని ఆమె విమర్శించారు. గతేడాది జరిగిన ఆందోళనల్లో ఇరువర్గాల మరణాల పట్ల తాను విచారం వ్యక్తం చేస్తున్నానని, అయితే నిరసనకారులను చంపమని తాను గానీ, తన పార్టీ నేతలు గానీ ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హసీనా స్పష్టం చేశారు. తనపై మోపిన ఆరోపణలను సరైన న్యాయస్థానం ముందు ఎదుర్కోవడానికి తాను భయపడనని తెలిపారు. ఈ కేసును హేగ్‌లోని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) ముందు విచారణ జరపాలని తాను తాత్కాలిక ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నానని, అక్కడ తాను నిర్దోషిగా బయటకు వస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఐసీసీ విచారణ జరిపితే తమ మానవ హక్కుల ఉల్లంఘనలు బయటపడతాయనే భయంతోనే తాత్కాలిక ప్రభుత్వం తన సవాల్‌ను స్వీకరించడం లేదని ఆమె ఆరోపించారు.

# సౌదీ అరేబియా ప్రమాదం... ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి

సౌదీ అరేబియా ప్రభుత్వ అధికారులతో భారత ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని ఆయన తెలిపారు. మదీనా-మక్కా రహదారిపై జరిగిన బస్సు ప్రమాదంలో భారతీయులు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. అధికారులు ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు సేకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు కిరణ్ రిజిజు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్ట సమయంలో వారికి దేవుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

# ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్... సజ్జనార్ కు పవన్ కల్యాణ్ అభినందనలు

అమరావతి : ప్రముఖ పైరసీ వెబ్‌సైట్లు ‘ఐబొమ్మ’, ‘బప్పం టీవీ’ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులను, నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న పైరసీపై ఉక్కుపాదం మోపడం స్వాగతించదగ్గ పరిణామమని ట్వీట్ చేశారు. “సినిమా పైరసీ ముఠాను అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీ సజ్జనార్ కి అభినందనలు. డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలను విడుదలైన రోజునే ఇంటర్నెట్ లో పోస్ట్ చేస్తున్న ముఠాల వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహా యజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు. పైరసీలో కీలకంగా ఉన్న ఐబొమ్మ, బప్పమ్ వెబ్ సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, అతనితోనే వాటిని మూయించివేయడం స్వాగతించదగ్గ పరిణామం. పోలీసులకు సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు బృందం చేసిన ఆపరేషన్ విజయవంతమైంది. ఈ ఆపరేషన్లో భాగమైన పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీసజ్జనార్ కు అభినందనలు తెలియచేస్తున్నాను. బెట్టింగ్ మాఫియా, పొంజీ స్కీమ్స్ లాంటివాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, వాటి వల్ల ప్రజలు ఏ విధంగా ఆర్థికంగా చితికిపోతున్నారో సజ్జనార్ చైతన్యపరుస్తున్నారు. ఆయనతో ఓ సందర్భంలో సమావేశమైనప్పుడు పొంజీ స్కీమ్స్ మూలంగా ప్రజలు ఆర్థికంగా ఏ విధంగా మోసానికి గురై నష్టపోతున్నారో వివరించారు. అలాగే బెట్టింగ్ యాప్స్ ను నియంత్రించేందుకు సజ్జనార్ చేపట్టిన కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లోనూ కదలిక తీసుకువచ్చింది. ఆయన నేతృత్వంలో చేపట్టే చర్యలు కచ్చితంగా తెలుగు సినిమాకే కాదు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయి” అని పవన్ కల్యాణ్ వివరించారు.

# అంగన్వాడీ చిన్నారుల కోసం ప్రభుత్వం సరికొత్త స్కీమ్.. దేశంలోనే తొలిసారిగా..

“అభివృద్ధిలో వెనుకున్న ములుగు జిల్లాను ఈ కార్యక్రమానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకోవడం జరిగిందని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమం విజయాన్ని బట్టి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. ఈ విజయవంతానికి అంగన్వాడీ టీచర్లు చురుకైన పాత్ర పోషించాలని మంత్రి సూచించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు పనిచేసేలా అంగన్వాడీ టీచర్లు అంకితభావంతో కృషి చేయాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులను కలిసి అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించాలని కోరారు.

నిర్లక్ష్యం చేస్తే ఆస్తుల జప్తు

మంత్రి సీతక్క ఇదే వేదికపై వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే పిల్లలకు గట్టి హెచ్చరిక చేశారు. “తల్లిదండ్రులను ఎవరైతే పిల్లలు నిర్లక్ష్యం చేస్తారో వారి నుండి ఆస్తులను జప్తు చేసి తల్లిదండ్రుల పేరు మీదకు మార్చడం జరుగుతుందని తెలిపారు

బాల్య వివాహాలు వద్దు

అనంతరం బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాలపై ఏర్పాటు చేసిన పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. బాల్య వివాహాలు పిల్లల అభివృద్ధికి విఘాతమని, ములుగును బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.

# సౌదీలో బస్సు ప్రమాదం.. రంగంలోకి కేటీఆర్.. మైనార్టీ నేతలకు కీలక ఆదేశాలు

కుటుంబాలకు అండగా నిలవడానికి తెలంగాణ బీఆర్ఎస్ నాయకత్వం అప్రమత్తమైంది. ప్రమాద సమాచారం అందిన వెంటనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు, అవసరమైన సహాయ చర్యలను పరిశీలించేందుకు సౌదీకి వెళ్లాలని బీఆర్ఎస్ మైనార్టీ నేతలకు కేటీఆర్ సూచించినట్లు సమాచారం. ఈ క్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీతో సహా పలువురు సీనియర్ మైనార్టీ నేతలతో కేటీఆర్ ఫోన్‌లో మాట్లాడి అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చినట్లు తెలిసింది.

పిల్లర్స్ తవ్వితే.. కుంగిన 5 అంతస్తుల భవనం..


కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మైనార్టీ నాయకుల ప్రత్యేక బృందం సౌదీకి బయలుదేరేందుకు ఏర్పాట్లు ప్రారంభించింది. పరిస్థితులు తెలుసుకుని బాధిత కుటుంబాలతో సమన్వయం చేసేందుకు ఈ బృందం అక్కడికి వెళ్లనుంది. ఇదిలా ఉండగా, సౌదీ బస్సు ప్రమాదంపై తెలంగాణ హజ్ కమిటీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ఘటనలో 45 మంది మృతి చెందినట్లు హజ్ కమిటీ స్పష్టం చేసింది. మరణించిన వారంతా హైదరాబాద్‌కు చెందినవారేనని వెల్లడించింది. సౌదీ ప్రమాదంతో మైనార్టీ సంఘాలలో తీవ్ర విషాదం నెలకొన్న నేపథ్యంలో, బాధిత కుటుంబాలకు సహాయ చర్యలను వేగవంతం చేయడానికి ప్రభుత్వ,

# విశాఖ ఉక్కుపై ప్రభుత్వం కీలక ప్రకటన

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్‌ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది.

### ఇంతకీ ఏం జరిగిందంటే..

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇది కార్మికుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాలు చెల్లిస్తామని ఆ సర్క్యులర్‌లో యాజమాన్యం పేర్కొన్నట్లు కార్మిక సంఘాలు చెబుతున్నాయి. దీని వల్ల నష్టపోతామని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. దాంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు(సోమవారం) ఉక్కు కార్యాలయం ముట్టడికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేది లేదని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. తాజాగా విశాఖ ఉక్కు యాజమాన్యం తీసుకొచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఈ వివాదం రేగింది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో



తమందరికీ యాజమాన్యం పూర్తి జీతాలు అందజేసిందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. నవంబర్ నుంచి మాత్రం అందుకు భిన్నంగా జీతాలు చెల్లింపు ఉంటుందని యాజమాన్యం చెబుతోందని కార్మిక సంఘాలు అంటున్నాయి. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాల చెల్లింపులు ఉంటాయని సంస్థ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేయడంపై వారంతా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా 100 శాతం ఉత్పత్తి జరిగితేనే 100 శాతం జీతాలు ఇస్తామని యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొందని చెబుతున్నారు. దాని వల్ల తాము నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు కార్మికులు. ముడి పదార్థాలు సరిగ్గా అందుబాటులో లేవని.. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. దీని వల్ల లక్షిత ఉత్పత్తి సాధించడం సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ముడి సరకు అందుబాటులో ఉండి.. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉంటే.. ఉత్పత్తి సాధ్యమవుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. అలాంటి వేళ.. ప్రభుత్వం విశాఖ ఉక్కుపై కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దు

## మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పరిమితికి సంబంధించి సుప్రీంకోర్టు సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. వచ్చే నెలలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం పరిమితికి మించకుండా చూడాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఒకవేళ రిజర్వేషన్ కోటా పరిమితులను ఉల్లంఘిస్తే ఎన్నికలను నిలిపివేయాల్సి వస్తుందని హెచ్చరించింది. 2022లో జేకే బాంథియా కమిషన్ తన నివేదికలో? ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ)కు 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఫార్సు చేసింది. దానికంటే ముందున్న పరిస్థితి ప్రకారం మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని జస్టిస్ సూర్యకాంత్?, జస్టిస్? జోయ్?మాల్యా బాగ్చిలతో కూడిన సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అయితే మహారాష్ట్ర సర్కార్? తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యర్థన మేరకు తదుపరి విచారణను నవంబర్ 19కి వాయిదా వేసింది. అయితే ఎన్నికల్లో రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని స్పష్టం చేసింది. “ఇప్పటికే ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, కోర్టు తన ఆర్డర్?ను నిలిపివేయాలన్నదే పిటిషన్ సారాంశమైతే, మేము ఎన్నికలను నిలిపివేస్తాం. ఈ సర్వోన్నత న్యాయస్థానం అధికారాలను మీరు పరీక్షించవద్దు. రాజ్యాంగ ధర్మాసనం నిర్దేశించిన 50 శాతం రిజర్వేషన్ పరిమితిని మేము ఎప్పుడూ పెంచాలని అనుకోలేదు. ఈ ధర్మాసనంలో కూర్చున్న మేము అలా చేయలేము కూడా. బాంథియా కమిషన్ నివేదిక ఇప్పటికీ సబ్?-జ్యూడిస్? పరిధిలో ఉంది. అందుకే అంతకు ముందు ఉన్న పరిస్థితి ప్రకారం ఎన్నికలు నిర్వహించడానికి మేము అనుమతిస్తున్నాం” అని మహారాష్ట్ర సర్కార్?కు సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

### ఒకప్పుడు 70 శాతం మేర రిజర్వేషన్లు ఉన్నాయిగా!

కొన్ని సందర్భాల్లో మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో 70 శాతానికి మించి రిజర్వేషన్లు ఇచ్చారని పేర్కొంటూ దాఖలైన పిటిషన్లపై కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలకు నామినేషన్ దాఖలు సోమవారంతో ముగిసిందని, సుప్రీంకోర్టు మే 6వ తేదీన ఇచ్చిన ఉత్తర్వును పరిగణనలోకి తీసుకునే ఈ ఎన్నికలు నిర్వహించడానికి మహారాష్ట్ర సర్కార్ సిద్ధమైందని తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన జస్టిస్ బాగ్చి కీలక వ్యాఖ్యలు చేశారు. “మాకు పరిస్థితిపై పూర్తి అవగాహన ఉంది. బంథియా కమిటీ నివేదికకు ముందు ఉన్న పరిస్థితులు కొనసాగవచ్చని మేము సూచన చేశాం. అయితే దీని అర్థం 27 శాతం రిజర్వేషన్లు అన్ని వర్గాలకు వర్తింపజేయాలనా? ఒక వేళ అదే జరిగితే, మేము ఇప్పుడు



ఇచ్చిన ఆదేశాలు, గతంలో ఇదే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు విరుద్ధం అవుతుంది” అని పేర్కొన్నారు.

### మహారాష్ట్ర లోకల్ బాడీ ఎలక్షన్స్?

మహారాష్ట్రలోని 246 మున్సిపల్ కౌన్సిల్స్?, 42 నగర పంచాయితీలకు 2025 డిసెంబర్? 2న ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. దీని ప్రకారం, నవంబర్? 10-17 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఇచ్చారు. దీని తర్వాత నామినేషన్ విత్?డ్రా చేసుకోవడానికి నవంబర్? 25 వరకు గడువు ఇచ్చారు. దీని తర్వాత నవంబర్? 26న అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తారు. డిసెంబర్? 2న ఎన్నికలు అయిన తర్వాత డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# పగబట్టిన వాన దేవుడు.. నేడు, రేపు దంచికొట్టుడే!

## మొదటి పేజి తరువాయి

నేటి నుంచి తమిళనాడు, కేరళలో భారీ వర్షాలు పడనున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సోమవారం, మంగళవారం భరీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. దీని ప్రభావంతో నేడు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. అలాగే ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచనలు జారీ చేసింది. రేపు కూడా నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాల అవకాశముంది. ప్రకాశం,శ్రీసత్యసాయి ,వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా ప్రాంతాల్లో గంటకు 35 నుంచి 55కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని అమరావతి



వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇక ఉత్తర కోస్తాలో పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వాయవ్య భారతం నుంచి వీస్తున్న గాలుల ప్రభావంతో కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో చలి పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఆరు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. దీంతో నేడు, రేపు రెండు రోజుల్లో చలిగాలులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇక నవంబర్ 21న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. దీని ప్రభావంతో నవంబర్ 24 నుంచి 27 తేదీల మధ్య కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

### తెలంగాణలో వాతావరణం ఇలా..

తెలంగాణలో మాత్రం పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రాత్రి ఉష్ణోగ్రతలు మరింత పడిపోతున్నాయి. కొన్ని చోట్ల 6 డిగ్రీలకు పడిపోయే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ క్రమంలో రాబోయే మూడు రోజులు 10 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్, వికారాబాద్, మెదక్, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, మంచిర్యాల, వరంగల్ జిల్లాలలో 6 నుండి 10 డిగ్రీల లోపు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. సిర్పూర్.. 7.4, శేరిలింగంపల్లి.. 10, రామచంద్రాపురం.. 11.4, రాజేంద్రనగర్.. 11.9, చందానగర్.. 12.5 చొప్పున ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి.

## మొదటి పేజి తరువాయి

# విద్యతో పాటు విలువలు, విశ్వాసం అదే ‘పెహచాన్’

పెహచాన్‌ను ప్రారంభించాలనే ప్రేరణ ఎలా, ఎప్పుడు కలిగింది?

చదువుకునే రోజుల్లో ఢిల్లీలోని ఓ మురికివాడకు వెళ్లా. అక్కడ పది వేల జనాభా ఉంది. డబ్ల్యూహెచ్‌వో కార్యాలయం, సీఎం కార్యాలయం, రాష్ట్రపతి భవన్, పోలీస్ కమిషనరేట్, ఇండియాగేట్ వంటివి ఆ బస్తీ చుట్టూ ఉన్నాయి. అయినా ఆ బస్తీలో విద్యుత్తు, పాఠశాల, తాగునీటి వసతి, ఆసుపత్రి లేవు. స్థానిక చిన్నారులు మురికి కాలువలో ఈత కొడుతున్నారు. మత్తు పదార్థాలు తీసుకోవడం, యాచన, కూలి పనులతో గడిపేస్తున్నారు. వారి జీవితాలను ఎలాగైనా మార్చాలని అప్పుడే నిర్ణయించుకున్నా. “పెహచాన్? ది స్ట్రీట్? స్కూల్?”కు శ్రీకారం చుట్టాను. ఎలాంటి లాభాపేక్షలేని సంస్థ ఇది. క్రౌడ్? ఫండిగ్ చేసి పేద పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పిస్తున్నాం. ఈ సేవ కోసం హెహచాన్? యాప్? కూడా తీసుకొచ్చాం.

### మీ వీధి బడి ఢిల్లీ అంతటా ఎలా విస్తరించింది?

ఓ గుడి ముందున్న చెట్టు నీడలో పెహచాన్? పురుడు పోసుకుంది. బస్తీలోని తల్లిదండ్రులను ఒప్పించి పిల్లలకు చదువు చెప్పడం ప్రారంభించా. మొదట్లో పది మంది పిల్లలే వచ్చారు. వారికి పెన్నులు, నోట్ పుస్తకాలు, చాక్లెట్లు వంటి బహుమతులు ఇచ్చి పాఠాలు చెప్పడం ప్రారంభించా. కథలు చెప్పడం వల్ల పిల్లలు ఆసక్తి చూపేవారు. వారాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బోధన జరిగేది. ఆరు నెలలకు విద్యార్థుల సంఖ్య 150కి చేరింది. పదేళ్ల తర్వాత ప్రస్తుతం 1,700 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 1,200 మంది వాలంటీర్లు నాతో పని చేస్తున్నారు.

పెహచాన్?కి ముందు ఓ సాధారణ ఉద్యోగి మీరు. ఎప్పుడు మీ జీవితం మలుపు తిరిగింది? ఇప్పుడు ఎలా సాగుతోంది?

చదువుకునే వయసు నుంచే సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేవాడిని. బస్తీకి వెళ్లడం, అక్కడి పరిస్థితులను మార్చాలనే ఆలోచనతో ఉద్యోగాన్ని విడిచి సామాజిక సేవలోకి వెళ్లాను. నేను నడుపుతున్న బడుల్లో పిల్లలకు చదువే కాదు అనేక విషయాలను బోధిస్తున్నాం. సమాజానికి ఏదైనా చేయాలనుకునే వ్యక్తులకు పెహచాన్ ఎప్పటికీ స్వాగతం పలుకుతుంది. మా విద్యార్థులతో కలిసి ముచ్చటించవచ్చు. వారికి పాఠ్యాంశాలు బోధించవచ్చు. మాలాంటి సంస్థలను ప్రారంభించాలనుకునే వారికి మేము పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం.

### పెహచాన్ ఎలాంటి విద్యను అందిస్తోంది?

జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటే. చదువుకు దూరమైన పిల్లలను ఒకే చోట చేర్చి, ముగ్గురు లేదా నలుగురు విద్యార్థులను గ్రూపుగా చేసి ఒక వలంటీర్?ను కేటాయించి బోధిస్తున్నాం. పెహచాన్? సెంటర్లు సాధారణ పాఠశాలల మాదిరి కాదు. బలవంతపు చదువులు ఉండవు. బ్రిడ్జి స్కూళ్ల మాదిరిగా పాఠ్యాంశాలు ఉంటాయి. మా వద్ద మూడు రకాల విద్యార్థులుంటారు. కొందరు ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు వెళ్లిన తర్వాత కూడా మా సెంటర్లకు వచ్చి అదనపు స్కిల్స్ నేర్చుకుంటారు. మరికొందరు మధ్యలోనే చదువు మానేసిన వారు ఉన్నారు. పూర్తిగా పాఠశాల ముఖమే చూడని వారు మూడో రకం. వారికి అన్ని మెలకువలు నేర్పించి తిరిగి సాధారణ స్కూళ్లలో చేర్పిస్తుంటాం. 12వ తరగతి వరకు చదివిస్తున్నాం. కావాల్సిన విద్యతో పాటు విలువలు, విశ్వాసం ఇక్కడ నేర్పుతాం. విద్యార్థులు తమకు తాము స్ఫూర్తి పొంది జీవితంలో ఎదిగేలా సహాయపడాలని తరచూ మీరు చెబుతుంటారు. అలాంటి దార్శనికత ఉన్న విద్యార్థి ఎవరైనా పెహచాన్? కేంద్రంలో ఉన్నారా? మా తొలి కేంద్రంలో మూడో తరగతి విద్యార్థిగా చేరిన దీపక్ అలాంటి వాడే. తన జీవితాన్ని చక్కగా తీర్చిదిద్దుకున్నాడు. 2017లో




నేను ల్యాప్?టాప్?లో పనిచేసుకుంటుండగా ఓ అబ్బాయి నా వద్దకు వచ్చి ఇదేంటని ప్రశ్నించాడు. కంప్యూటర్ అని చెప్పడంతో, తనకొకటి కావాలని అడిగాడు. 12వ తరగతి పాసైతే కొనిస్తానని చెప్పాను. గతేడాది ఆ కుర్రాడు సీబీఎస్?ఈ 12వ తరగతిలో 86 శాతంతో ఉత్తీర్ణత సాధించాడు. ముందునాకే ఆ విషయాన్ని చెప్పాడు. ఉన్నత చదువు కోసం అతను ఢిల్లీ వర్సిటీలో చేరాల్సి వచ్చింది. అందుకు అతని తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. చాలా కష్టపడి వాళ్లను ఒప్పించాం. ప్రస్తుతం ఆయన డిగ్రీ రెండో ఏడాది చదువుతున్నాడు. అంతే కాదు దీపక్ వాలంటీరుగా కూడా పనిచేస్తున్నాడు. “రామోజీ ఎక్స్?లెన్స్ అవార్డుకు ఎంపికవ్వడం చాలా గర్వంగా ఉంది. ఆందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. యువత ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. మొత్తం ప్రపంచాన్ని మార్చేయడం ఒక్కరి వల్ల కాదు. తొలుత మీకు నచ్చిన అంశాన్ని ఎంచుకోవాలి. చదువు సమాజాన్ని మార్చగలదని నేను బలంగా నమ్ముతాను. ప్రస్తుతం ఎంతోమంది పేదలు విద్యకు దూరంగా ఉంటున్నారు. మీరు కనీసం ఒక్కరికైనా ‘ఈచ్? వన్?, టీచ్? వన్?’ పద్ధతిలో చేదోడువాదోడుగా నిలవాలి.

# అమెరికా నుండి ఎల్‌పీజీ దిగుమతికి ఒప్పందం...గ్యాస్ సిలిండర్ ధరపై ఎలాంటి ప్రభావం ఉండనుందంటే...

కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా నుండి ఎల్‌పీజీని దిగుమతి చేసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు భారత ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు యూఎస్ ఉత్పత్తిదారులతో ఒప్పందం కుదుర్చుకున్నాయని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. “ భారత ప్రజలకు అందుబాటు ధరలో ఎల్‌పీజీని అందించాలనే లక్ష్యంతో ప్రయత్నాలు వేగవంతం చేస్తున్నాం. ఎల్‌పీజీ సరఫరా వనరులను విస్తరించడంలో భాగంగా ఇది కీలక ముందడుగుగా నిలిచింది. ఈ నేపథ్యంలో, మన దేశ పబ్లిక్ సెక్టార్ చమురు సంస్థలు అమెరికాతో ఒక ముఖ్య ఒప్పందాన్ని పూర్తి చేశాయి. ఈ ఒప్పందం ఒక సంవత్సరం పాటు అమల్లో ఉండనుంది. మొత్తం 2.2 %మీ్యూా% ఎల్‌పీజీని అమెరికా నుంచి దిగుమతి చేసుకోబోతున్నాం. ఇది ప్రస్తుతం మన వార్షిక దిగుమతులలో దాదాపు 10% కి సమానం. యూఎస్ గల్ఫ్ కోస్ట్ నుంచే ఈ ఎల్‌పీజీ భారతదేశానికి రానుంది” అని హర్దీప్ సింగ్ ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ చేశారు. భారత మార్కెట్ కోసం అమెరికాతో కుదిరిన ఇది మొదటి నిర్మాణాత్మక, దీర్ఘకాలిక ఒప్పందం. దీనివల్ల యునైటెడ్ స్టేట్స్‌కు ప్రపంచంలోని అతిపెద్ద , వేగంగా ఎదుగుతున్న %ూా+% మార్కెట్లలో ఒకటైన భారత మార్కెట్‌కి కొత్త అవకాశాలు తెరుచుకున్నాయని పూరి ‘%శ%’లో చేసిన పోస్ట్‌లో స్పష్టం చేశారు. భారత ప్రజలకు సురక్షితమైన, చవకైన ను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్లోబల్ మార్కెట్‌లో ఇంధన ధరలు పెరిగినా, భారత వినియోగదారులపై ఆ ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కి విస్తృతంగా గుర్తింపు పొందిన ప్రపంచ రిఫరెన్స్ పాయింట్ అయిన మౌంట్ బెల్వియు బెంచ్‌మార్క్‌తో, ఈ ఒప్పందం ధర ర్ణయించబడిందని కేంద్రమంత్రి తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మిటెడ్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ మిటెడ్ బృందాలు ఇటీవల లీడింగ్‌లో ఉన్న ప్రొడ్యూసర్స్‌తో



ఒప్పందం కుదుర్చుకున్నాయని కూడా ఆయన వెల్లడించారు. అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరుగుతున్నందున భారత్‌లోని ప్రజలకు తక్కువ ధరకే ఎల్‌పీజీని అందించడంపై ప్రభుత్వం నిరంతరం దృష్టి సారించిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ప్రపంచ ధరలు 60 శాతానికి పైగా పెరిగినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉజ్వల లబ్ధిదారులు సిలిండర్‌కు రూ. 500-550 మాత్రమే చెల్లించేలా వీలుకల్పించారని, వాస్తవ ధర రూ. 1,100 దాటిందని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రజలకు నమ్మకమైన , సరసమైన ఇంధన సరఫరాలను అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న నిరంతర ప్రయత్నాలను అమెరికా దిగుమతి ఒప్పందం బలోపేతం చేస్తుందని ఆయన తెలిపారుఅమెరికా నుండి ఎల్‌పీజీ దిగుమతి ఒప్పదంతో ఇండియాలో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

# జాతీయ సినీ పురస్కారాలలో ఉత్తమ చిత్రంగా వంతు"




**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** తెలుగు సినీ రంగంలో నిత్య ప్రయోగశాలి విలక్షణ దర్శకుడు డాక్టర్ పి సి ఆదిత్య శిష్యుడు డాక్టర్ రావుల మోహన్ రెడ్డి దర్శకనిర్మాతగా మారి రూపొందించిన సంచలనాత్మక లఘు చిత్రం వంతు జైపూర్ లో జరిగిన జాతీయ సినీ పురస్కారాలలో ఉత్తమ చిత్రంగా నిలిచింది. వంతు చిత్రంలో గల ఏకైక పాత్రలో నటించి అత్యంత ప్రతిభను ప్రదర్శించిన దర్శకుడు డాక్టర్ పి సి ఆదిత్యను ఉత్తమ నటుడిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఈవెంట్ సీఈవో అల్కా ప్రజాపతి జైపూర్ నుండి ప్రశంస పత్రాన్ని వంతు దర్శక నిర్మాతలకు పంపించారు. కన్న పిల్లలపై మమకారంతో తమకున్న ఆస్తుల్ని ధనాన్ని పిల్లలకు ఇచ్చిన తర్వాత ఆ తల్లిదండ్రుల చివరి దశ ఎంత దయనీయంగా దిగజారి ఉంటుంది అన్న అంశాల్ని అత్యంత సహజంగా చిత్రీకరించిన వంతు లఘు చిత్రం ఇందులో నటించిన డాక్టర్ పిసి ఆదిత్య నటన ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలిస్తుంది. ఇప్పటికే పలు ఫిలిం ఫెస్టివల్స్ లో వంతు ఎన్నో అవార్డులను అందుకుంది. నేడు జైపూర్ జాతీయ సినీ అవార్డులను గెలుచుకుని ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నటుడు దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య స్పందిస్తూ తాను ఉత్తమ నటుడిగా అనేక వేదికలపై అవార్డులను అందుకోవడం ఆనందంగా ఉందని ఇవి తనకు మరింత బాధ్యతను పెంచాయని అన్నారు. వంతు దర్శక నిర్మాత డాక్టర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తన గురువు డాక్టర్ పి సి ఆదిత్య గారికి వంతెన గురుదక్షిణ గా ఇవ్వడం తనకి ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# వేతనాలు రాక వెతలు.. స్పందించని కాంట్రాక్టర్...!



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతుంటే కాంట్రాక్టర్ కనీసం పట్టించుకోవడంలేదని నర్సాపూర్ ఆర్టీసీ బస్ డిపోలో పనిచేస్తున్న కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల నుండి వేతనాలు రాక తాము అనేక అవస్థలు పడుతున్నామని కాంట్రాక్టు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల విషయమై కాంట్రాక్టర్ ను అడగగా బిల్లులు రాలేదని బిల్లులు రాగానే ఇస్తా అని చెబుతూ కాలయాపన చేస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వారు వాపోయారు. ఇదిలా ఉండగా వేతనాలు ఇస్తేనే విధుల్లోకి చేరుతామని గత మూడు రోజులనుండివిధులుబహిష్కరించినా సదరు కాంట్రాక్టర్ మాత్రం తనకి ఏమీపట్టనట్లుగావ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి తమకు వేతనాలు సరిగా వచ్చేలా చూడాలని వారు కోరుతున్నారు.

# కార్పొరేషన్ రుణాల ద్వారా యువతను ఆదుకోవాలి

### హెూలియదాసరి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** రాష్ట్రంలో ఎస్సీ ఉప కులాలకు, కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం రుణాలు మంజూరు చేసి వారికి ఉపాధి చూపించి ఆదుకోవాలని హెూలియదాసరి సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ యువత అటు ఉద్యోగాలు లేక కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించక చదువుకున్న యువత కూడా దినసరి కూలీలుగా మారాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీలకుఉన్న 15శాతం రిజర్వేషన్లు 22శాతం వరకు పెంచి ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. హెూలియదాసరి కులస్తులకు ఆర్టీవోల ద్వారా ఇస్తున్న కుల ధ్రువ పత్రాలను తాసిల్దారుల ద్వారానే ఇవ్వాలని కోరారు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఇంతవరకు ఎలాంటి మార్పు లేదని దీనివల్ల ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని అలాగే కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేసి యువతను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు







**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం రైతుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.గణపురం మండలంలోని ధర్మరావుపేట,బుద్ధారం,గణపురం,కొత్తపల్లి గ్రామాల్లో అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటిఇబ్బందులు రాకుండాఅన్నిముందు జాగ్రత్తచర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.దొడ్డు రకం సన్న రకం తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు.రైస్ మిల్లర్లు తాలు పేరుతో రైతులకు కోతలు పెట్టవద్దని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనుగోలు ప్రక్రియ సజావుగా సక్రమంగా చేపట్టాలని రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. రైతుల కోసం మనం ఉన్నామని విషయాన్ని మర్చిపోవద్దని అధికారులకు సూచించారు.

# శివునికి అత్యంత ప్రీతికరమైనది రుద్రాభిషేకం



### కార్తీక మాసంలో చేసే రుద్రాభిషేకం విశిష్టమైనది


### రుద్రాభిషేకం చేస్తే ఏడు జన్మల పాపాలు నశిస్తాయి

### శ్రీరుద్రమ్" పారాయణం చేయడం వల్ల సకల శుభాలు

### ఆధ్యాత్మిక సేవా మండలి వికారాబాద్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ. న కార్తీక నమో మాసః, నా దేవం కేశవాత్పరం, నచవేద సమం శాస్త్రం, న తీర్థం గంగాయాస్థమమ్. కార్తీక మాసానికి సమానమైన మాసం లేదు. శ్రీమహావిష్ణువుకు సమానమైన దేవుడు లేదు. వేదంతో సమానమైన శాస్త్రం లేదు. గంగతో సమానమైన తీర్థం లేదు. కార్తీక మాసంలో చేసే రుద్రాభిషేకం అతి విశిష్టమైనది. రుద్రాభిషేకం చేస్తే ఏడు జన్మల పాపాలు నశిస్తాయని ప్రతీతి. రుద్రాభిషేకం చేయడం వలన సకల శుభాలు కలుగుతాయి. కార్తీక మాసం చివరి సోమవారం సందర్భాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక సేవా మండలి వికారాబాద్ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించారు. వికారాబాద్ ప్రాంతంలో గత 15 సంవత్సరముల నుండి ఆధ్యాత్మిక సేవా మండలి వికారాబాద్ ఆధ్వర్యంలో విశ్వకళ్యాణమే పరమావధిగా భావించి నిష్ఠతో రుద్రాభిషేకం నిర్వహిస్తున్నారు. గతంలో రుద్రాభిషేకాన్ని ఇండ్లలో నిర్వహించేవారు. ప్రస్తుతం రుద్రాభిషేకం పలు దేవాలయాలలో నిర్వహిస్తున్నారు. రుద్రాభిషేకంలో భాగంగా మహాగణపతి పూజ, నమ్మకము, చమకము, శ్రీ సూక్తం, పురుష సూక్తము, గాయత్రీ మంత్రములు శివపాసన మంత్రములు వంటి వేదమంత్రాలను భక్తులు ముక్తకంఠంతో ఏకధ్వనిలా పఠించడం విశేషం. భజన సంకీర్తనలు, మంగళ హారతితో రుద్రాభిషేకం పూర్తవుతుంది. 2025 నవంబర్ 23 ఆదివారం రుద్రాభిషేక మహెూత్సవ కార్యక్రమం ఉదయం 5:30 గంటల నుండి రాత్రి వరకు కార్యక్రమాలు కొనసాగుతాయి. 2025 నవంబర్ 22 శనివారం సాయంత్రం 6 గంటలకు లలిత సహస్రనామం పారాయణం రాత్రి 9 గంటలకు అఖండ భజన కార్యక్రమాలు కొనసాగుతాయి.






# జిల్లా ప్రజలు డయల్ యువర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే లక్ష్యంతో, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి సోమవారం 'డైల్ యువర్ ఎస్పీ' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభించిన మొదటి రోజే ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించింది. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి నుండి మొత్తం 26 కాల్స్ వచ్చాయనీ ఆయన అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల్లో మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలు, మాడిఫైడ్ సైలెన్సర్లతో కూడిన వాహనాల ద్వారా ఇబ్బందులు,అక్రమ ఇసుక రవాణా, అక్రమ ఎర్రమట్టి రవాణాకు సంబంధించిన ఫిర్యాదులు,భార్యాభర్తల మధ్య గొడవలు, వ్యక్తిగత సమస్యలు, పొలాలలోకి అక్రమంగా ప్రవేశించడం, మండల కేంద్రాలలో ట్రాఫిక్ సమస్యలు మొదలగు అంశాలపై ఫిర్యాదులు నమోదయ్యాయనీ అన్నారు.ప్రజలు తమ ఫిర్యాదులను నమోదు చేయడానికి సుదూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారానే అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందనీ తెలిపారు.ప్రతి సోమవారం, ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు జిల్లా ఎస్పీ స్వయంగా ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటారు. జిల్లా ఎస్పీని సంప్రదించడానికి 08416 255601 నెంబర్ కు సంప్రదించాలని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇట్టి విషయాలపైనా తక్షణమే చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఎస్పీ హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ %దీ%. రాములు నాయక్ గారు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇట్లు
పిఆర్ఓ,డిపిఓ,వికారాబాద్.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు

### గణపురం ఎస్సై రేఖ అశోక్





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల పరిధిలోని మాధవరావు పల్లి కాలనీలో ప్రజల సహకారంతో నేరాలను నియంత్రించడానికి మాధవ పల్లి కాలనీలో 1000 క్వార్టర్స్ పరిసర ప్రాంతాలలో 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమైనది.ఈ సీసీ కెమెరాలను గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్.కరుణాకర్ రావు ఈరోజు ఉదయం గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు.సిసి కెమెరాలను ఏర్పాటు చేయడానికి సహకరించిన గ్రామస్తులకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో సీసీ కెమెరాలు పనిచేయడానికి ఎలాంటి ఆటంకాలు వచ్చిన వెంటనే పరిష్కరించి సమర్థవంతంగా పనిచేసేటట్లు చూడవలసిందిగా ఇట్టి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు టెక్నీషియన్ నరసింహ కు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా గణపురం మండల పరిధిలోని ప్రజలందరూ నేరాలను నియంత్రించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రతిఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటుకుసహకరించవలసిందిగా మండల ప్రజలను కోరారు.


# లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోవద్దు

### ఆర్థిక క్రమశిక్షణతో నిర్మిస్తే 5లక్షలతో ఇందిరమ్మ ఇల్లు పూర్తి

### హౌసింగ్ డి సయ్యద్ సాజిద్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ డిఇ సయ్యద్ సాజిద్ అన్నారు. సోమవారం హెూసింగ్ డిఈ సయ్యద్ సాజిద్ ఎంపీడీఓ దయానంద్ తో కలిసి వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ నమూనాను పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ డిఈ సయ్యద్ సాజిద్ మీడియాతో మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇల్లు వైశాల్యంలో 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా, 600 స్క్వేర్ ఫీట్స్ కు మించకుండా చూసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మధ్య వర్తులను ఆశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇల్లు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణతో ఇందిరమ్మ ఇల్లును నిర్మిస్తే 5లక్షల వరకు ఇందిరమ్మ ఇల్లును పూర్తి చేయడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

# మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం వికారాబాద్ గంగారం సాయి బాబా కాలనీ నందు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, కొత్త గడి జిల్లా పరిషత్ హై స్కూల్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నన భోజనాన్ని పరిశీలించారు. ఈరోజు మెనూ ప్రకారం విద్యార్థులకి పెట్టే భోజనం వంట చేయడం జరిగిందా లేదా అని పరిశీలించారు. వంట కి ఉపయోగించే వంట సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి రోజు మెను ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి ప్యానల్ పని విధానాన్నిపరిశీలించారు. స్టోర్ రూమ్ ని పరిశీలించి బియ్యం నాణ్య త ను చెక్ చేశారు. తాజా కూరగాయల తో విద్యార్థులకు భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు.పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత అని, అందులో పదవ తరగతి చదివే విద్యార్థులు ఎంత మంది ఉన్నారని స్కూల్ ప్రిన్సిపాల్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పదవ తరగతి లో అన్ని సబ్జెక్ట్ లలో ఎంత మేరకు పోర్షన్ జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ కూడా ఇప్పటి నుండే పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, ఎం ఇ ఓ బాబు సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణికి 80 ఫిర్యాదులు

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిది :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నాప్ జరిగాక ఏం జరిగిందో పోలీసులకు తెలియదా..!?

**రాజశేఖర్ హత్యపై పూర్తి స్థాయి విచారణ జరపాలి**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆగ్రహం**

**పోలీసుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి**

**రాజశేఖర్ హత్య కేసును ఇతర పోలీసు అధికారితో విచారణ చేయించాలి**

**కులాంతర వివాహాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం**



**అక్షర విజేత షాద్నగర్ :** ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ కిడ్నాప్ తతంగం తర్వాత అసలు ఏం జరిగిందో పోలీసు శాఖ ఉన్నతాధికారులు బయటపెట్టాలని షాద్ నగర్ సీనియర్ నేత, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మీడియా విడుదల చేసిన పట్టణంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళితుడు ఎర్ర రాజశేఖర్ తన సోదరుడు చంద్రశేఖర్ అదే గ్రామానికి చెందిన ఇతర కులానికి చెందిన యువతినీ ప్రేమ వివాహం కోసం తీసుకువెళ్లిన ఘటనలో చాలా కాలంగా హితంగా చోటు చేసుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. తక్కువ కులానికి చెందిన వాడు కాబట్టి అతని అడ్డు తొలగించుకోవాలని భావించిన హంతకులు వారు చేతికి చిక్కకపోవడంతో ఎలాగైనా బెదిరించి కుటుంబ సభ్యులను హతమార్చాలని ఘోరమైన ప్రయత్నంలో బాధితులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. రాజశేఖర్ ను కొన్ని రోజుల క్రితం కిడ్నాప్ చేశాక పోలీసులు ఎందుకు వెంటనే స్పందించలేదని విష్ణువర్ధన్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేశారు. షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఆరోజు ఎవరు విధి నిర్వహణలో ఉన్నారు ఎవరు వారి ఫిర్యాదు స్వీకరించారు డ్యూటీ ఆఫీసర్ ఎవరు ఎందుకు స్పందించలేదు వెంటనే వారిని ఎందుకు అదుపులోకి తీసుకోలేదు అన్న అనుమానాలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. రాజశేఖర్ కేసులో విచారణ సజావుగా జరగాలంటే ప్రస్తుతం ఉన్న అధికారిని విధి నిర్వహణ నుండి తప్పించి వేరే పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అధికారి ద్వారా తక్షణమే విచారణ జరపాలని విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజశేఖర్ హత్యతంలో పోలీసు శాఖ వ్యవహరించిన తీరు అనుమానాస్పదంగా ఉందని విష్ణువర్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సకాలంలో 100 డయల్ చేసిన బాధితులు అదే విధంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి కిడ్నాప్ విషయాన్ని వివరించాక నిందితులను పట్టుకోవడం ఎందుకు అలసత్వం వహించాలని విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. దళితుడి ప్రాణం అంతా తేలికగా తీసుకున్నారని విష్ణువర్ధన్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే రాజశేఖర్ హత్యకు గురయ్యేవాడు కాదని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా ఈ కేసులో విచారణ జరపాలంటే నమ మాత్రం కేసు నమోదు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని వెంటనే ఈ కేసు వ్యవహారంలో ప్రస్తుత అధికారిని తప్పించి కొత్త అధికారికి కేసు అప్పగించాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్ హత్యకు కారకులైన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టాలని అదేవిధంగా డ్యూటీలో నిర్లక్ష్యం చేసి రాజశేఖర్ హత్యకు కారకులైన పోలీస్ శాఖలోని అధికారులను కూడా గుర్తించి వారిపై కూడా శాఖ పరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. వివాహరంలో తను వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని అవసరమైతే ఉన్నతాధికారులతో ఫిర్యాదు చేస్తానని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం కులంతర వివాహాలు చేసుకుంటున్న వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రస్తుత ఉన్న పులి శాఖలోని అధికారుల వల్ల బాధిత కుటుంబానికి న్యాయం జరిగే అవకాశం కల్పించడం లేదని ఇతర అధికారులను విచారణ కోసం నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజంలో తరచూ ఇలాంటి సంఘటన జరుగుతున్నప్పటికీ కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇలాంటి కుల దురహంకార హత్యలు పునరావృతం అవుతున్నాయని విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు..

# ఎమ్మెల్యేను కిడ్నాప్ చేస్తే ఇలాగే ఊరుకుంటారా..?

**దళితుల ప్రాణాలు అంత అలుసా..?**

**షాద్ నగర్ సీనియర్ న్యాయవాది, సీనియర్ నేత దానక్క సంగమేశ్వర్.**

**దళిత ఎర్ర రాజశేఖర్ హత్యపై సంచలన వ్యాఖ్యలు.**

**సమాజంలో సామాన్యులకు ఏం రక్షణ కల్పిస్తున్నట్లు..?**



**అక్షర విజేత షాద్నగర్ :** ఒక ఎమ్మెల్యేను కిడ్నాప్ చేస్తే పోలీసు యంత్రాంగం అధికార యంత్రాంగం ఊరుకుంటుందా..? మొత్తం యంత్రాంగమే కదిలిపోతుంది.. ప్రముఖుల వైతే ప్రాణాలు మరి సామాన్యులవి దళితులవి ప్రాణాలు కావా..? సమాజంలో సామాన్యుల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా..? అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ న్యాయవాది, ప్రముఖ రాజకీయ నాయకులు దానక్క సంగమేశ్వర్ సంచల వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో సంచలన వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ ను అదే గ్రామానికి చెందిన వెంకటేష్ తదితర వ్యక్తులు కలిసి దారుణంగా కిడ్నాప్ చేసి సజీవ దహనం చేశారని, కిడ్నాప్ జరిగిన సమయంలో స్థానిక పోలీసులను బాధిత కుటుంబ సభ్యులు ఆశ్రయించారని కానీ పోలీసులు నిర్లక్ష్యం చేయడంతోనే రాజశేఖర్ ను హతమార్చారని, పోలీసు యంత్రాంగం నిర్లక్ష్యం ఇందులో స్పష్టంగా కనిపిస్తుందని దానక్క సంగమేశ్వర్ ఆరోపించారు. కిడ్నాప్ జరిగిన కొద్దిసేపట్లోనే పోలీసులను బాధితులు ఆశ్రయించారని కానీ పోలీసులు పట్టించుకోకుండా కేసును తేలిగ్గా తీసుకున్నారని ఈ నిర్లక్ష్యమే రాజశేఖర్ నిండు ప్రాణం బలై ఎందుకు కారణమైందని అన్నారు. సామాన్యుల ప్రాణాలకు విలువ లేదా? ప్రముఖులకు మాత్రమే పోలీసులు భద్రత కల్పిస్తారా? అని ధనక్క సంగమేశ్వర్ ప్రశ్నిస్తున్నారు. ఎర్ర రాజశేఖర్ హత్యోదంతంలో పోలీసుల పాత్ర సమంజసంగా లేదని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు సరైన సమయంలో స్పందించి ఉంటే రాజశేఖర్ ను కిడ్నాప్ చేసిన గ్యాంగ్ ను వెంబడించి పట్టుకొని వారి ప్రాణాలు రక్షించే వారని, కానీ అలా జరగలేదని నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోని హంతకులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని యదేచ్ఛగా రాజశేఖర్ ను పథకం ప్రకారం మట్టుపెట్టారని సంగమేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖుల ఇంట్లో చిన్న కుక్క పిల్ల తప్పిపోతే హడావిడి చేసే వారు ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకునేందుకు కిడ్నాప్ చేస్తే పట్టించుకోకపోవడం ఇలాంటి ధర్మం అవుతుందని ప్రశ్నించారు. తను మాట్లాడే మాటలలో ఎంతో వాస్తవం ఉందని ప్రముఖులను కిడ్నాప్ చేస్తే మొత్తం అధికార యంత్రాంగం కదిలిపోతుందని మీడియాలో హల్చల్ మొదలవుతుందని కానీ సామాన్యుల విషయంలో ఎలాంటి విచారణలు త్వరగా తిన నిర్ణయాలు ఉండవని ప్రముఖుల ప్రాణాల సామాన్యులవి ప్రాణాలు కావాలని సంఘమేశ్వర్ ప్రశ్నించారు. రాజశేఖర్ హత్య నేపథ్యంలో బాధ్యులైన వారిని వెంటనే పట్టుకుని జైలుకు పంపాలని అదేవిధంగా దీనిపై నిర్లక్ష్యం చేసిన పోలీసు అధికారులపై కూడా చర్యలు చేపట్టాలని సంగమేశ్వర్ ప్రకటన విడుదల చేశారు..

# అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలు




**కేక్ కట్ చేసిన మల్లి బాబు యాదవ్ సింహాద్రి యాదవ్**







**అక్షర విజేత ఖమ్మం:-** ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ విజయంతో గెలిచిన నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం నాడుఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. నవీన్ యాదవ్ 42వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు కేక్ కట్ చేయడం జరిగింది. యాదవులు ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ సంబరాల జరుపుకున్నారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యాదవ బిడ్డ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించడం జరిగిన రోజు నుండి రాష్ట్రంలోని యాదవులంతా నవీన్ యాదవ్ గెలుపుని కోరుకున్నారని, దానికి తగ్గట్లుగా జూబ్లీహిల్స్ లో రాజకీయాలు వర్గాల కతీతంగా ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందని, ఉప ఎన్నికల ఫలితాలు వెలువడగానే రాష్ట్రమంతటా సంబరాలు జరుపుకోవడం జరిగిందని, జూబ్లీహిల్స్ ఓటర్లకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో యాదవుల సమస్యల ను శాసనసభలో ప్రస్తావించడానికి గాను తప్పకుండా రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రివర్గంలో అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరెన్నో పుట్టినరోజులు నవీన్ యాదవ్ జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ మహిళా ప్రధాన కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి, జోనబోయిన పాపయ్య తోడేటి లింగరాజు, సత్తి వెంకన్న వాక దాని కోటేశ్వరరావు పొదిల భూపతి యాదవ్, బట్ట కోటేశ్వరరావు దొంతబోయిన రాంబాబు దొంత బోయిన ఉపేందర్, కన్నెబోయిన రవి యాదవ్ వడకళ్ల ప్రవీణ్, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్రబాబు, నాగరాజు బత్తుల వీరబాబు, కోడి కిరణ్, గుగులోతు రవి, ఉబ్బని నాగార్జున మరియు తదితర యాదవులు పాల్గొన్నారు.

# పేదల పాలిట దేవుడు డాక్టర్ తుమ్మల యుగంధర్



**అక్షర విజేత ఖమ్మం:-** హృదయ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న 46వ డివిజన్ లోని సందిరి వెంకటయ్య ఆరోగ్య పరిస్థితిని డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాణాల లక్ష్మణ్ ద్వారా తెలుసుకున్న యువ నాయకుడు తుమ్మల యుగంధర్ వారి యొక్క కుటుంబ ఆర్థిక,సామాజిక,ఆరోగ్య పరిస్థితి నీ అర్థం చేసుకుని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు ద్వారా 2,75,000/-ల చెక్కును వారి కుమారుడు సందిరి విజయ్ కు అందచేశారు ఇంటి పెద్దకు అనారోగ్యమై ఆర్థిక పరిస్థితి బాగాలేక వైద్యం చేయించుకోలేని పరిస్థితులలో మా కుటుంబ పెద్ద వెంకటయ్య నిండు ప్రాణాలు కాపాడిన దేవుడు డాక్టర్ యుగంధర్ ని వారి కుటుంబ సభ్యులు రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డ ఈ 22 నెలల కాలంలో తుమ్మల యుగంధర్ ఒక్క మా 46 వ డివిజన్ పరిధిలోనే 15,00,000/-లక్షల రూపాయల ఎల్ వో సి చెక్కులు అందచేస పేద ప్రజలను ఆదుకోవడం జరిగిందని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభివృద్ధి,సంక్షేమం తో ముందుకు వెళ్తుంటే వారి తనయుడు యుగంధర్ ప్రజల కనీస అవసరాలు విద్యా,వైద్యం,ఉపాధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నియోజక వర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. సమస్య ఉన్నదని సామాన్యుడు తలుపు తట్టినా వెంటనే పరిష్కరించడం పరిపాటిగా పెట్టుకున్నారు. ఖమ్మం నగరాన్ని హైద్రాబాద్ కు దీటుగా నిలబెట్టాలని శ్రమిస్తున్నాడని అన్నారు.వారి వెంట డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు ఉన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి మన్ననలు పొందాలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**







**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** మన్నిక గల సేవలను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని కుడ కుడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గా భవాని ఫ్రూట్స్ ఫ్లవర్ మార్చంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే వ్యాపారాలు అభివృద్ధి బాటలో నడుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బైరు శైలేందేర్ గౌడ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి నాగుల వాసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ తన్వీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి అధికారుల సమక్షంలో విస్తృతంగా దరఖాస్తులు స్వీకరణ






**అక్షర విజేత, బోథ్ :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజల సమస్యలు, ఫిర్యాదులు నేరుగా స్వీకరించే 'ప్రజావాణి' కార్యక్రమం విస్తృతంగా నిర్వహించబడింది. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో ఐక్యంగా అన్ని శాఖల అధికారులు పాల్గొనడం విశేషం. ఈరోజు కార్యక్రమంలో గ్రామాలు%-%మండలాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారులకు వివరించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు, బిల్డింగ్ పూర్తి కాకపోవడం, బెనిఫిషియరీల పరిశీలన, గృహ పత్రాలలో సమస్యలు వంటి ఫిర్యాదులు పెద్ద సంఖ్యలో అధికారులు స్వీకరించారు. అదనంగా రేషన్ కార్డులు, భూ రికార్డుల సవరణలు, ఆరోగ్య సమస్యలు, పింఛను సంబంధిత ఇబ్బందులు, వ్యవసాయ బోరు కనెక్షన్లు, అడవి హక్కుల పత్రాలపై అనేక దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ శ్యాంసుందర్,ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,అటవీ శాఖ,మండల స్థాయి ఇతర అన్ని శాఖల ప్రతినిధులు,ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక క్యూలైన్లు, హెల్ప్‌డెస్క్ ఏర్పాట్లు, ప్రతీ ఫిర్యాదును కంప్యూటరైజ్డ్ నమోదు చేయడం వంటి చర్యలు చేపట్టారు. అధికారులు వచ్చిన ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలిస్తూ, సమస్య పరిష్కారానికి సమయపాలకంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజల సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి చేరడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. స్థానికులు మాట్లాడుతూ "ఇలా ప్రతి సోమవారం మా సమస్యలను విని వెంటనే స్పందించడం వల్ల చాలా సమస్యలుపరిష్కారమవుతున్నాయి అని ప్రశంసించారు. ప్రజావాణి కార్యక్రమం లో అత్యధికంగా దరఖాస్తులు స్వీకరించడం ద్వారా విజయవంతంగా ముగిసింది.

# చేయి చేయి కలుపుదాం బాలవివాహాలను అరికడదాం

**చైల్డ్ లైన్ ఆఫీసర్ వనమాల, అంగన్వాడి టీచర్స్ బుజ్జమ్మ, సంతోష, సునీత**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మహిళాభివృద్ధి, సంక్షేమ డిడబ్ల్యు కృష్ణవేణి, జిల్లా కలెక్టర్, సిడిపిఒ వారి ఉత్తర్వులకు మేరకు బాల్యవివాహాలు నిర్మూలిద్దాం బాల బాలికల జీవితాన్ని ఆనందంగా కొనసాగిద్దాం. చేయి చేయి కలుపుదాం బాల్యవివాహాలు అరికడదాం అనే నినాదం పై ఎం చిరంజీవి కళా ప్రదర్శన కళాకారులచే ప్రజలకి అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం మేల్ కలుపుతూ బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తూ కళాకారులు ఎం రవితేజ ఎం శారదా మాధురి దేవి వి రవి ప్రసాద్ వి వరప్రసాద్ కళాకారులు ఇచ్చే అవగాహన కల్పిస్తూ అంగన్వాడి టీచర్లు ఆధ్వర్యంలో మేలుకుందాం బాల్యవివాహాలు అరికడదాం సూపర్వైజర్ షాలిని చైల్డ్ లైన్ ఆఫీసర్ వనమాల అంగన్వాడి టీచర్స్ బుజ్జమ్మ సంతోష సునీత పాల్గొన్నారు.

# సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

**మాజీ ఎంపీ నామ ప్రగాఢ సంతాపం.**



**అక్షర విజేత ఖమ్మం:-** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన అనేక మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మక్కా యాత్ర ముగించుకొని మదీనా వెళ్తున్న సమయం లో వారు ప్రయాణిస్తున్నా బస్సు డిజిల్ ట్యాంకర్ ను ఢీకొని భారతీయ యత్రికులు సజీవ దహనమైన ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన, ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యుల కు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే, గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించే విధంగా సౌదీ అధికారులతో మరియు భారత్ రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి బాధిత కుటుంబాలకు సహాయం అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కర్ణకంటి రజనీకాంత్ నియామకం...



**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** నల్లగొండలో జరిగిన బిసి రాజ్యాధికార సమావేశం లో భాగంగా బీసీ రాజ్యాధికార సమితి దేవరకొండ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా కర్ణకంటి రజనీకాంత్ ను నియమించడం జరిగింది అని జిల్లా కోఆర్డినేటర్ చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ బీసీలకు అన్ని రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అదేవిధంగా బీసీ లకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రుణాలు మంజూరు చేసి బీసీ ల ఆర్థిక అభివృద్ధి కి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కిరణ్,రాజు, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖో ఖో గేమ్స్ కు నూతనకల్ విద్యార్థిని



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలికల కోకో గేమ్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్యాల, యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించిన ఆటల పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్ చెందిన 9వ తరగతి విద్యార్థి ఎల్క పూజ అండర్ 14 బాలికల విభాగంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖో ఖో గేమ్స్ కు ఎంపిక కావడం జరిగినది. మారుమూల ప్రాంతంలో జన్మించి, ప్రతిరోజు సాధన చేసి, తెలంగాణ రాష్ట్ర స్థాయికి ఎదిగిన పూజను, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చెరుకు నాగేందర్ ను ప్రధానోపాధ్యాయులు రాములు నాయక్, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, మండల ప్రజలు అభినందించారు. జాతీయస్థాయికి ఎంపిక కావాలని అందరూ ఆకాంక్షించారు

# ఏ బి ఏ పి ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా జెండా ఆవిష్కరణ





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** శబరిమల లో మండల దీక్ష పూజలు ప్రారంభించిన సందర్భంగా, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ, ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ పిలుపు మేరకు అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఏ బి ఏ పి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘం జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు స్వామి మాట్లాడుతూ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయస్థాయిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. నవంబర్ 16వ తేదీ నుండి జనవరి 18 వరకు ధర్మ ప్రచార సభ ద్వారా శబరిమలకు దగ్గరలో నారాయణతోడు ప్రాంతంలో నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వఇస్తున్నామన్నారు. ఏ బి ఏ పి సొంత భవనం నిర్మించుకొని అందులో నే అన్నదానం శబరిమల నూతన మెల్ శాంతులతో ప్రారంబొత్సవం చేసుకోవడం జరిగిందని సూర్యాపేట లోని అయ్యప్ప స్వామిభక్తులు అన్నదానా కార్యక్రమం నకు, భవన నిర్మాణం నకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పి ఆర్ ఓ సుంకాని శ్రీనివాస్, సభ్యులు, సిద్దప్ప, మాలి లింగారెడ్డి, తుడి మధు, దూలం నగేష్, గుండేటి లక్ష్మణ్, కైరంకొండ రమేష్, జీవన్, మధుకర్ రెడ్డి, చల్ల నరేందర్, విక్రమ్, రాచకొండ కృష్ణ, ఏ రాంబాబు, సందీప్ ఎం బి వీడియో రావు, వజ్రాల శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ "బీసీ జనసేన"కు గ్రీన్ సిగ్నల్

**బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడిగా కత్తి చంద్రశేఖరప్ప.**

**బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు ఆర్ కృష్ణయ్య ఉత్తర్వులు జారీ.**

**బీసీ హక్కుల కోసం నూతన ఉద్యమ ప్రారంభం**





**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ నియోజకవర్గ "బీసీ జనసేన" ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. బీసీ జనసేన ఏర్పాటు కోసం జాతీయ అధ్యక్షుడిగా పేరును బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. షాద్ నగర్ కు చెందిన బీసీ నేత కత్తి చంద్రశేఖర అప్పను బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడిగా నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకుల ఆధ్వర్యంలో హైదరాబాద్ విద్యానగర్‌లో జాతీయ బీసీ జనసేనను నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. హైద్రాబాద్ విద్యానగర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య మరియు బీసీ యువ నాయకుడు డా. అరుణ్ బాబు సంఘాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ జనసేన జాతీయ అధ్యక్షులుగా కె. చంద్రశేఖర్ ని నియమిస్తూ ఆర్. కృష్ణయ్య అనుమతి పత్రం అందజేశారు. ఈ నూతన వేదిక ద్వారా దేశవ్యాప్తంగా బీసీ వర్గాల సమస్యలు, హక్కులు, అవకాశాల కోసం ఒక బలమైన ఉద్యమం ప్రారంభమవుతున్నదని నాయకులు పేర్కొన్నారు. బీసీల హక్కుల కోసం, న్యాయపోరాటం కోసం నేను నిరంతరం శ్రమిస్తాను" అని నూతనంగా నియమితులైన జాతీయ అధ్యక్షులు కె. చంద్రశేఖర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కత్తి చంద్రశేఖర్, జమాల్పూర్ చందూలాల్, గడ్డమీది రమేష్, జువ్వ సుధాకర్, తంగడపల్లి శంకర్, మేకల వెంకటేష్, జూపల్లి చంద్రశేఖర్, ఆంజనేయులు, జక్కుల జలజ, స్రవంతి మరియు తదితరులు పాల్గొన్నారు...

# రామానుజన్ గణిత ఒలంపియాడ్ 2024లో సత్తా చాటిన జయ




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రామానుజన్ గణిత అకాడమి రామచంద్రాపురం వారు నిర్వహించిన గణిత ఒలంపియాడ్ లో జయ స్కూల్ సూర్యాపేట నుండి 69 మంది విద్యార్థులు రెండవ లెవెల్ కు అర్హత సాధించారని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. 5వ తరగతి నుండి 12 మంది విద్యార్థులు, 6వ తరగతి నుండి 8 మంది విద్యార్థులు, 7వ తరగతి నుండి 10 మంది విద్యార్థులు, 8వ తరగతి నుండి 12 మంది విద్యార్థులు, 9వ తరగతి నుండి 12 మంది విద్యార్థులు, 10వ తరగతి నుండి 15 మంది విద్యార్థులు అర్హత సాధించారని అన్నారు. పాఠశాలలో గణితం పై నిర్వహించే వివిధ కార్యక్రమాలు, వర్క్ షాపులు అత్యుత్తమ ప్రోగ్రామ్ ద్వారా టాలెంట్ టెస్టులలో విజయం సాధిస్తున్నారని తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, తోడ్పడిన తమ ఉపాధ్యాయ బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ ,డైరెక్టర్లు జెల్లా పద్మ బింగి జ్యోతి లు అభినందించారు. తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# సంక్షేమ గురుకులంలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం



**ఉత్తములకు బహుమతుల ప్రధానం.**

**అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాములు.**








**అక్షర విజేత ఖమ్మం:-** మధిర మండలం కృష్ణాపురంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఆనందోత్సాహాలతో జరిగినది. ఈ సందర్భంగా గురుకులంలో 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు వివిధ రకాల ఉపాధ్యాయ హోదాల్లో తమ మిత్రులకు పాఠాలు బోధించారు. అదేవిధంగా ఉదయం నుండి రాత్రి స్టడీ అవర్స్ వరకు సెక్రెటరీ, జోనల్ ఆఫీసర్,ప్రిన్సిపాల్ తదితర పోస్టుల్లో అన్నీ తామే అయి కళాశాలను నడిపించి వాహ్వా అనిపించారు.సాయంత్రం జరిగిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులు త అనుభవాలను మిత్రులతో పంచుకున్నారు. అనంతరం కళాశాల ప్రధానోపాధ్యాయులు డా. టీ. రాములు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా అన్ని హోదాల్లో ఉత్తమంగా అభినయించిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, అధ్యాపక ఉపాధ్యాయులు సత్యం, రామయ్య,సుధాకర్, రామా చారి,అంజయ్య, బొక్క నాగేశ్వరరావు,శ్యామ్ సన్,ఆర్. సతీష్, ఎస్కె.మౌలాలి,శరత్,రాధిక, కోటనాగలక్ష్మి,సంజీవరావు,సలీమ్, మహేష్,రామకృష నాగే%శీ%ద్రం తదితరులు పాల్గొన్నారు.

# వాహన దారులు చలిలో ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

**కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** శీతాకాలం సందర్భంగా సూర్యపేట జిల్లా వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగిందని ఉదయం వేళల్లో మంచు కురుస్తున్నందున వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా ఉండాలని, పొగమంచు పేరుకు పోవడం వల్ల రహదారులపై ముందు ఉన్న వాహనాలు కనిపించకపోవడం వలన ప్రమాదలు జరిగే అవకాశం ఉన్నది కాబట్టి చలిలో ప్రయాణం కొన్ని సందర్భాల్లో ప్రమాదాలకు గురి కావచ్చు కావున వాహనదారులు రోడ్లపై ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. తెల్లవారుజామున చలి ప్రభావం, పొగమంచు ఎక్కువగా ఉంటుంది కావున అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనదారులు లైటింగ్ కండిషన్ చూసుకోవాలి, తక్కువ వేగంతో డ్రైవ్ చేయాలి, పాటలు మ్యూజిక్ పెట్టుకోవద్దు, ఓవర్ టేక్ చేయొద్దు, కచ్చితమైన మార్గంలో ఒకే లైన్ లో వాహనం నడపాలి, పదే పదే లైన్ క్రాస్ చేయొద్దు, ఇండికేటర్ ను వెయ్యాలి, వాహనాల మద్యలో దూరం పాటించాలి, హారన్స్, వాహన శబ్దాలను గుర్తించాలి, ఇతర వాహన డ్రైవర్ లను ఇబ్బంది పెట్టకుండా అనుసరించాలి, రోడ్లపై పరిస్థితులు గమనించాలి అని కోరారు. సురక్షితంగా ప్రయాణించి గమ్యం చేరుకావాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

**ద్విచక్ర వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**


హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. హై-బీమ్ వాడకండి, లో-బీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలి.వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి.రిఫ్లెక్టివ్ జాకెట్లు, స్టిక్కర్లు వాడుకోవాలి.సడన్ బ్రేకులు వేయకుండా జాగ్రత్త పడాలి ం రోడ్డు తడిగా ఉంటే స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది.టర్నింగ్ అయ్యే ముందు ఇండికేటర్ ఇవ్వాలి.రాత్రి/తెల్లవారుజామున ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, ఈ సమయాల్లో పొగమంచు తీవ్రత ఎక్కువ.గ్లౌవ్స్ తప్పనిసరిగా ధరించాలి చేతులు చల్లబడితే వాహన నియంత్రణ తగ్గుతుంది.కార్లు, పెద్ద వాహనాల డ్రైవర్లు ఫాగ్ ల్యాంప్స్ లేదా లో-బీమ్ లైట్లు మాత్రమే వాడాలి.వేగం తగ్గించి నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలి. ముందున్న వాహానికి సాధారణ దూరం కంటే 3%-%4 రెట్లు ఎక్కువ దూరం ఉంచాలి.డిఫాగర్ ఉపయోగించాలి / విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ నివారించాలి.హాజర్డ్ లైట్లు విజిబిలిటీ తక్కువగా ఉన్నప్పుడు వాడాలి.పొగమంచు లేదా కర్వ్ ప్రాంతాల్లో ఓవర్‌టేక్ చేయవద్దు. లైన్ మార్కింగ్‌లు, రోడ్ రిఫ్లెక్టర్లను గమనిస్తూ నడపాలి.వైపర్స్, లైట్లు, బ్రేకులు సరిగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలి.సడన్ బ్రేకులు లేదా మలుపులు వద్ద వేగాన్ని నివారించాలి. ఎక్కడికైనా వెళ్లేటప్పుడు ముందుగానే ప్రయాణం ప్రారంభించండి, తొందరపడొద్దు. హెడ్లైట్లు శుభ్రంగా ఉంచండి. రోడ్డు సూచనలు, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించండి. విజిబిలిటీ చాలా తక్కువగా ఉంటే, సురక్షిత ప్రదేశంలో ఆగి వేచి ఉండండి అని తెలిపారు.



# ముగిసిన కార్తీక సోమవారం పూజలు







**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సత్య సాంబ శివ స్వామి వారికి భక్తులు తెల్లవారుజాము నుండే అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు.భక్తులు స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి వారి స్వహస్థలతో అభిషేకాలు నిర్వహించుకున్నారు. కార్తీకమాసంలో విశేషమైన శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాభిషేకం, శివలింగాకృతిలో దీపోత్సవం, ఆకాశపూజ దీప, నందీశ్వనికి అభిషేకం, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతోషిమాత దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త అధ్యక్షులు బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బా



ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ సహాయ కార్యదర్శి యామా వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి దేవరశెట్టి సోమయ్య పుష్పగిరి



సేవాదళం సభ్యులు ముదిరెడ్డి లింగారెడ్డి దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, గోమఠం రాఘవాచార్యులు,అశోక్ మిశ్రా దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య శాఖ ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలోని పెద్ద చెరువులో 0.94 లక్షల ఉచిత చేపపిల్లలను విడుదల చేశారు....





**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై, సంబంధిత అధికారులతో కలిసి చేపపిల్లలను చెరువులో విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఒక అభ్యున్నతి కార్యక్రమం అని తెలిపారు. మత్స్యకార కుటుంబాల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, స్థానిక చెరువుల జీవవైవిద్యాన్ని పెంపొందించడంలో ఈ చేపపిల్లల విడుదల కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. చింతపల్లి పెద్ద చెరువు చేపసంపద అభివృద్ధికి అనువైన వనరుగా మారడం చాలా సంతోషకరం అని అన్నారు. భవిష్యత్తులో కూడా మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీని, శ్రీగణేష్ ను నమ్ముకుంటే న్యాయం ఎమ్మెల్యే శ్రీగణేష్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి పదవులు వరిస్తాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ శివాజీ నగర్ కోనేరు వీధి లోని ప్రఖ్యాత శ్రీ వేంకటేశ్వర పెరుమాళ్ దేవస్థాన నూతన పాలకవర్గ కమిటీ ఛైర్మన్ వెంకట్రాజు ముదిరాజ్ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. 200 ఏళ్ళ చరిత్ర కలిగిన శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ దేవస్థానం కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉండడం మన అదృష్టమన్నారు. నూతన పాలకమండలి సభ్యులు దేవాలయ ప్రాశస్త్యాన్ని నిలబెట్టి, అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దేవాలయ అభివృద్ధిలో తన వంతు సహకారాలు అందిస్తానని, ఈ దేవాలయానికి కమ్యూనిటీ హాల్ అవసమని తెలిపారు. నిధులను సేకరించి కమ్యూనిటీ హాల్ పూర్తి చేసి భక్తులకు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆలయ ఈవో సత్య మూర్తి, ప్రధాన పూజారి మణివణ్ణన్ పార్థసారధి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్రీనాథ్ యాదవ్, ముప్పిడి మధుకర్, వేణుగోపాల్ రెడ్డి, ముప్పిడి గోపాల్, టెంపుల్ కమిటీ చైర్మన్ లు ప్రభాకర్ యాదవ్, గౌరీ శంకర్, నాయకులు నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, రాజ్ కుమార్, నంది కంటి రవి, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల మహాధర్నాకు ఖమ్మం నుండి తరలిన పెన్షనర్లు









**అక్షర విజేత ఖమ్మం:-** పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జేఏసి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరాపార్కులో జరిగిన మహా ధర్నాకు ఖమ్మం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పెన్షనర్లు తరలి వెళ్లారు. ఖమ్మం పెన్షనర్ల కార్యాలయం నుంచి ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ -సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవి కుమార్ లు మాట్లాడుతూ పెన్షనర్ల ఆందోళన తీరు చూసైనా ప్రభుత్వం స్పందించాలన్నారు. తక్షణం పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని పుల్లయ్య, రవికుమార్ లు డిమాండ్ చేశారు. జిల్లా నుంచి హాజరైన ప్రముఖుల్లో మేరీ ఏసుపాదం, గుర్రాలశ్రీనివాసరావు శరత్ బాబు,భాస్కరాచారి, కనపర్తివెంకటేశ్వర్లు, ఊడుగువెంకటేశ్వర్లు, తాడిఅంజలి, వీరభద్రరావు, కొట్టెఅన్నమ్మ, యం. ఉషారాణి, యార్లగడ్డశైలజ, సుధాకర్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# నారాయణఖేడ్ లో విద్యా విజ్ఞానిక సదస్సు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు




**అక్షర విజేత కంగ్టి :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో 18-20 తేదీలలో జరగనున్న విద్యా వైజ్ఞానిక సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు కోరారు.ఈ తక్షిల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రేపు మధ్యాహ్నం రెండు గంటలకు రాష్ట్ర మంత్రులు,పార్లమెంట్ సభ్యులు,శాసన సభ్యులు,జిల్లా కలెక్టర్, తదితరులు పాల్గొని సైన్స్ పేయర్ ను ప్రారంభిస్తారని తెలిపారు.నారాయణ ఖేడ్ లో ఏర్పాటుచేసిన ఈ సైన్స్ పేయర్ లో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, మార్గదర్శకులైన ఉపాధ్యాయులు, పాల్గొంటారని అన్నారు. 18వ తేదీ న సాయంత్రం5 గంటలకు నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.19, 20,తేదీ న వివిధ ప్రాంతాల్లోని విద్యార్థులు ప్రదర్శనలు ప్రదర్శిస్తారు. ఈ విజ్ఞాన సదస్సులో ఏడు విభాగాలలో దాదాపు 700 విజ్ఞాన ప్రదర్శనలు ఉంటాయన్నారు.మన జిల్లా నుంచి ఈ సదస్సుకు ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరచాలని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు,తమ తమ ఉత్తమ ప్రదర్శనలు తీసుకొస్తారని అన్నారు. ప్రదర్శనలను ప్రత్యేకంగా మూడు రోజులపాటు అందరికీ తిలకించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. మారుమూల ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సును విద్యార్థులు హాజరై,ప్రతిరోజు సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, డి సి ఈ బి సెక్రటరీ లింబాద్రి,ఎంఈఓ లు, విశ్వనాథ్,మన్మధ కిశోర్ నాగారం శ్రీనివాస్ రాములు,రాజశేఖర్ , పిజిహెచ్ఎంలు నర్సింలు,పండరి, గోపాల్,యాదవ్ రెడ్డి, సైన్స్ ఫెయిర్ మీడియా ఇంచార్జ్ భాస్కర్, చంద్రశేఖర్ఆచార్య, రమేష్,నాగనాథ్,వివిధ విభాగాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

### వికారాబాద్ షీ టీం ఆధ్వర్యంలో నిర్వహణ




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ లో సోమవారం షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మహిళా సురక్ష, సైబర్ సెక్యూరిటీ, రోడ్డు భద్రత, టీ సేఫ్ యాప్, ట్రాఫిక్ నియమాలు, షీ టీం, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, డైల్ 100, 181, 1098, మాదకద్రవ్యాల వ్యతిరేకత, ర్యాగింగ్ వ్యతిరేకత చర్యలు, తదితర అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇన్చార్జ్ బుచేందర్ రెడ్డి, మహిళా పోలీస్ కానిస్టేబుల్ రేష్మ, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జయకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లిబీ :** వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం పరిధిలోని తాడిపర్తి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు.రైతుల ధాన్యాన్ని లారీలకు ఎత్తిన తర్వాత వారికి ఎలాంటి సంబంధం ఉండదని ఎలాంటి సమస్యలున్న నిర్వాహకులు, అధికారులు చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు లోడే రఘు,సింగల్ విండో సీఈవో రామ్మోహన్, సిబ్బంది, గోపాల్పేట టౌన్ అధ్యక్షుడు శివన్న, లోకా రెడ్డి,వెంకటయ్య, పిట్టల రవికుమార్, గోవర్ధన్ రెడ్డి, ధీరమల్లు,రామకృష్ణ, బంగారయ్య, వంశీకృష్ణ, కర్ణాకర్ ,చరణ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో ఘనంగా సామూహిక శ్రీ సత్యనారాయణ వ్రతం

### కార్తీక మాసం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు..



**అక్షరవిజేత,టేక్మాల్ :** టేక్మాల్ మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో సోమవారం నాడు ఘనంగా సామూహిక సత్య నారాయణ వ్రతాన్ని పూజారి నూతి శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు ఆలయ ఆవరణలో సాంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. వ్రతంలో భాగంగా గణపతి పూజ, కలశస్థాపన, వ్రత కథా ప్రవచనం, భజన కార్యక్రమాలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమం గ్రామానికి చెందిన నాగులపల్లి వంశస్తుల ఆధ్వర్యంలో జరిపించారు. ఈ వ్రతంలో సుమారు 30 మంది దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నాగులపల్లి మమత,నారాయణగౌడ్ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందచేసి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# రూరల్ ఎమ్మెల్యే పిఏపై కలెక్టర్ కు పీ డీ ఎస్ యూ ఫిర్యాదు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ధర్పల్లి మండలం మైలారం గ్రామంలో ప్రభుత్వ స్కూల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రూరల్ ఎమ్మెల్యే పిఏ గా పనిచేస్తున్నారని వారి పైన అధికారులు చర్యలు చేపట్టాలని పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.గౌతమ్ కుమార్ జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు పీఏలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు పని చేయొద్దని, విద్య హక్కు చట్టం, సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించి పిఏగా పనిచేస్తున్నాడని, పిఏగా పనిచేయడానికి ప్రభుత్వం నుంచి, ప్రత్యేకంగా ఎటువంటి అనుమతి లేదని అన్నారు. పేద విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సింది పోయి ప్రభుత్వ ఉపాధ్యాయుడు అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటూ పీఏ గా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. గతంలోనే సంబంధిత ఎంఈఓకు, డీఈవో కు విషయాన్ని చేరవేశామని అయిన గాని ఇప్పటివరకు చర్యలు చేపట్టలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్తూనే ఉపాధ్యాయులను పీఏ గా పెట్టుకోవడం సరైంది కాదని అన్నారు. వినతిపత్రానికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి వివరణ తీసుకొని తదుపరి చర్యలు మొదలు పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు మనోజ్, నగర అధ్యక్ష కార్యదర్శులు సిర్రం పవన్ కుమార్, నాయకులు ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజావాణికి 20ఫిర్యాదులు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీస్ ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను చట్టపరంగా పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలను నుంచి వచ్చిన ఫిర్యాదుదాల నుంచి 20 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని అన్నారు. వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

# బెజుగం శ్రీకృతికి బాలరత్న-2025 అవార్డు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామబాద్ జిల్లాకు చెందిన కూచిపూడి నృత్యకళాకారిణి బెజుగం శ్రీకృతి హెూలీ మేరిమాత స్కూల్ లో 5వ తరగతి చదువుతుంది. హైద్రరాబాద్ లో కళాకార్ తెలుగు టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలరత్నఅవార్డ్ కార్యక్రమంలో సీనియర్ కెమరామెన్ డైరెక్టర్ సైయద్ మీర్, సినీ హీరోయిన్ ట్వింకల్ కపూర్,బిగ్ బాస్ ఫేమ్ కిరాక్ సీత,ప్రముఖ టీవీ సీరియల్ ఆర్టిస్ట్ చేతుల మీదుగా "బాలరత్న-2025 అవార్డు అందుకున్నారు. బెజుగం శ్రీకృతి ఎన్నో కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చి చాల అవార్డులను అందుకుంది.

# 24న రామాలయం షాప్ బహిరంగ వేలం



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరం ఇందిరానగర్ కాలనీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం (పర్ణశాల )లో షాప్ నెంబర్ 9 బహిరంగ వేలం ద్వారా కిరాయికి ఇచ్చేందుకు గాను ఈ నెల 24 సోమవారం ఉదయం 11గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈ ఓ వనం వెంకట నరసింహ రావు తెలిపారు. ప్రతి షాపుకు టెండర్ షెడ్యూల్ లో చూపిన విధంగా డిపాజిట్ చెల్లించాలన్నారు. ఈ డిపాజిట్ ను డి డి /నగదు రూపంలో చెల్లించి పాటలో పాల్గొనవచ్చునిచెప్పారు .బకాయుదారులు పాటలో పాల్గొనుటకు అనర్హులన్నారు. మిగిలిన షరతులు, వివరాలు ఆలయం లో సంప్రదించి తెలుసుకోవాలన్నారు. ఈ వేలం పాటను వాయిదా వేయుటకు గాని, రద్దు చేయు టకుగాని లేదా నిలుపుదల చేయుటకుగాని దేవస్థానం వారికి అధికారం ఉందని పేర్కొన్నారు.

# ఘనంగా రైతు సహకార సంఘం వారోత్సవం



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తుర్కయంజాల్ రైతు సహకార సంఘం అధ్యక్షులు కొత్త కుర్మ సత్తయ్య (డీసీసీబీ చైర్మన్, టీజీ క్యాబ్ వైస్ చైర్మన్) అధ్యక్షతన సహకార వారోత్సవాలు సందర్భంగా సోమవారం ఉదయం సంఘములో సహకార జండ వందనము జరిగింది. (నేషనల్ కో ఆపరేటివ్ పాలసీ ఏకోసిస్టం, స్ట్రక్చరడ్ రోడ్డుమాప్ ఫర్ ఇండియాస్ కో ఆపరేటివ్స్) జాతీయ సహకార రంగములో పర్యవరణ వ్యవస్థను మెరుగుపరచడములో సహకార రంగం పాత్ర విషయమై అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో పిఐసి (పర్సన్ ఇంచార్జి కమిటీ) మెంబర్లు కొత్త రాంరెడ్డి, సామ సంజీవరెడ్డి, వంగేటి లక్ష్మ రెడ్డి, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణ రెడ్డి, సామ సత్య నారాయణ రెడ్డి, సంఘ సెక్రెటరీ వై.రాందాస్, సంఘ సభ్యులు, సంఘ ఖాతాదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్యశాలలను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని చీకోడ్-నాగసానిపల్లి గ్రామాల్లో పశు వైద్యశాలలను సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. మూగ జీవాలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ముందుకు పోతున్నామని పేర్కొన్నారు.పాపన్నపేట మండలం చికోడు,నాగసానిపల్లి గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన 2 పశు వైద్యశాల భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ మూగజీవాలకు మెరుగైన వైద్య సేవలు అందాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలో పాపన్నపేట మండలం చికోడు గ్రామంలో రూ. 20 లక్షలు, నాగ్సన్ పల్లి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న 2 పశువైద్యశాల భవనాలు ఈరోజు ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో పశు వైద్య భవనాలను నిర్మించడంతోపాటు అన్ని వసతులు కల్పించి డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య,పంచాయతీరాజ్ డిఈ పాండురంగారావు,కాంగ్రెస్ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్,ఎల్ మల్లప్ప, శెట్టి శ్రీకాంత్, గౌస్, పార్శీ నర్సింలు, భరత్ గౌడ్ ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీలో మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ సమస్య పరిష్కారం

### చామకూరి వెంకటనారాయణ

### కార్పొరేటర్ 19వ డివిజన్.



**అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్లోని బీసీ కాలనీలో మిషన్ భగీరథ వాటర్ పైప్లైన్ సమస్య ఉందని మున్సిపాలిటీ సిబ్బంది లైన్మెన్ ప్రభాకర్, ఆపరేటర్ రామకృష్ణ కి 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్మెన్ ప్రభాకర్, ఆపరేటర్ రామకృష్ణ, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రజల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

బాధిత కుటుంబానికి రూ.2.50 లక్షల ఎల్ఓసీ ని అందజేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



**అక్షరవిజేత,పాపన్నపేట :** ఆపధకాలంలో అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కు ఎల్ ఓ సి పొందిన మస్కారి లక్ష్మయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పాపన్నపేట మండలం పరిధిలోని యూసుఫ్పేట్ గ్రామానికి చెందిన మాస్కారి లక్ష్మయ్య అనారోగ్య సమస్యతో బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్ఓసి కాపీనీ మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ చేతులమీదుగా అందజేశారు. ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు. లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది, ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే రోహిత్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాస్కార్ లక్ష్మయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రోహిత్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అపరిచిత వ్యక్తుల వివరాల సేకరణ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ ఏసీపీ ఆధ్వర్యంలో నగరంలోని వన్ టౌన్ పరిధిలో గల అపరిచిత వ్యక్తుల వివరాలను సోమవారం వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి సిబ్బందితో కలిసి సేకరించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్, హాస్పిటల్స్, చౌరస్తా, షాపింగ్ మాల్స్, రోడ్డు పక్కన ఉండే అనాథలు,భిక్షాటన చేసేవారు, లేబర్స్, అపరిచిత వ్యక్తుల వివరాలను సేకరించారు. వారికి సంబంధించిన రక్త సంబంధిలకుల వివరాలు తెసుకుని ఫోటోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలి:ఎంఈఓ మల్లేశం,మాదారం ఎస్సై సౌజన్య



**అక్షర విజేత బెల్లంపల్లి :** విద్యార్థులు దేశభక్తి భావాలను పెంపొందించుకొని ఉన్నతమైన లక్ష్యాల వైపు అడుగులు వేయాలని మండల విద్యాధికారి మల్లేశం,మాదారం ఎస్సై సౌజన్య లు అన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకొని వ్యాసరచన ఉపన్యాస పోటీలను నారీ యువశక్తి ఫోరం ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఝాన్సీ లక్ష్మీబాయి ని విద్యార్థినులందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఆధునిక భారతదేశంలో మహిళల పాత్ర అనే అంశం మీద ఉపన్యాసం, డిజిటల్ యుగంలో మహిళా రక్షణ అనే అంశం మీద వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థినిలు సుమారు 50 మందికి పైగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అచులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి,మాజీ ఎంపీపీ సిరంగి శంకర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దత్తాత్రేయరావు బిజెపి సీనియర్ నాయకులు పులగం తిరుపతి,దూడపాక భరత్ కుమార్,కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయురాలు సుమన చైతన్య,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ



**అక్షర విజేత ఇల్లంతకుంట :** ని వెల్జీపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల ఉపాధ్యాయుడు అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి విద్యార్థులకు క్రీడా దుస్తులను వితరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి హాజరయిన ఎంపీడీఓ శశికళ ఈ సందర్భంగా మాట్లాడుతూ హరికృష్ణా రెడ్డి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తుండటం అభినందనీయమని,సామాజిక సేవ స్పృహ కలిగిన ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా యూనిపామ్,పుస్తకాలు,నోట్ పుస్తకాలు,మధ్యాహ్న భోజనం అందిస్తుందని ,ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్చడం ఎందుకని అన్నారు,నిష్ణాతులైన ఉపాధ్యాయులు కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ కు ధీటుగా డిజిటల్ పద్ధతుల్లో విద్యాబోధన సాగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె .స్వామిరెడ్డి మాట్లాడుతూ సేవాతత్పరత కలిగిన ఉపాధ్యాయుడు హరికృష్ణా రెడ్డి అని అలాంటి ఉపాధ్యాయుడు మా పాఠశాలలో ఉండటం అదృష్టమని ,క్రీడా దుస్తులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణ తో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు.విద్యార్థులకు 10,200 రూపాయల విలువ చేసే దుస్తులను హరికృష్ణా రెడ్డి వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శేఖర్,అమ్మఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ దేశెట్టి పద్మ, శ్రీనివాస్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ,అరుణ,అనురాధ, రాజిరెడ్డి,రమేష్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు ఎం సి పి ఐయూ పార్టీ వ్యవస్థాపకులు, అమరజీవి,మాజీ ఎంపీ కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరును నామకరణ చేయాలి

ఈ నెల 19వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఎం సి పి ఐ యు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపు



**అక్షర విజేత బెల్లంపల్లి :** ఎం సి పి ఐ యు పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి ఎంసిపిఐయు పార్టీ మాజీ ఎంపీ కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఆదర్శాలను త్యాగాలను భవిష్యత్తు తరాలకు అందించాలని ఈ క్రమం లో ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి నరసింహారెడ్డి పేరును నామకరణ చేయాలని ఎం సిపిఐ పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది నైజాం రజాకార్ల దోపిడి పీడనలతో అణిచివేయబడి ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసేందుకు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో ఎంతో పోరాట పటిమతో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి లక్షలాది ఎకరాలను పేదలకు పంచి సర్వం త్యాగం చేసిన త్యాగధనులను వారి ఆదర్శాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన గురుపరమైన బాధ్యత పాలకులపై ఉందని కానీ అది విమర్శించి చరిత్రలో ఎలాంటి గుర్తింపు లేని త్యాగాలు ఎన్ని వ్యక్తులను స్మరించే విధంగా చేస్తున్నారని ఇంతకంటే ఘోరం మరొకటి ఉండదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించే విధంగా పాఠ్యాంశాలలో చేర్చి శృతి చిహ్నాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ క్రమంలో తెలంగాణ విముక్తి చేసిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువ నిర్మించాలని తద్వారా ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లా వాసులకు సాగు త్రాగు నీటిని అందించాలని ఎంతో పోరాడి అప్పటి పాలకులపై ఒత్తిడి తెచ్చి సాధించిన అమరజీవి కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి పేరును ఎస్సారెస్పీ రెండవ దశ కాల్వకు నామకరణం చేయకపోవడం సిగ్గుచేటు అని ఇప్పటికైనా తక్షణమే నామకరణం చేయాలని అలాగే ట్యాంకుబండ్ పై బి.యన్.రెడ్డి కాంస్య విగ్రహాన్ని, శృతి వనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అందులో భాగంగా ఈ నెల 19న ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏం సిపిఐయు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ తరపున పిలుపునిస్తున్నాం

# మధ్యాహ్నం భోజన కార్మికులకు 10 వేతనం ఇవ్వాలి







సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి రమ.

అట్టహాసంగా ప్రారంభమైన మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర 4వ మహాసభలు.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** 2025 నవంబర్ 17, 18 - న మధ్యాహ్నం భోజన రాష్ట్ర 4 వ మహాసభలు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని ఎన్.ఆర్ గార్డెన్ లో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు 10 వేతనం ఇవ్వాలి అని ఇబ్రహీంపట్నం మార్కెట్ యాడ్ నుండి ఎన్.ఆర్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి రమ, మధ్యాహ్నం భోజన రాష్ట్ర అధ్యక్షులు యెలామోని స్వప్నలు మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా పోరాడుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన రూ.10,000/- వేతన సాధనకై కనీస వేతనాల అమలుకై, పని భద్రత తదితర డిమాండ్ల సాధనకోసం, భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు నిర్వహిస్తున్నాము. రాష్ట్రం నలుమూలల నుండి 300మంది ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 54,021 మంది 25 వేల పాఠశాలలో 24 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు భోజనం వండి పెడుతున్నారు. పెరిగిన ధరలతో పోల్చితే గతంలో కేటాయించిన బడ్జెట్ సరిపోవటం లేదు. ధరల పెరుగుదలతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. బడీ పిల్లలను బడిబాట పట్టించేందుకు పేద పిల్లలకు పుట్టెడు మెతుకులు పెట్టే లక్ష్యంతో 2001లో దేశంలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభమైంది. ఈ పథకంవల్ల దళిత గిరిజన వెనుకబడిన తరగతులకు చెందిన వారు. ఈ పథకంలో దేశవ్యాప్తంగా 26 లక్షల మంది తెలంగాణ రాష్ట్రంలో 54,000 మంది కార్మికులు పేద దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేస్తున్నారు. ఇంతటి కీలకమైన విధినిర్వహణలో శ్రమిస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సంక్షేమ పథకాలు, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యం కల్పిచడం లేదు, ఉద్యోగ భద్రత లేదు, ప్రభుత్వం ఇచ్చే హామీలు అమలు కావడం లేదు. చాలీచాలని వేతనాలతో కార్మికులు తమ జీవితాలను వెళ్ళదీస్తున్నారు. వీటి పరిష్కారం కోసం సిఐటియు రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతున్నది. మధ్యాహ్న భోజన పథకానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో కోతలు విధిస్తున్నది. కార్మిక వర్గం త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను లేబర్ కోడ్ ల పేరుతో నిర్వీర్యం చేస్తున్నది. కనీస ప్రాథమిక హక్కులను హరిస్తున్నది. కాబట్టి మా సమస్యలు పరిష్కారించక పోతే కార్మికుల అందరిని ఐక్యం చేసి కార్మికుల హక్కుల కోసం పోరాడుతా మని వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వనికి బుద్ధి చెప్పుతామణి అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మ శ్రీ, శ్రీకాంత్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్ర మోహన్, జిల్లా అధ్యక్షులు జె.రుద్ర కుమార్, జిల్లా కోశాది కారి జి.కవిత, జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, జెగదీశ్, పెంటయ్య, జిల్లా సహాయ కార్యదర్శి చింతపట్ల ఎల్లేశ, ఎ.ఎల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు, ఈ నర్సింహా, టి.నర్సింహా, పి.జెగన్, పి.కృష్ణ, చందు నాయక్, సత్యనారాయణ, శ్రీను, బాలమణి, బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

# నా కళలను ప్రభుత్వం గుర్తించి,నాకు ఉద్యోగం ఇప్పించాలని వేడుకుంటున్నాను కళాకారుడు తునికి తిరుపతి



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలములోని ముస్కానిపేట గ్రామనికి చెందిన తునికి తిరుపతి జీవనోపాధి కోసం ఉద్యోగ రీత్యా ఒక ప్రైవేటు పాఠశాలలో చిన్నగా ఉద్యోగం చేస్తు ఉన్నాడు .కానీ అతనికి ఆర్థికంగా లేకున్న కూడా ఆ దేవుడు మంచి కళా నైపుణ్యం కలిగి ఉన్నాడు అతడు స్వయంగా పాటలు కవితలు రాసి ఏకపాత్రాభి నయంతో పాటు కళా వేషాలు వేసి అందరి సహకారం తో చాలా ప్రదేశాలకు రాష్ట్ర ల్లో వెళ్ళి ప్రదేశాలకు వెళ్ళి ప్రదర్శనలు ఇచ్చి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో చాలా వరకు అవార్డు లు,అందులో భాగంగా,నంది అవార్డులు మెమెంటోలు,డాక్టరేట్,ఇతర సర్టిఫికెట్ లు చూస్తే చాలా ఉన్నాయి,కానీ ఈ కళాకారుడి వేదన ఒక్కటే నాకు అంతర్జాతీయ స్థాయిలో, జాతీయ స్థాయిలో,రాష్ట్ర స్థాయిలో, నాకు మంచి విలువ ఇవ్వడం జరుగుతుంది,కానీ మన మండలములో మాత్రం ఎలాంటి మర్యాద ఒక కళకారుడికి ఇవ్వడం లేదని, నా జీవితం గడవాలంటే చాలా ఇబ్బందులు గురవుతున్నాము,మాకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,నా కళను గుర్తించి నాకు కళ రంగంలో కానీ ఇతర శాఖల్లో ఒక చిన్నపాటి ఉద్యోగం ఇప్పించాలని వేడుకుంటున్నానని,నేను నా కళా నైపుణ్యం ప్రదర్శనకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు గురయ్యేవాడిని నాకు కొంతమంది దాతలు ముందుకు వచ్చి నాకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది అని,వారికి ధన్యవాదాలు తెలుపుతూ, వారి లాగా మళ్ళీ ఇప్పుడు దాతలు ముందుకు వచ్చి నాకు ఆర్థిక సహాయం అందించి నన్ను ఇతర ప్రాంతాల్లో ప్రదర్శనలు ఇవ్వడకి పంపగలరని మీ చిన్న సహాయం నాకు అందజేయగలరని మిమ్మల్ని జీవితంలో మరవలేము అని అన్నారు,వారి కుటుంబ సభ్యులు తిరుపతి భార్య మాట్లాడుతూ మా భర్త కు ఇన్నో కవితలు ప్రదర్శనలు ఇవ్వడకి దూర ప్రాంతాలు వెళుతుంటారు, వారికి మీ తోడ్పాటు అవసరమని,మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మా భర్త కు జీవనోపాధి కోసం ఉద్యోగ ఇప్పించాలని వేడుకుంటున్నానని అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లపై అధికారులు క్షేత్ర స్థాయి లో దృష్టి పెట్టాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**అక్షరవిజేత,టేక్మాల్ :** నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పం తో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు జిల్లా లో వంద శాతం త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.టేక్మాల్ మండలంలో పర్యటించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ అంశం మీద...సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముందుగా అన్ని గ్రామాల వారీగా ఇంకా నిర్మాణాలు ప్రారంభించకుండా ఉన్న వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సుమారు 55 కోట్ల రూపాయల బిల్లుల చెల్లింపు పూర్తి అయిందన్నారు. 2,439 ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ పూర్తి చేశారని,944 గోడలు పూర్తి చేశారని,673 స్లాబుల స్థాయిలో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 24 ఇండ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని, ఇప్పటికీ 15 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించడం జరిగిందన్నారు. నిరుపేదలకు పక్కా ఇల్లు ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకువచ్చిందని జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పురోగతి వేగం పెంచాలన్నారు. మంజూరు అయిన ప్రతీ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు అసలు ఇంకా ఎందుకు నిర్మాణం చే పట్టలేదో అధికారులు క్షేత్ర స్థాయి లోకి వెళ్లి లబ్ధిదారుల తో మాట్లాడి వారి సమస్య లు ఏమైన ఉంటే తెలుసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యి ఎవరైనా ఇంకా మొదలు పెట్టని వారి ఇండ్లు రద్దు చేసి అవసరం ఉన్న లబ్ది దారులకు ఇవ్వాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. మార్కింగ్ చేసినప్పటికీ ఇంకనూ బెస్మెంట్ నిర్మాణం చేయని లబ్ధిదారులతో మాట్లాడి. వారి సమస్య లను తెలుసుకొని ఆ నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఈర్ల శేఖర్ ను పరామర్శించిన కరిపే రాజు వంజరి

**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమకారుడు ఈర్ల శేఖర్ ను తెలంగాణ ఉద్యమ కారుడు కరిపే రాజు వంజరి సోమవారరం నగరంలోని వీక్లీ మార్కెట్ లో గల ఆయన నివాసానికి వెళ్లి పరమార్శించారు. తెలంగాణ ఉద్యమకారుడు ఈర్ల శేఖర్ కు అండగా పార్టీలకు అతీతంగా అండగా అన్ని రాజకీయ పార్టీలు అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈర్ల శేఖర్ తెలంగాణ ఉద్యమంలో వందల సార్లు అరెస్ట్ లు, కోర్టు కేసులు, బుల్లెట్ వాటర్ ఫైరింగ్ లాంటి దెబ్బలను తట్టుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ద్యేయంగా ఉద్యమం చేసిన నాయకునికి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో ఇసుమంతయిన న్యాయం జరగలేదని అన్నారు. ఈర్ల శేఖర్ లాంటి ఉద్యమకారుల త్యాగాల వల్లే తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకోగలిగామని, ప్రతీ ఒక్కరూ మానవతా దృక్పథంతో అండగా నిలవాలని కోరారు. ఈర్ల శేఖర్ ఆరోగ్య పరిస్థితిని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకువెళ్లి ఈర్ల శేఖర్ కుటుంబాన్నీ ఆదుకునేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు.

# ఉట్నూర్ లో 23 నా ఆదివాసి ధర్మ యుద్ధ భారీ సభకు తరలి రావాలని పిలుపు




**అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా,రాజ్యాంగ విరుద్ధంగా చట్టవిరుద్ధంగా ఎస్టీ జాబితాలో కొనసాగుతున్న లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ, ఈనెల నవంబర్ 23,న ఉట్నూర్ లోనీ యం . పి.డీ.ఓ గ్రౌండ్స్ లో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీల ధర్మ యుద్ధ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సభను విజయవంతం చెయ్యాలని, ఆదిలాబాద్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఆదివాసి సంఘ నాయకులతో కలిసి వాల్ పోస్టర్ లను విడుదల చేసిన గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఈ సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాల నుండి లంబాడ సోదరులు చట్ట విరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా, ఆదివాసి తెగలకు అందవలసిన రిజర్వేషన్స్ విద్య,వైద్యం,ఉద్యోగం,ఉపాధి, అభివృద్ధి సంక్షేమపథకాలన్నీ, అన్ని కూడా లంబాడ సోదరులే అనుభవిస్తూ, నేడు ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తూ వస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు స్పందించి ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా మేము చేస్తున్న ప్రజా పోరాటం న్యాయపోరాటం, రాజకీయ పోరాటలకు అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదులు,మేధావులు, బుద్ధి జీవులు, ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు, సహాయ సహకారాలు అందించి, ఉట్నూర్ లో 23,న ఆదివాసీల ధర్మ యుద్ధ భారీ బహిరంగ సభ కు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , కుంర శ్రీనివాస్ ఆదివాసి సంక్షేమ పరిషత్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి , సలాం వరుణ్ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆత్రం గణపతి డివిజన్ అధ్యక్షులు, మెస్రం కేశవ్ మండల అధ్యక్షులు, గేడం మనోహర్ ఎ బి యం జాతియ ఉపాధ్యక్షులు, గేడం విష్ణు జిల్లా యువజన అధ్యక్షులు, పంద్రం గంభీర్ మండల ప్రధాన కార్యదర్శి, మడవి నాగోరావ్ భీంపూర్ మండల ఉపాధ్యక్షులు, గేడం గణేష్ యువజన అధ్యక్షులు కొమరం భీం కాలనీ, సిడాం అత్మరామ్సంస్కృతిక కార్యదర్శి మావల,కుంర గోవింద రావు, పుసునాక నాగోరావ్, వెట్టి బోజ్జు , మడావి రాము, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలంలోని రేపాక, సోమవారం పేట,వెంకట్రావు పల్లె,అనంతగిరి గ్రామాలలోని విద్యార్థులకు షీ టీం బృందం అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీటీమ్స్ ని సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లాలో విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులకు తెలుపాలి, మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా 8712656425 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు,ఏఎస్ఐలు వీరయ్య, ప్రమీల, కానిస్టేబుల్ శ్రీనివాస్, ప్రియాంకలు, వివిధ పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి !!




**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని ఉసిరికపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులకుహైదరాబాద్ లోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంలో బాధిత కుటుంబాలకు సంబంధించిన వ్యక్తులుఉసిరికపల్లి గ్రామానికి చెందిన సిలువేరి సాయికిరణ్ కి మంజూరి అయిన సి యం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు .ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల మాజీ వైస్ ఎంపిపి సిలువేరి ఆంజనేయులు, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు యం డి లాయక్, బిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, పోతారం హరీష్ తదితరులుపాల్గొన్నారు.

# తుమ్మలూరు పెండింగ్ రోడ్డు పనులు పూర్తి చేయాలి

మంత్రి కోమటిరెడ్డి.వెంకట్ రెడ్డి కి, మల్ రెడ్డి.రాంరెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన తుమ్మలూరు గ్రామ యువకులు





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలోని రోడ్డు పనులు ప్రారంభించి మూడు సంవత్సరాలు దాటుతున్న ఇంకా రోడ్డు పనులు పెండింగ్ లో ఉండటంతో, రోడ్డు %డ% భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ని కలిసి సమస్యని వివరించటం జరిగిదన్నారు. తుమ్మలూరు గ్రామ యువకుడు కటికల.యాదగిరి తన మిత్ర బృందంతో కలిసి మంత్రి,కి వారి గ్రామ సమస్యని వివరించటంతో.. కోమటిరెడ్డి.వెంకట్ రెడ్డి, స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి పెండింగ్ రోడ్డు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే తుమ్మలూరు రోడ్డు గురించి తెలంగాణ ఆర్ %డ% బి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి.రాంరెడ్డి,కి కూడా తెలపటంతో,వారు కూడా ఈ సమస్య గురించి స్పందిస్తూ.. స్వయంగా తెలంగాణ రోడ్డు మరియు భవనాల ఓ ఎస్ డి తో మరియు రంగారెడ్డి జిల్లా డి ఈ తో మాట్లాడుతూ.తుమ్మలూరు రోడ్డును పరిశీలించి పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులని పూర్తి చేయాల్సిందిగా మల్ రెడ్డి.రాంరెడ్డి, సంబంధిత అధికారులకి ఆదేశించారు. తుమ్మలూరు గ్రామ రోడ్డు సమస్యని పరిష్కారం చేసేలా కృషి చేస్తునందుకు గ్రామ ప్రజలు, యువకులు మంత్రి,కి, కార్పొరేషన్ చైర్మన్,కి అభినందనలు తెలిపారు.

# గ్లోబుల్ సమ్మిట్ నిర్వహణ కోసం ఫ్యూచర్ సిటీని పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

డిసెంబర్ 8/9 న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలన

డిప్యూటీ సీఎం విక్రమార్కతో కలిసి పరిశీలించిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి







**అక్షర విజేత మహేశ్వరం :** తెలంగాణలో "గ్లోబల్ సమ్మిట్" నిర్వహణ కోసం భారత్ ఫ్యూచర్ సిటీని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, సహా ఉన్నతాధికారులతో కలిసి సందర్శించడం జరిగింది. 2047 తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ను ప్రపంచానికి పరిచయం చేసేందుకు సిద్ధమవుతున్నాం. ఈ భారీ ఈవెంట్ కోసం 100 ఎకరాల ఓపెన్ స్పేస్ అవసరం అవుతోంది. కాబట్టి భారత్ ఫ్యూచర్ సిటీలో పర్యటించి ఏర్పాట్ల మ్యాప్ ను పరిశీలించారు. డిసెంబర్ 8/9న ప్రపంచ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు వచ్చే గ్లోబల్ సమ్మిట్ నిర్వహించబోతున్నాం. హైదరాబాద్ పెట్టుబడులకు అత్యంత అనుకూల నగరం... ఫ్యూచర్ సిటీతో మరింత అభివృద్ధి కానుందని ప్రపంచానికి తెలియజేస్తాం. అని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తెలిపారు ,

# అట్టడుగు వర్గాలకే కాంగ్రెస్ తొలిప్రాధాన్యం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

ఇందిరమ్మ ఇళ్లల్లో దీపం వెలిగించిన కేఎల్ఆర్

కొత్త ఇంట్లోకి అడుగుపెట్టిన ఇందిరమ్మ లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి









**అక్షర విజేత మహేశ్వరం :** నాడు ఇందిరమ్మ నుంచి నేటి సీఎం రేవంత్ రెడ్డి, వరకు అట్టడుగు వర్గాలకే తొలిప్రాధాన్యం ఇవ్వాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు.ఇవాళ తుక్కుగూడ మున్సిపాలిటీ బాసగూడ, మహేశ్వరం మండలం నాగారం పడమటితండా, కందుకూరు పట్టణంలో నూతనంగా ఇందిరమ్మ ఇళ్లల్లో గృహప్రవేశం చేసిన లబ్దిదారులను ప్రత్యేకంగా కేఎల్ఆర్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ.సొంత ఊర్లో.సొంత కుటుంబ సభ్యులతో ఉండేలా ఇందిరమ్మ ఇళ్లకు రూ.5లక్షలు ఇస్తున్నామని చెప్పారు. ఊరు బయట ఎక్కడో కడితే డబుల్ బెడ్ రూమ్స్ కు వెళ్లేందుకు ఎవరూ ఇష్టపడలేదని గుర్తు చేశారు. నాడు ఇందిరమ్మ కాలనీలను కట్టించిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఏటా 3500 బడుగు, బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. మేస్త్రీలు, కూలీలు, మెటీరియల్ కొరత లేకుండా ఉండేందుకు విడతలవారీగా పేదలకు గూడు కట్టిస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు. ఇల్లు లేని అమ్మ ఉండకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ నేతలపై ఉందన్నారు . ఇందిరమ్మ లబ్దిదారులతో కలిసి గృహప్రవేశం చేసి. పేదోడి ఇంట దీపం వెలిగించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ డిఈఓ గా పాఠశాలను తనిఖీ చేసిన శ్రీజ






**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహడ్ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.జిల్లా విద్యాధికారిగా శ్రీజ పాఠశాలను తనిఖీ చేశారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అంటూ ఆరదీశారు.అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెప్పే విధానాన్ని పర్యవేక్షించారు.మరో ఉపాధ్యాయుడు అయిన వరుణ్ విద్యార్థులకు బయాలజీ బోధించారు.వారితో పాటు పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన వారు విద్యార్థులకు బాగా బోధించారు.అనంతరం ఉపాధ్యాయులైన విద్యార్థులు ఆయా హోదాలో హుందాగా కన్పించారు.బాగా విద్యాబోధన చేసిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఇది విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, ఆత్మవిశ్వాసాన్ని, బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడానికి సహాయపడుతుందని వారు తెలిపారు.

# ధర్మపురి హిల్స్ లోని పేకాట క్లబ్ పై పోలీసులు దాడి



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని 6 వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మపురి హిల్స్ లోని పేకాట క్లబ్ పై పోలీసులు దాడి నిర్వహించారు. స్థానికంగా ఏ వన్ టెంట్ హౌస్ యజమాని రిజ్వాన్ నివాసంలో పేకాట క్లబ్ నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం రాత్రి పోలీసులు దాడి చేశారు స్థానిక ఎస్సై వెంకట్రావు ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించి తొమ్మిది మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 51 వేల నగదు తో పాటు 8 సెల్ ఫోన్లు, 8 వాహనాలను సీజ్ చేశారు. సంబంధిత పేకాట క్లబ్ ను స్థానిక పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్ గా నమోదైన డాన్ నిర్వహిస్తున్నట్టు తెలిసింది.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం!

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి!!





**అక్షర విజేత, శివంపేట :** మెదక్ జిల్లా పరిధిలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పక్షాన, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరంగా పోరాటం చేయడానికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) పక్షాన నిరంతరంగా సిద్ధంగా ఉన్నామని జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి అన్నారు. జిల్లాలోని చిన్న శంకరంపేట్, చేగుంట, తూప్రాన్, మనోహరాబాద్, సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి మాట్లాడుతూ.అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్, హెల్త్ కార్డులు మంజూరి అయ్యేవరకు పోరాటం చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీజి శ్రీనివాస్ శర్మ, ఐజెయు సభ్యులు బుక్క అశోక్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు రామాచారి, జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆంజనేయులు గౌడ్, సీనియర్ జర్నలిస్టులు శ్రీధర్, వెంకన్న బాబు, దేవరాజు, చంద్రం గౌడ్, కుమ్మరి యాదగిరి, రాచర్ల నరేందర్ ,కృష్ణ గౌడ్, సందీప్, రఘుపతి బాల్ చంద్రం తదితరులు ఉన్నారు.

# శివ్వంపేట మండల పాస్టర్ నూతన కమిటీ నియామకం!

ప్రెసిడెంట్ గా కృపా చంద్రపాల్ ఏకగ్రీవ ఎన్నిక !!



**అక్షర విజేత ,శివంపేట :** శివ్వంపేట మండలం పాస్టర్స్ నూతన కమిటీని సోమవారం నాడు ఎన్నుకోవడం జరిగింది,ఎన్నికి కార్యక్రమానికి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గల చర్చిలకు సంబంధించిన పాస్టర్స్ హాజరు కావడం జరిగింది,మండల పరిధిలోని దుర్గి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అందరి కోరిక మేరకే ఈ నూతన పాస్టర్స్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది,ఈ సందర్భంగా అందరూ పాస్టర్స్ అభిప్రాయాల మేరకే అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా నవాబుపేట పాస్టర్ కృపా చంద్రపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, వైస్ ప్రెసిడెంట్ గా లాజర్(పోతుల బోగుడ),జనరల్ సెక్రెటరీ సెక్రెటరీ గా ఓబుల్లోజు కరుణాకర్,(ఉసిరిక పల్లి) జాయింట్ సెక్రెటరీ సెక్రటరీగా ఆనంద్ (గుండ్లపల్లి) ట్రెజరర్ గా సత్యం,(కొంతానపల్లి) ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లుగా మార్కు (శివ్వంపేట) ఏసయ్య (కొత్తపేట), జకర్యా,(అల్లిపూర్), జోన తాను, (అల్లీపూర్), లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ సమావేశంలో మాజీ ప్రెసిడెంట్ తిమోతి,శిరోమణి, ఫిలిప్, ఇతర పాస్టర్లు కూడా పాల్గొన్నారు,

# ఎన్ సి సి క్యాంప్ ఆధ్వర్యంలో శ్రమదానం హౌస్ సర్వే- వ్యక్తిత్వ వికాస్ శిక్షణాతరగతులు







**అక్షరవిజేత,పాపన్నపేట :** ఎన్ ఎస్ ఎస్ శిబిరం ఆధ్వర్యంలో సోమవారం మల్లంపేటలో శ్రమదానం, ప్రతీ ఇంటికి సర్వే నిర్వహించి డోర్ లకు స్టిక్కర్ లను వేసి, వ్యక్తిత వికాస శిక్షణా తరగతులను నిర్వహించి ఎన్ ఎస్ ఎస్ రాష్ట్ర గీత్ ను అలాపన చేశారు.ఈ సమాజం కోసం ఈ దేశం కోసం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ చేయాల్సిన అంశాలను జూనియర్ లెక్చరర్ టీ.దేవదాస్ తెలియజేశారు.అదే విధంగా క్యాంపులో భాగంగా శ్రమదానం మరియు గ్రామంలో ప్రతి ఇంటి సర్వే నిర్వహించి ఆ ఇంటిలోని ఆర్థిక సామాజిక విద్య అంశాలు సమస్యలు తీసుకున్నారు. సర్వే నిర్వహించి ప్రతి ఇంటికి స్టికర్ అతికించారు.ఈ సర్వేలో తెలుసుకున్న అంశాల మీద రేపటి నుండి రాత్రి 7గంటల నుంచి 9 గంటల వరకు ఆట పాటల ద్వారా సభకార్యక్రమలు నిర్వహిస్తామని ఎన్ ఎస్ ఎస్ పిఓ జులకంటి శ్రీనివాస్ తెలిపారు.

# సంజయ్ ను సన్మానించిన బోధన్ మున్నూరు కాపు కులస్తులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా నగర తొలి మేయర్ ధర్మపురి సంజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం మున్నూరు కాపు కులస్తులు శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్నూరు కాపు కులస్తులు తోట శ్రీనివాస్, మసూల్ శ్రీనివాస్, అల్లాడి దేవా, జానకంపేట మాజీ ఎంపీటీసీ సంజీవ్, రవి, ప్రవీణ్ కుమార్, చెర్రీ, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ జన్మదిన వేడుకలు

### పోరాటమే ఊపిరిగా,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా,నిత్యం శ్రమించే, కార్పొరేటర్ శ్రీదేవి..

### కార్పొరేటర్ శ్రీదేవి కి వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలు..





**అక్షర విజేత, కాప్రా చర్లపల్లి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని చక్రిపురం రెడ్డి కాలనీలో కార్పొరేటర్ శ్రీదేవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి మహిళ నాయకురాలు అయినప్పటికీ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల మీద పోరాడుతూ, అభివృద్ధిపై ఆరాటపడుతూ, అందరి మనసులు గెలుచుకున్న మంచి మనసున్న నేత కార్పొరేటర్ దేవి .ఈ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి,ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు , మహిళా కాంగ్రెస్ నాయకురాలు ,కార్యకర్తలు,అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .

# ఈర్ల శేఖర్ ను పరామర్శించిన కరిపే రాజు వంజరి



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమకారుడు ఈర్ల శేఖర్ ను తెలంగాణ ఉద్యమ కారుడు కరిపే రాజు వంజరి సోమవారరం నగరంలోని వీక్లీ మార్కెట్ లో గల ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. తెలంగాణ ఉద్యమకారుడు ఈర్ల శేఖర్ కు అండగా పార్టీలకు అతీతంగా అండగా అన్ని రాజకీయ పార్టీలు అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈర్ల శేఖర్ తెలంగాణ ఉద్యమంలో వందల సార్లు అరెస్ట్ లు, కోర్టు కేసులు, బుల్లెట్ వాటర్ ఫైరింగ్ లాంటి దెబ్బలను తట్టుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ద్యేయంగా ఉద్యమం చేసిన నాయకునికి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో ఇసుమంతయిన న్యాయం జరగలేదని అన్నారు. ఈర్ల శేఖర్ లాంటి ఉద్యమకారుల త్యాగాల వల్లే తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకోగలిగామని, ప్రతీ ఒక్కరూ మానవతా దృక్పథంతో అండగా నిలవాలని కోరారు. ఈర్ల శేఖర్ ఆరోగ్య పరిస్థితిని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకువెళ్లి ఈర్ల శేఖర్ కుటుంబాన్నీ ఆదుకునేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు.

# కుట్టు మిషన్ లక్కీడ్రా లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి





**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ పరిధిలోని విజయపురి కాలనీలో లావణ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అలాగే లక్కీ డ్రా లో విజేతలు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. ఇందులో ముఖ్యమైనవి, ఉచిత బస్సు ప్రయాణం ,మహాలక్ష్మి పథకం కింద 500 రూపాలు కే గ్యాస్ సిలిండర్ అందించే పథకం, మరియు చిన్న వ్యాపారాలు చేసే మహిళా పారిశ్రామికవేత్తలకు వడ్డీలేని రుణాలను అందించే ఉద్యోగిని పథకం వంటివి. అలాగే, మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలను చేపడుతోంది. మహిళలు అన్ని రంగాలో రానివాళ్లని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లావణ్య ఫౌండేషన్ ఫౌండర్ లావణ్య , ఉప్పల్ ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి , టీచర్స్ వాణి , మాధురి , సంధ్య విజయపురి కాలనీ అధ్యక్షుడు లింగారెడ్డి , సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, రాములు,బొడిగె మల్లేష్, అన్వర్ భాష, మరియు ఇతరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

### నివాళులు అర్పించిన శ్రీశైలం 98 జీఓ, నిర్వాసితులు.





**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలో నీ గూడెం గ్రామానికి చెందిన సింగోటం విష్ణు సాగర్ నిన్న సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారనీ ఉమ్మడి జిల్లాల శ్రీశైలం నిర్వాసితులు కమిటీ సభ్యులు ఈరోజు విషయం తెలుసుకొని గూడెం గ్రామానికి వెళ్లి ఆయన భౌతిక దేహాన్ని పూలమాల వేసి నివాళులు అరిపించి వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు అధైర్యపడొద్దని అన్నారు.విష్ణు సాగర్ శ్రీశైలం నిర్వాసితుల ఉద్యోగుల గురించి ఎప్పుడు వస్తాయని అడిగేవాడు ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు.విష్ణు సాగర్ గూడెం గ్రామానికి చెందిన ఒక నిర్వాసితుడు దాదాపు 40 సంవత్సరాలుగా ఉద్యోగం కోసం ఎదురుచూస్తూ, తీవ్ర నిరాశతో గుండెపోటుకు గురై అకాల మరణం చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.ఈ సందర్భంగా నిర్వాసితుడు గోవిందు మాట్లాడుతూ నిర్వాసితులు ఇలా ఒక్కొక్కరుగా ఉద్యోగాల కోసం ఎదురు చూసి ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పుడిప్పుడు వెలుగులోకి వస్తున్న చిన్న ఆశలూ సల్లగిల్లిపోతున్నాయి. గత కొన్నేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ ఉద్యోగాలు రాకపోవడం వల్ల చాలామంది మానసిక ఒత్తిడికి గురై గుండెపోటుతో మరణిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఆయన మరోమారు హెచ్చరిస్తూ ఇలా జరుగడానికి ప్రభుత్వాలే కారణమని మేము భావిస్తున్నాము. మేము ఎవరూ పెద్దగా కోరుకోవడం లేదు మా హక్కుగా ఉన్న జీవో 98ని అమలు చేసి మాకు న్యాయం చేయాలి. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తూ నిర్వాసితులు మరణాలు పొందడం చాలా బాధాకరం. ఇకనైనా ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి అని విన్నవించారు.నిర్వాసితుల కుటుంబాల్లో అసహనం, ఆందోళన పెరుగుతున్న తరుణంలో జీవో 98ను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. తదుపరి డాగోజీ రావు మాట్లాడుతూ,గూడెం గ్రామంలో నిర్వాసితుడు విష్ణు సాగర్ అకాల మరణం శ్రీశైలం నిర్వాసితుల్లో మరో విషాదం చోటుచేసుకుంది. గూడెం గ్రామానికి చెందిన నిర్వాసితుడు విష్ణు సాగర్ పెబ్బేర్‌లో చిన్న పాలకేంద్రం నడిపుతూ కుటుంబాన్ని పోషిస్తు జీవనం కొనసాగిస్తున్నాడు నిన్న రాత్రి 7:30 గంటలకుగుండె పోటుతో అకాల మరణం చెందాడు. గత రెండు రోజుల క్రిందట పూర్తిగా ఆరోగ్యంగా ఉన్న విష్ణు సాగర్ డాగోజీరావు అన్నా ఇప్పటికైనా మనకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తుందా? అని ప్రశ్నించిన కొన్ని గంటలకే మరణించటం నిర్వాసితుల్లో తీవ్ర వేదనకు కారణమైంది. నిర్వాసితులు ఎక్కడో ఒక గ్రామంలో నెలకు ఒకరు లేక ఇద్దరు ఇలా మరణిస్తున్నారు. ఎవరి పరిస్థితి ఏంటి, ఎవరికి ఏమైంది ప్రభుత్వం గానీ అధికారులు గానీ పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. విష్ణు సాగర్ మరణం మన బతుకుల్లో చినిగిపోయిన దారిలా ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి గార్ల దృష్టికి ఎన్నిసార్లో తీసుకెళ్లాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జటపోల్, కొల్లాపూర్, పబ్బేర్ ఎన్నికల ముందు బహిరంగ సభల్లో '98 జీవో ప్రకారం నిర్వాసితులకు న్యాయం చేస్తాం, ఉద్యోగాలు ఇస్తాం' అని స్పష్టంగా ప్రకటించారు. కానీ ఈ మధ్యకాలంలో జటప్రోలు గ్రామానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం 4 నెలలు గడిచినా అమలు కనిపించడం లేదు" అని చెప్పారు.నిర్వాసితులకు ధైర్యం చెప్పాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు నిర్వాసితుల పరిస్థితి రోజురోజుకు అధ్వానంగా మారుతోందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేయాలి. ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించే నిర్ణయం తీసుకోవాలి. ఇప్పటికైనా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యపై స్పష్టత ఇవ్వాలి అని అన్నారు.నిర్వాసితుల్లో ఆత్మవిశ్వాసం తగ్గిపోతోంది అన్నారు .నిర్వాసితుల తరఫున నాయకులు ప్రభుత్వాన్ని వేడుకుంటూ ఇప్పటికైనా శ్రీశైలం నిర్వాసితుల దశను అర్థం చేసుకొని హామీ నెరవేర్చాలి. మరో ప్రాణం నిర్వాసితులు బలి కావద్దని, మరో కుటుంబానికి సంతోషాన్ని నింపాలని నిర్వాసితులు కోరుతున్నారు. తదుపరి నిర్వాసితుడు విష్ణు సాగర్ మరణం పట్ల సహచరులు వ్యక్తం చేశారు. ఆయన పార్థివ దేహానికి సహచర మిత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విష్ణు సాగర్ అకాల మరణం నిర్వాసితుల మనోధైర్యంపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, సహచరులు ఒకరికొకరు ధైర్యం.చెప్పుకున్నారు.సహచరులు మాట్లాడుతూ మిత్రులారా, గుండె దైర్యంగా నిలబడండి. మన ఉద్యోగాలు తప్పకుండా పోరాటం ద్వారా సాధించుకుందాం ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్యం పడవద్దు. 67 గ్రామాలకు చెందిన నిర్వాసితులు,నిరుద్యోగులు అందరూ ఒక్కటిగా నిలబడాలి"అని.పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ఎన్నో వచ్చాయి, ఎన్నో హామీలు ఇచ్చాయి, కానీ శ్రీశైలం నిర్వాసితులకు 30 ఏళ్లు గడిచిన ఉద్యోగాలు మాత్రం ఇప్పటికీ రాలేదు. అయితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావాసి అయిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో నిర్వాసితుల్లో కొత్త ఆశలు కలిగాయి" అని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి జటపోలు సభలో ఇచ్చిన హామీకి ఇప్పటికే నాలుగు నెలలు అవుతున్నప్పటికీ అమలు దిశగా పెద్దగా పురోగతి కనిపించకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మా సమస్యల గురించి చైతన్యంతో ఉన్నారు. త్వరలో కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేసి, 99 కటాఫ్ డేట్‌ను తొలగించి, శ్రీశైలం నిర్వాసితులందరికీ ఉద్యోగాలు కల్పించే నిర్ణయం తీసుకుంటారని మా ఆశ" అని నిర్వాసితులు తెలిపారు.అలాగే మాత్రం అతి త్వరలోనే కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి నిర్వాసితులందరికీ గుండె ధైర్యం కల్పించగలరని మా జూపల్లి కృష్ణారావు ను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాగోజి రావు తో గోవిందు పాటు గూడెం రాఘవేంద్ర శెట్టి, శాంతయ్య, సింగ్, పెద్ద మారు శ్రీనివాసులు, రంగస్వామి, గుమ్మడం సుధాకర్ ,యాపర్ల దామోదర్ ,వెంకటం పల్లి నరసింహ ,కొత్తకోట కృష్ణ, పెద్ద మారు ఆటో షాలు, జహంగీర్ భాష ,కొప్పునూరు మద్దిలేటి, అనిల్ కుమార్, వెల్లటూరు ఆనంద్ ,సురేష్, విష్ణు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పరి-శోధకులకు అంతర్జాతీయ గుర్తింపు..

### సుస్థిర విద్యపై జర్మనీలో ప్రదర్శన...



**అక్షర విజేత, హైదరాబాద్:** విశ్వవిద్యాలయం యొక్క విద్యా విభాగం నుండి సహాయ ఆచార్యులు డాక్టర్ రావుల కృష్ణయ్య మరియు పరిశోధక విద్యార్థిని శ్రీమతి సాక్షి సంయుక్తంగా చేసిన పరిశోధనకు అంతర్జాతీయ.స్థాయిలోపరిశోధనా నైపుణ్యానికి అంతర్జాతీయ గుర్తింపు పొందారు..దేశీయ పద్ధతులు, సృజనాత్మక బోధన: కథలు చెప్పడం ద్వారా ఉన్నత విద్యలో సుస్థిరాభివృద్ధిని మెరుగుపరచడం"(ఇండిజినస్ ప్రాక్టీస్ అండ్ క్రియేటివ్ ఇన్స్ట్రక్షన్స్ సస్టైన్సబిలిటీ వయా స్టోరీస్ స్పెల్లింగ్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేన్ అనే శీర్షికతో వీరు రూపొందించిన పరిశోధనా పత్రం ఒక ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ వేదికపై ప్రదర్శనకు అధికారికంగా ఆమోదం పొందింది..డాక్టర్ రావుల కృష్ణయ్య ఈ అధ్యయనాన్ని జర్మనీలో జరిగే అంతర్జాతీయ సదస్సులో పత్ర సమర్పణ చేస్తూ, హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తారు. ఇది హైదరాబాద్ విశ్వవిద్యాలయ విద్యా విభాగానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. అలాగే, విశ్వవిద్యాలయం యొక్క ప్రపంచ విద్యా ఉనికిని మరింత పటిష్టం చేస్తుంది.ఈ పరిశోధన పత్రం చాటింగ్ న్యూ ఎడ్యుకేషన్ ఆర్జిన్స్ ఫర్ ఎడ్యుకేషన్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ అనే అంతర్జాతీయ సదస్సులో, స్ట్రీమ్ వన్ -ఎడ్యుకేషన్ ఫర్ సస్టనేబుల్ డెవలప్మెంట్ స్టోరీ టెల్లింగ్ అండ్ ఆర్ట్స్: బేసుడు మెథడ్స్ విభాగంలో ఎంపికైంది. నవంబర్ 19%-%21, 2025 తేదీల్లో జర్మనీలోని హానోవర్ నగరంలో జరగనున్న ఈ ముఖ్య కార్యక్రమాన్ని జర్మన్ కమిషన్ ఫర్ యునెస్కో మరియు జర్మన్ రెక్టర్స్ జర్మన్ కాన్ఫరెన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. సస్టైనబిలిటీ ఎడ్యుకేషన్‌కు ప్రపంచవ్యాప్తంగా కొత్త మార్గాలను సూచించేందుకు మార్గ అన్వేషణ చేస్తున్న ప్రముఖ శాస్త్రవేత్తలు, విధాన నిర్ణేతలు విద్యావేత్తలు, ఆవిష్కర్తలు ఈ సదస్సులో పాల్గొననున్నారు.... డాక్టర్ కృష్ణయ్య మరియు శ్రీమతి సాక్షి యొక్క పరిశోధన, దేశీయ జ్ఞాన వ్యవస్థలు కథ చెప్పే సంప్రదాయాలు మరియు కళా-ఆధారిత బోధనా పద్ధతులను ఉన్నత విద్యలో వినూత్నంగా ఏకీకృతం చేసినందుకు ప్రత్యేకంగా నిలుస్తుంది. వారి కృషి సాంస్కృతిక మూలాలతో కూడిన బోధనా పద్ధతులు విద్యార్థుల భాగస్వామ్యాన్ని ఎలా పెంచుతాయో, పర్యావరణ స్పృహను ఎలా పెంపొందిస్తాయో మరియు సమాజానికి అనుసంధానించబడిన అభ్యాస అనుభవాలను ఎలా బలోపేతం చేస్తాయో వాళ్ళు అక్కడ వివరిస్తారు. వారి పరిశోధన యొక్క ఉన్నత నాణ్యత మరియు ప్రపంచ ఔచిత్యాన్ని గుర్తించి, సదస్సు నిర్వాహకులు వారి భాగస్వామ్యానికి మద్దతుగా వారికి 600 ఈయుఆర్ గ్రాంటును ప్రకటించారు. ఈ విజయం ప్రపంచ వేదికపై సుస్థిరాభివృద్ధి అధ్యయనాలు, సృజనాత్మక బోధనా పద్ధతులు మరియు సాంస్కృతిక నేపథ్యం గల విద్యా పరిశోధనలకు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ అందిస్తున్న సపోర్ట్ ఇక్కడ ప్రతిబింబిస్తుంది...హైదరాబాద్ విశ్వవిద్యాలయం డాక్టర్ రావుల కృష్ణయ్య మరియు శ్రీమతి సాక్షిని ఈ అద్భుతమైన ఘనతకు హృదయపూర్వకంగా అభినందిస్తూ, జర్మనీలో వారి ప్రభావవంతమైన ప్రదర్శనకు శుభాకాంక్షలు తెలియజేస్తోంది....

డాక్టర్ రావుల కృష్ణయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం...

# మీమెంతో మాకంత....

### మట్టిలో ముందు మనుషులు పుట్టారు...!

### తర్వాతే మతాలు, కులాలు సృష్టించ బడ్డాయి కదా...!!



**అక్షర విజేత,హనుమకొండ:** మరి, సంఖ్యను బట్టి ఎవరికెంతో వారికంత దక్కాలన్నదే మా బాధబీ పని చేసే చేతులు మనవి, పంట పండించే శ్రమ మనది, అయినా దామాషా లెక్కలకై దిక్కులు చూస్తున్న బతుకులు మనవి...! ఇదిగో, ఇదే బీ.సీ. జన ప్రభంజనం..! మీమెంతో మాకంత అంటూ, మా వాటాకై వినిపిస్తున్నాం రణన్నినాదంబీ మా శ్రమ బంగారం పండిస్తుంది, మా చెమట చరిత్రను సృష్టిస్తుందిబీ మా హక్కులు ఎవరూ చేయలేరు దానం... అవి భారత రాజాంగ అఖితం...! విద్యలో వెనుకబడ్డాం, ఉద్యోగాలలో నష్టపోయాం...! రాజకీయా అధికారాలలో వెనక్కు నెట్టేశారు... సాహిత్య,సాంస్కృతిక రంగాలను కబ్జా చేశారుబీ ఇప్పుడు వీడాము మౌనం - ఇది బీ.సీ జన గర్జన కాలం "మేమెంతో మాకంత అన్నదే మా ఎజెండా.' మా బలం ఐక్యత,మా ఆయుధం - జానం, మా నినాదం సమాన హక్కుల సాధనే ధేయంబీ అవకాశం ఇవ్వండి - సామర్థం చూపిస్తామని అడుక్కున్నామిన్నాళ్ళు! సమత రాజ్య శోధనలో చేదిస్తున్నాం విధేయతా సంకెళ్లు చదువు మా దిశ, పోరాటమే మా మతం బీ హక్కుల కోసం సర్వం సమర్పణం, మా లక్ష్యం:మీమెంతో మాకంత - సమ వాటాకై సమరం..., నినాదం కాదు, ఇది న్యాయం కోసం గర్జిస్తున్న బీ.సీ జాతి గళం.. మా ఆత్మగౌరవం మాకు రక్ష! కలం కాహళి లో సమర జ్యోతులమవుతాం... మేమెంతో మాకంత, సమ వాటాకై చేస్తున్నాం సమరం...! డా,,చిర్ర రాజు గౌడ్... అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు విభాగం కాకతీయ విశ్వవిద్యాలయం. బీసీ జెసి రాష్ట్ర కన్వీనర్... 9849217566...

# ఉన్నది ఒకటే జిందగీ




సంపాదించడం తెలిసినవాళ్లకు ఖర్చు చేయడంపై కూడా అవగాహన ఉండాలి. లేకపోతే ఆదాయం పేరుకుపోతుంది కానీ, ఆనందం మీకు చిక్కకుండా ఎక్కడో కూరుకుపోతుంది! పొదుపు చేసిన సొమ్ము, మదుపు చేసిన మొత్తం మీ ముందుతరాలకు ఇచ్చేస్తే.. మీ తలరాతకు పరులు కూడా జాలిపడే పరిస్థితి వస్తుంది. జీవిత చరమాంకంలో అయినా, ఖుషీ చేయకపోతే ఎలా? ఉన్నది ఒక్కటే జిందగీ! మీ లైఫ్ సుఖాంతం కావాలంటే.. సంపాదించింది ప్లాన్డ్‌గా ఖర్చు చేయడమే మార్గం! ప్రతి మనిషి జీవితం గందరగోళంగానే మొదలవుతుంది. తల్లి కడుపు నుంచి బయటపడగానే ఏడ్చేస్తాం. అది ప్రకృతి ధర్మం కాబట్టి%ా% తెలియకపోయినా పాటిస్తాం. ఆకలి కాగానే తల్లిపాలు తాగుతాం. అది సృష్టివింత కాబట్టి.. తెలియకుండానే చేసేస్తాం. పెరిగి పెద్దయ్యేకొద్దీ మనలో ఆలోచనలు మొదలవుతాయి. చేయాల్సింది చేయకుండా ఉండటానికి ప్రయత్నిస్తాం. చేయకూడనివి చేయాలని తాపత్రయపడతాం. అలా తప్పుల మీద తప్పులు చేస్తూ పెరిగి పెద్దవుతాం. ఏళ్లొచ్చాక ఎక్కడ తప్పు చేసినా చెల్లుతుందేమో కానీ, ఆర్థిక విషయాల్లో పొరపాట్లకు తావిస్తే, జీవితం గ్రహపాటుగా మిగిలిపోతుంది. సంపాదించడం చేతకాని వాళ్లు తప్పు చేసే ఆస్కారం ఉండదు. దురదృష్టాన్ని నిందించుకుంటూ, ఇతరుల అదృష్టంపై ఏడుస్తూ భారంగా కాలం వెళ్లదీస్తుంటారు. వీళ్లను బాగు చేయడం ఎవరి తరమూ కాదు! కానీ, బాధ్యతగా బతుకుతూ, కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూ, కష్టాలకు ఎదురొడ్డి నిలబడి ఒకస్థాయికి చేరుకుంటారు కొందరు. ఈ క్రమంలో కోరికలు చంపుకుంటారు, కష్టాలకు ఎదురీదుతారు, రూపాయి రూపాయి పోగు చేసి సంపన్నుల జాబితాలో చోటు దక్కించుకుంటారు. జీవితం అంతా కుటుంబం కోసం పనిచేసిన ఈ వ్యక్తులు.. తమకంటూ ఓ లైఫ్ ఉందని అర్థం చేసుకోరు. అలా అర్థం చేసుకున్నవాళ్లు.. ఇదిగో ఈ పార్థసారథి గారిలా జిందగీని ముచ్చటగా ఎంజాయ్ చేస్తారు. అందుకు ఆయనేం కోట్లు ఖర్చు చేయలేదు. ఒక్కటంటే ఒక్క కోటి రూపాయలు పదిలం చేశాడు. పార్థసారథి ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసేవాడు. పిల్లలను బాగా చదివించాడు. సర్వీసులో ఉన్నప్పుడే పిల్లల పెళ్లిళ్లూ అయిపోయాయి. కొడుకు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. కూతురు, అల్లుడూ బ్యాంకులో పనిచేస్తారు. రెండేండ్ల కిందట రిటైర్ అయ్యాడు. శేష జీవితం మనవలు, మనవరాళ్లతో ఎంజాయ్ చేయాలని ఫిక్సయ్యాడు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్నీ కలిపితే రూ.కోటి దాకా వచ్చాయి. ఈ మొత్తాన్ని ఏం చేయాలో పార్థసారథికి అర్థం కాలేదు. అప్పటికే ఇల్లు ఉంది. ఒకటి రెండు ఆస్తులున్నాయి. పిల్లలకు తండ్రి సొమ్ము కావాలన్న ఆశ లేదు. 'ఈ కోటి ఏం చేయాలంటూ?' నా సలహా అడిగారు. జీవితం అంతా కష్టపడిన ఆయన్ను 'ఈ కోటి రూపాయలు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారా?' అని అడిగాను. ముందు కంగారుగా చూసినా.. తర్వాత తేరుకొని 'ఓ ఎస్' అన్నారు. ఈ కోటి రూపాయలను కరిగించకుండా.. జీవితాన్ని ఎంజాయ్ చేసే మార్గం ఉందని చెప్పడంతో.. ఆశ్చర్యంగా చూశారు. ఆ కోటి రూపాయలూ హైబ్రిడ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయమని చెప్పాను. ఏటా మే 1వ తేదీన ఆ కోటిపై వచ్చే రిటర్న్ మొత్తాన్నీ రూపాయి మిగల్చకుండా విత్‌డ్రా చేసి, ఖర్చు చేయాలనే షరతును ఆయన అంగీకరించారు. అలా ఏడాది (2023-24) తిరిగే సరికి ఆ కోటి రూపాయలపై అచ్చంగా రూ.30 లక్షల రిటర్న్ వచ్చింది (మ్యూచువల్ ఫండ్స్ మార్కెట్ ఒడుదొడుకులకు లోబడి ఉంటాయి. అన్నిసార్లూ ఇలా రూ.30 లక్షలు వస్తాయన్న గ్యారెంటీ లేదు. కొన్నిసార్లు తక్కువ రావొచ్చు, అసలేం రాకపోవచ్చు కూడా! అయినా ఈ సొమ్ము వెకేషన్ నిమిత్తం కాబట్టి రాకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే దీని మీద ఆధారపడి లేరు కదా!). అంత పెద్ద అమౌంట్‌ను ఏం చేయాలని మళ్లీ అడిగారు. ఫ్యామిలీతో ఇంటర్నేషనల్ వెకేషన్‌కి వెళ్లమని చెప్పాను. కుటుంబంతో పదిరోజులు రెండు దేశాలు చుట్టొచ్చారు పార్థసారథి. అప్పటికీ రూ.30 లక్షల్లో సగమే ఖర్చయ్యాయి. 'దీన్ని ఏం చేయమంటారు?' అని మళ్లీ సలహా కోరారు. 'కొడుకు, కోడలు, కూతురు, అల్లుడిని పిల్లలతో సహా డిన్నర్‌కు పిలిచి, ఇకపై నేను ఉన్నంత వరకు మీ పిల్లల చదువు ఖర్చు ఎంతైనా బాధ్యత నాదేనని' చెప్పమన్నాను! మార్కెట్ క్రాష్ అయినా, దీర్ఘకాలంలో మీ పెట్టుబడి పదిలంగా ఉంటుంది. రిటర్న్‌లో కొంత కోత పడుతుందేమో అంతే! తన పూర్తి పరివారంతో ఏడాదికి ఒక దేశం చుట్టేస్తూ జాయ్‌ఫుల్‌గా లైఫ్ ఎంజాయ్ చేస్తున్నారు పార్థసారథి. మనవలు, మనవరాళ్లనూ చదివిస్తూ మలిసంధ్యలో భారం అనుకోకుండా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# నది ఎంత దూరం?



ఇది నా చిన్ననాటి సాహసం గురించిన ముచ్చట. అప్పుడు మా ఇంటికి కొంతదూరంలో ఉన్న చిన్ననదిని చూడాలని నాకు గొప్ప కుతూహలంగా ఉండేది. ఓరోజు ఆ నదిని ఎలాగైనా చూడాలని నిశ్చయించుకున్నాను. అయితే, మా ఇంటికి%ొ% నదికి మధ్య ఓ పెద్దకొండ అడ్డుగా ఉంటుంది. దట్టమైన అడవితో నిండిన ఆ కొండ వెనక నది ఒదిగిపోయింది. కంటికి కనిపించనప్పటికి కొండ అవతల నది ఉందని%ొ% అది ఎలా ఉంటుందో కూడా నాకు తెలుసు. మరి తెలుసంటే నా కండ్లతో నదిని ప్రత్యక్షంగా అయితే ఎప్పుడూ చూడలేదు. మా ఊరివాళ్ల నుంచి నది గురించి, నదీ నీళ్లలో ఉన్న చేపల గురించి, అందులోని బండల గురించి వినడం మాత్రం జరిగింది! కానీ, ఆ నది నీళ్లను నా చేతితో తాకడం, దాని గురించి ప్రత్యక్షంగా అనుభూతి చెందడం మాత్రం తీరని కోరికగా మిగిలిపోయింది. ఓరోజు నేను కొండకు ఎదురుగా ఉన్న ఓ గుట్టమీదున్న మా ఇంటి ముందు నిలబడి ఉన్నాను. నదిని గురించి కలగంటూ లోయ మొత్తం ఓసారి కలియజూశాను. నా కాళ్లకు అప్పుడు బూట్లు లేవు. లేవంటే నాకు బూట్లు కొనుక్కునే స్తోమత లేదని కాదు. ఆ సమయంలో మాత్రమే లేవని! పైగా, నాక్కూడా బూట్లు లేకుండానే తిరగడం ఇష్టం. ఎందుకంటే వెచ్చని రాళ్లు, చల్లటి గడ్డిని అనుభూతి చెందడం నాకు మహాయిష్టం కాబట్టి. ఇక బూట్లు లేకపోవడం అనేది, వాటిని నా వెంట తీసుకువెళ్లడం అనే సమస్య నుంచి గట్టెక్కించింది. అప్పుడు పదకొండు గంటల సమయం. మా అమ్మానాన్నలు బయటికి వెళ్లారు. సాయంత్రం వరకు వాళ్లు ఇంటికి రారనే సంగతి నాకు ముందే తెలుసు. దాంతో నేను నదిని ఎట్టి పరిస్థితుల్లోనూ చూడటానికి సిద్ధమయ్యాను. తినడానికి వెంట తీసుకెళ్లడానికి ఇంట్లో వెతకగా ఓ రొట్టె కనిపించింది. ఇక దారిలో ఏవైనా పండ్లు తప్పకుండా దొరుకుతాయి. మొత్తానికి చాలాకాలంగా ఎదురుచూస్తున్న సమయం ఆరోజు చిక్కిందన్నమాట. ఎందుకంటే మా అమ్మానాన్నలు ఇద్దరూ కలిసి వాళ్ల దోస్తుల ఇంటికి ఒకేసారి వెళ్లడం ఎప్పుడోగాని జరగని పని. నదిని చూసి చీకటి పడకముందే ఇంటికి రాగలిగితే, నేను ఎక్కడికి వెళ్లిందీ వారికి తెలిసే అవకాశమే లేదు. అనుకున్నదే తడవుగా, నేను రొట్టెను పేపర్‌లో చుట్టుకున్నాను. తలుపులు, కిటికీలు అన్నీ మూసేసి బయటపడ్డాను. నదికి వెళ్లే దారి వాలుగా లోయలోకి వెళ్తుంది. తర్వాత మళ్లీ ఎగువకు వెళ్లి ఎదురుగా ఉన్న కొండ చుట్టూ తిరుగుతుంది. దానిని ఊరివాళ్లు, కట్టెలు కొట్టేవాళ్లు, పాలవాళ్లు, గొర్రెలకాపర్లు, కంచర గాడిదల యజమానులు తరచుగా ఉపయోగిస్తూనే ఉంటారు. అయితే కొండకు ఆవల, నదికి దగ్గరగా ఊళ్లు మాత్రం లేవు. ఈ సంగతి కూడా నాకు గుర్తు. నడుస్తూ ఉండగా నాకు ఓ కట్టెలు కొట్టే అతను ఎదురుపడ్డాడు. ఆయనను నది ఎంత దూరం ఉందని అడిగాను. అతను పొట్టిగా, బలంగా, డబ్బా ముఖంతో గుత్తులుగా పొడుచుకు వచ్చిన కరకైన కండరాలతో ఉన్నాడు. 'ఏడు మైళ్లు' అన్నాడు. మళ్లీ తనే 'ఎందుకు?' అని అడిగాడు. నేనే మాత్రం తడుముకోకుండా 'నదిని చూడాలని బయల్దేరాను' అని చెప్పాను. 'ఒక్కడివేనా?'%ొ% 'ఆ%ొ% ఒక్కణ్నే'%ొ% 'నదిని చేరాలంటే మూడు గంటలకుపైగా పడుతుంది మరి. మళ్లీ వెనక్కి రావాలి. చీకటి పడొచ్చు. పైగా అదంత సులువైన బాట కూడా కాదు' అని హెచ్చరికగా వివరించాడు. 'కానీ.. నేను వేగంగా నడవగలను' అనైతే అన్నాను కానీ, అప్పటివరకు నేనెప్పుడూ కూడా మా ఇల్లు, బడి మధ్య ఉన్న రెండు మైళ్ల దూరానికి మించి నడవలేదు. కట్టెలు కొట్టే అతణ్ని దాటుకుని, గుట్ట దిగువకు నడవడం కొనసాగించాను. అది చుట్టూ తిరుగుతూ, మలుపులతో ఉన్న బాట. పైగా వేగంగా నడుస్తున్న క్రమంలో నేను ఒకట్రెండు సార్లు జారిపడ్డాను. పక్కనే ఉన్న పొదల్లోకి తూలిపడ్డాను. ఇంకా నున్నగా ఉన్న పైన్ చెట్ల ముళ్ల వాలులోకి పడిపోయాను కూడా. మా ఇల్లు ఉన్న గుట్ట అంతా కూడా దట్టమైన పచ్చటి ఫెర్న్ చెట్లతో నిండి ఉంది. ఆ చెట్లన్నీ రకరకాల తీగలలో చిక్కుకుపోయి ఉన్నాయి. అప్పుడప్పుడూ ఆకులు, ఫెర్న్‌ల చాటునుంచి బంగారు రంగులో ఉన్న అడవి డాలియా పూలు తలలెత్తి తొంగి చూస్తున్నాయి. ఆ వెంటనే నేను లోయలో ఉన్నాను. దారి కూడా తిన్నగా ఎదురుగా ఉన్న పెద్దకొండ ఎగువకు వెళ్లడం మొదలుపెట్టింది. ఇంతలో ఓ అమ్మాయి ఎదురుగా వస్తుండటం నేను గమనించాను. ఆమె చేతిలో గడ్డి కోయడానికి ఓ కొడవలి ఉంది. ఆమె ముక్కుకు, చెవులకు రింగులు ఉన్నాయి. చేతులను బరువైన గాజులు కప్పి ఉన్నాయి. ఆమె మణికట్టును సుతారంగా కదుపుతూ ఉంటే గాజులు సంగీతం పలికిస్తున్నాయి. ఆ దృశ్యం ఆమె చేతులే మనతో మాట్లాడుతున్నాయా అనిపించేలా ఉంది. 'నదిని చేరుకోవడానికి ఎంత దూరం నడవాలి?' నేను ఆ అమ్మాయిని అడిగాను. అయితే, ఆమె బహుశా నదిని ఎప్పుడూ చూడలేదేమో! లేదంటే వేరే నది గురించి ఆలోచించిందో ఏమో, ఏమాత్రం తడుముకోకుండా, 'ఇరవై మైళ్లు' అని చెప్పింది. నేను నవ్వుకున్నాను. ఆ మాటలు పట్టించుకోకుండా బాట వెంబడి ఉరకడం మొదలుపెట్టాను. ఇంతలో ఒక చిలుక ఎక్కణ్నుంచో అకస్మాత్తుగా కిచకిచ అరిచింది. నీలం ఆకుపచ్చ మెరుపుతో నా తలమీదుగా తక్కువ ఎత్తులో ఎగిరింది. అది కూడా బాటవెంట నాతోపాటే కొంతదూరం వచ్చింది. నేను కూడా గాలిలో గంతులతో కూడిన దాని ఎగరడాన్ని అనుకరించాను. అలా బాట ఎత్తుకు వెళ్లేవరకు దానిని అనుసరిస్తూ ఉరికాను. ఆ చిలుక చెట్ల మధ్య మాయమైపోయింది. ఇంతలో కొండవాలుగా నీళ్లు జాలు చప్పుడు వినిపించింది. దాహంగా ఉండటంతో నీళ్లు తాగడానికి అక్కడ ఆగాను. చల్లగా, శరీరాన్ని కోసేంత పదునుగా ఉన్నప్పటికీ ఆ నీళ్లు నాలో తాజాదనాన్ని నింపాయి. మళ్లీ నడక సాగించాను. ఎండగా ఉండటంతో కాసేపట్లోనే నాకు మళ్లీ దాహం వేసింది. మిట్టమధ్యాహ్నం దాటింది. సూర్యుడు కొండ ఆవలి వైపు దిగడానికి సిద్ధమవుతున్నాడు. ఇంకా దుమ్ముతో ఉన్న బాట కూడా వేడెక్కుతున్నది. బాటమీద ఉన్న చిన్నచిన్న రాళ్లు నా కాళ్లకు చురుకు పుట్టిస్తున్నాయి. మొత్తానికి నేను కనీసం సగం దూరమైనా నడిచి ఉంటానని నమ్మకంగా ఉంది. అప్పటికి నేను నడవబట్టి గంటకు పైగానే అయ్యింది. ఎవరైనా కనిపిస్తారేమోనని కొండ మీదికీ కిందికీ చూశాను. కనుచూపుమేరలో ఇంకెవ్వరూ నాకు కనిపించలేదు. ఇక నేను బయల్దేరిన మా ఇల్లు కూడా కొండకు ఆవలివైపు వెళ్లిపోయింది. చూడాల్సిన నది జాడ కూడా కనిపించడం లేదు. నాలో నిరుత్సాహం మొదలైంది. నాకు తోడుగా ఎవరైనా ఉండి ఉంటే, నా పరిస్థితి అలా ఉండకపోయేది. కానీ నేను ఒక్కణ్ని. నాకు నీరసం ఆవహించింది. ఇంతలో కొండపైకి చూశాను. నాకు మీదుగా ఒక అబ్బాయి మేకలను తోలుకుని కిందికి వస్తున్నాడు. 'నది ఎంత దూరం?' అని అతణ్ని అడిగాను. ఆ అబ్బాయి నవ్వుతూ 'ఓ ఎంతో దూరం లేదు. కనిపించే కొండ చుట్టేసి, కిందికి దిగితే సరి' అన్నాడు. ఆకలిగా ఉండటంతో, రొట్టెను కప్పిన పేపర్ విప్పేశాను. దానిని రెండుగా చేశాను. సగం ఆ అబ్బాయికి ఇచ్చాను. కొండవారగా కూర్చుని ఇద్దరం మౌనంగా రొట్టెను తిన్నాం. ఆ తర్వాత మేం కలిసి నడుస్తూ మాట్లాడటం మొదలుపెట్టాం. మాట్లాడుతూనే ఉన్నాం. మాటల్లోపడి సూర్యుడి వేడిని గానీ, ఎండకు నా పాదాలు కందిపోవడం గానీ, అప్పటివరకు నడిచిన దూరం గానీ, ఇంకా నడవాల్సిన దూరం గురించి గానీ స్పృహే లేకపోయింది. ఇంతలో మేకలు కాసే నా సహచరుడు మరో దారిన వెళ్లిపోయాడు. నేను మరోమారు ఒంటరినయ్యాను. ఎవరైనా కనిపిస్తారేమోనని కొండ మీదికీ కిందికీ చూశాను. కనుచూపుమేరలో ఇంకెవ్వరూ నాకు కనిపించలేదు. ఇక నేను బయల్దేరిన మా ఇల్లు కూడా కొండకు ఆవలివైపు వెళ్లిపోయింది. చూడాల్సిన నది జాడ కూడా కనిపించడం లేదు. నాలో నిరుత్సాహం మొదలైంది. నాకు తోడుగా ఎవరైనా ఉండి ఉంటే, నా పరిస్థితి అలా ఉండకపోయేది. కానీ నేను ఒక్కణ్ని. నాకు నీరసం ఆవహించింది. ఏకాకినయ్యాననే స్పృహ కూడా మనసును తొలిచివేస్తున్నది. అయితే, నేను సగానికంటే ఎక్కువ దూరమే వచ్చాననడంలో సందేహం లేదు. అందుకని నేను ఇక వెనక్కి వెళ్లాలని మాత్రం అనుకోలేదు. నదిని కచ్చితంగా చూసి తీరాల్సిందే అని నిశ్చయించుకున్నాను. ఆ ప్రయత్నంలో విఫలమైతే అది తర్వాత కాలంలో నేను సిగ్గుపడాల్సిన అనుభవంగా మిగిలిపోతుంది. కాబట్టి అడుగులు వడివడిగా ముందుకే వేశాను. వేడిగా, దుమ్ముతో, రాళ్లూరప్పలతో ఉన్న బాట గుండా గుడిసెలు, కొండవాలుల్లో అంతస్తులుగా ఉన్న పొలాలను వెనక్కి నెట్టుకుంటూ ఇక పొలాలు, గుడిసెలు ఏ మాత్రమూ లేని, కేవలం అడవి, సూర్యుడు, ఒంటరితనం మాత్రమే ఉన్నచోటుకు నడుస్తూ ఉన్నాను. అక్కడ మనిషనే వాడే కనిపించలేదు. అసలు మనిషి ఉనికి పడిన జాడలే లేవు. కేవలం చెట్లూ చేమలూ, రాళ్లు, గడ్డి, చిన్నచిన్న పువ్వులు ఇంకా నిశ్శబ్దం ఆ నిశ్శబ్దం కూడా మనసుకు హత్తుకునేలా ఉంది. భయం గొల్పేదిగా కూడా! అక్కడ నా పాదాల కింద వంగిపోతున్న గడ్డి పరకలు, వినీలాకాశానికేసి చక్కర్లు కొడుతున్న ఓ గద్ద మినహా ఎలాంటి కదలికలూ లేవు. ఇంతలో, నేను ఓ భీకరమైన మలుపు తిరిగాను. గలగలలతో నీటి సవ్వడి వినిపించింది. ఆశ్చర్యచకితుణ్ని అయిపోయాను. ఆనందంలో మునిగిపోయాను. ఆ సంబరంలో కొండ దిగువకు జారాను, గంతులు గెంతాను. అలా, మంచు అంత చల్లగా ఉన్న ఆ నదిలో దూకేవరకు ఉరుకుతూనే ఉన్నాను.

## దిగిపోయే ముందు రష్యాకు వ్యతిరేకంగా జో బైడెన్ షాకింగ్ డెసిషన్



అధ్యక్ష పదవి నుంచి దిగిపోయే ముందు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ రష్యాకు వ్యతిరేకంగా షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధగతిని మార్చేలా ఆయన సంచలన నిర్ణయం చేశారు. ఉక్రెయిన్‌కు అమెరికా అందిస్తున్న దీర్ఘ శ్రేణి క్షిపణులను (ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్‌ను).. రష్యా భూభాగంపై దాడికి వినియోగించేలా ఉక్రెయిన్‌కు అనుమతిస్తున్నట్లు బైడెన్ ప్రకటించారు. దాంతో అమెరికా అందించిన దీర్ఘ శ్రేణి క్షిపణులను రష్యాపై ప్రయోగించేందుకు ఉక్రెయిన్‌కు అవకాశం దక్కినట్లయ్యింది. తాను అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సాధ్యమైనంత త్వరగా ముగిసిపోతుందని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతు కొనసాగుతుందని కూడా ప్రకటించారు. ఈ నేపథ్యంలో జో బైడెన్ తాజా నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# మరాఠీల మనసులో ఏమున్నది?




మహారాష్ట్రలో గత వారం కింద కొన్నిరోజుల పాటు పర్యటించినపుడు ఒక విషయం గుర్తించి ఆశ్చర్యం కలిగింది. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఓడినప్పటికీ అక్కడి ప్రజలు ఇప్పటికీ ఆ పార్టీని కోరుకుంటున్నారు. బీఆర్ఎస్ వేరే రాష్ట్రపు పార్టీ. అధికారంలో ఉండినపుడు మహారాష్ట్రలో ప్రచారం సాగించింది కొద్ది నెలలు మాత్రమే. అధికారం కోల్పోయి ఏడాది అవుతున్నది. తర్వాత కాలంలో అటు వైపు వెళ్లలేదు. ఈ మాటలన్నీ గమనించినప్పుడు మామూలుగానైతే అక్కడి ప్రజలు బీఆర్ఎస్‌ను మరిచిపోయి ఉండాలి. కానీ, పరిస్థితి ఆ విధంగా ఎంతమాత్రం లేదు. ఆశ్చర్యం కలగటం అందువల్లనే. వెళ్లింది మరాఠ్వాడా, విదర్భ ప్రాంతాలకు. అక్కడ నాందేడ్ వంటి ఒక ముఖ్య నగరంతో పాటు కొన్ని పట్టణాలకు, గ్రామాలకు పోయి కలిసి మాట్లాడిన వారిలో పలు వర్గాల వారున్నారు. అందువల్ల, బీఆర్ఎస్ పట్ల అభిమానం, దానితో పాటు నమ్మకం అన్నవి మహారాష్ట్ర సమాజంలో విస్తృతంగా నేటికీ నిలిచి ఉన్నాయనే అభిప్రాయానికి రాక తప్పలేదు. అందుకు కారణాలు ఏమిటన్నది వారి మాటలలోనే వినేందుకు ప్రయత్నించాను. అవి విన్న మీదట, వారందరు చెప్పిన వాటి సారాంశం ఒకేవిధంగా ఉండటం గమనించాను. అప్పుడు అర్థమైంది బీఆర్ఎస్ మహారాష్ట్రలో నేటికీ ఒక భావనగా ఎందుకు సజీవంగా ఉన్నదో. పైన పేర్కొన్న వేర్వేరు వర్గాల వారి మాటల సారాంశమేమిటో ముందుగా చూద్దాం. వారు తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం చేసిందేమిటో పదేండ్ల పాటు గమనించారు. దానిని తమ పరిస్థితులతో పోల్చి చూసుకున్నారు. కేసీఆర్ తెలంగాణలో మాట్లాడుతున్నదేమిటో వార్తలు, సమాచారం అందుతూనే ఉన్నాయి. తర్వాత తమ వద్ద సభలలో చెప్పింది ప్రత్యక్షంగా విన్నారు. మరొకవైపు తమ రాష్ట్రాలకు చెందిన వేర్వేరు పార్టీ ల నాయకులు చెప్పింది వింటూ ఈ రెండింటినీ పోల్చుకున్నారు. కేసీఆర్‌లో వారికి దేశ పరిస్థితులు, దేశాభివృద్ధి, దీర్ఘకాలిక దృష్టి విషయాలలో ఒక దార్శనికుడు కనిపించగా, ఇతర పార్టీల వారిలో కేవలం అధికారం కోసం ప్రజలకు మాయమాటలు చెప్తూ మోసగించే వారే ఉన్నారు. వీటన్నింటికి తోడు కేసీఆర్ తన ఆలోచనలేమిటో చెప్తూ పోయారు తప్ప ఇతరులను విమర్శిస్తూ గడపలేదు. అంతిమంగా, 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' అనే అద్భుతమైన నినాదాన్నిచ్చి అందరి మనస్సులను తాకారు. ప్రజల మాటల్లో రాజకీయపరమైనవి కూడా కొన్నున్నాయి. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమిని వారు నిజమైన ఓటమిగా చూడటం లేదు. రాజకీయాలలో జయాపజయాలు జరుగుతూనే ఉంటాయన్నది ఒక అభిప్రాయం. కాంగ్రెస్ ఇచ్చిన మితిమీరిన హామీలు పనిచేశాయన్నది మరొక అభిప్రాయం. దానినట్లుంచితే, బీఆర్ఎస్ తెలంగాణలో ఓడినా మహారాష్ట్రలో తన పని కొనసాగించి ఉండవలసిందన్న మాట అంతటా వినిపించింది. అట్లా చేసి ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి ఉంటే చెప్పుకోదగినన్ని స్థానాలు గెలిచి ఉండేదన్నారు వారు. కేసీఆర్ తెలంగాణలో మళ్లీ గెలిచి మరొక నాలుగేండ్ల తర్వాతనైనా సరే తిరిగి వచ్చినట్లయితే అంతే ప్రజాదరణ లభించగలదని చెప్పారు. ఇవీ సారాంశాలు. వీటిని చుట్టుకొని ఉన్న వివరాలను, అందుకు సంబంధించి ప్రజల మాటలను, వాటిని ప్రతిఫలించే మహారాష్ట్ర స్థితిగతులను చెప్పుకోవాలంటే చాలా ఉన్నాయి. వీటన్నింటిని కలిపి చూసినప్పుడు గాని, బీఆర్ఎస్ అక్కడ ఎందుకింకా సజీవంగా ఉన్నదో, కేసీఆర్ పేరు మరవలేనిదిగా మారిందో, భవిష్యత్తులో ఆయన తిరిగి తమ మధ్య కు రావాలనే కోరిక బలంగా ఉందో మనకు అర్థం కాదు. తాత్తికంగా చెప్పుకోవాలంటే, ఈ తత్త్వానికి మూలాలు, ఆధారాలు అక్కడి పరిస్థితులలో ఉన్నా యి. అక్కడి చారిత్రకమైన వెనుకబాటుతనంలో, రైతులూ పేదల ఘర్షణలలో, గురువులూ సంఘ సం స్కర్తలకు లభించిన ఎనలేని ఆదరణలో ఉన్నాయి. వర్తమానానికి వస్తే అన్ని పార్టీల వైఫల్యంలో, సామాన్యులలో తరతరాలుగా గూడు కట్టుకొని ఉన్న బాధ లో, నిరసనలో ఉన్నాయి. ఎక్కడైనా, ఎపుడైనా ఆర్థి క, సామాజిక స్థితిగతులు ఆ విధంగా ఉండి ఒక తాత్తికత ఏర్పడినప్పుడు ప్రజలు సహజంగానే దానినుంచి వెలికి వచ్చేందుకు ప్రయత్నిస్తారు. అం దుకు మార్గం ఒక దశలో కొందరికి ఒక సంఘ సం స్కర్త రూపంలో కనిపించవచ్చు. మరొక దశలో ఒక తిరుగుబాటు రూపంలో కావచ్చు. రాజకీయంగా చూస్తే ప్రస్తుతం కేసీఆరా, రేపు మరొకరా అన్నది కాదు ప్రశ్న. ఎవరైనా కావచ్చు. ఆదిలాబాద్ జిల్లాను దాటి మరాఠ్వాడా ప్రాంతంలోకి అడుగుపెట్టడమే తడవు రెండు రాష్ట్రాలకు మధ్య గల తేడా ఏమిటో కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. ఆ రోడ్లు, గ్రామాలు, పట్టణాలు, ప్రజలు, దుకాణ సముదాయాలు, రవాణా బస్సులూ, సమస్తం ఆ తేడాను ప్రతిఫలిస్తాయి. వీటన్నింటి మధ్య గమనించదగినదేమంటే భూములన్నీ సారవంతమైన నల్లరేగడివి. అయినప్పటికీ సరిహద్దుకు ఇటు అభివృద్ధి, అటు వెనుకబాటుతనం అనే ఒకే ఒక్క తేడాలోనే పైన చెప్పుకున్న తాత్తికతకు గాని, కేసీఆర్ పట్ల పొంగుకొచ్చిన ఆశలకు గాని బీజాలున్నాయి. వాటిని ఆయన ఏ కారణం చేతనైనా సరే అదేవిధంగా వదిలివేసినట్లయితే, అది అక్కడి ప్రజలకు ఒక చారిత్రక విషాదం వంటిదవుతుంది. ఈ మాట అతిశయోక్తిగా తోచవచ్చు. అవునో, కాదో అర్థం కావాలనే స్వయంగా అక్కడికి వెళ్లి ప్రజలను కలిసి మాట్లాడవలసి ఉంటుంది. పైన చెప్పినట్టు వీరు వారని గాక అన్ని వర్గాలలో, నగరాల నుంచి గ్రామాల వరకు, ఏడాది వ్యవధి తర్వాత కూడా మరొక రాష్ట్రంలో ఇటువంటి అభిప్రాయాలున్నప్పుడు, ఇది గాక మరొక మాట చెప్పగలమా?

టీఆర్ఎస్ అనే ప్రాంతీయ పార్టీని బీఆర్ఎస్ అనే జాతీయ పార్టీగా ఒక మౌలికమైన, దీర్ఘకాలికమైన దార్శనికతతో మార్చిన కేసీఆర్, ఈ విధమైన కదలికలను అంతటితో అణగారిపోకుండా చూడవలసి ఉంటుంది. అట్లా జరగకపోతే అది ఒక విషాదమవుతుంది. ఈ సందర్భంలో చర్చించుకోవలసిన ముఖ్య విషయం ఒకటున్నది. ప్రాంతీయ పార్టీని జాతీయ పార్టీగా మార్చినప్పుడు పలువురు పలు విధాలైన సందేహాలను, ప్రశ్నలను లేవనెత్తారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఓడినప్పుడు పలువురు పలు విధాలైన సందేహాలను, ప్రశ్నలను లేవనెత్తారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఓడినప్పుడు ఆ ప్రశ్నలు తీవ్రంగా మారాయి. అవి పార్టీ లోపలి నుంచి, బయటినుంచి కూడా వినిపించాయి. తిరిగి టీఆర్ఎస్‌గా మార్చాలనే ఒత్తిళ్లు పెరిగాయి. కానీ, అందుకు కేసీఆర్ నిరాకరించటం గమనించదగ్గది. ఎందుకు కాదంటున్నారో ఆయన వివరించిందీ లేనిది తెలియదు గాని, మనకుగా ఆలోచిస్తే తోచేవి కొన్నున్నాయి. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చటానికి ఏ కారణాలున్నాయో వాటికి ఇప్పటికీ అదే విలువ ఉందన్నది తమ అభిప్రాయం కావచ్చు. తెలంగాణలో ఒకసారి ఓడినంత మాత్రాన ఆ విలువ మాయమైపోదు. నిజానికి మన రాజ్యాంగం ప్రకారం చూసినా ప్రాంతీయతలకు, జాతీయతకు మధ్య వైరుధ్యమేమీ లేదు. బలమైన రాష్ట్రాలు, బలమైన కేంద్రం అనే మాట, సహకార ఫెడరలిజం అనే మరొక మాట ఉన్నాయి. కనుక వైరుధ్యమేమీ లేదని ఆ విధంగా కూడా స్పష్టమవుతున్నది. మరొక విధంగా చెప్పాలంటే, ఇంగ్లీషులో వన్ ఫర్ ఆల్, ఆల్ ఫర్ వన్ అన్నట్టు ఇది అందరి కోసం (రాష్ట్రాలు) ఒకరు (కేంద్రం), ఒకరి కోసం అందరూ వంటి స్థితి. ఈ అవగాహన గాని, రాజ్యాంగపరమైన ఏర్పాటుగాని సజావుగా సాగి ఉంటే పరిపాలనలు, పరిస్థితులు అందుకు తగినట్టే ఉండేవి. కానీ, కాంగ్రెస్ నుంచి మొదలుకొని ఫ్రంట్ ప్రభుత్వాలు తప్ప, అందరూ అందుకు విరుద్ధంగా పాలిస్తూ వచ్చారు. సమతులనం లేని అభివృద్ధి, అంతర్గత వలసలు, అధికార కేంద్రీకరణలు, ధనిక వర్గాలకు అనుకూలమైన విధానాలు, రాష్ట్రాల హక్కులను హరించటం వల్ల ఈ రాజ్యాంగ లక్ష్యాలు దెబ్బతిని ఫెడరల్ శక్తులు మామూలుకు మించి బలపడుతూ వచ్చాయి. ప్రాంతీయ పార్టీలు ఎప్పుడైనా ఉంటాయి. కానీ, ఇటువంటి కారణాల వల్ల సహకార ఫెడరలిజానికి బదులు ఫెడరల్ శక్తులకూ, జాతీయత పేరిట చలామణి అయ్యే సెంట్రలిస్టు శక్తులకు మధ్య వైరుధ్యాలు ఏర్పడి క్రమంగా తీవ్రమవుతూ పోయాయి. ఆ విధంగా చూసినప్పుడు, దేశానికి ఒక జాతీయత, జాతీయ పార్టీలు ఎట్లాగైనా అవసరం గనుక అవి ఉంటూనే, ప్రాంతీయ పార్టీలు కూడా ఒక తప్పనిసరి అవసరంగా మారాయి. ఇప్పుడు దీనినంతా పరిగణనలోకి తీసుకొని చూసినప్పుడు, కేసీఆర్‌కు తెలంగాణ ప్రయోజనాల కోసం టీఆరెస్ అవసరమైనట్టే, తెలంగాణ ఒక భాగమైన దేశ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ కూడా అంతే అవసరమనిపించితే అందులో ఆశ్చర్యం గాని, వింత గాని ఏమీ ఉండనక్కరలేదు. ఆ రెండు సూత్రీకరణలు సహజ మిత్రుల వంటివి. ద్వైతాద్వైతాల సహ ప్రయాణమది. రెండింటి మౌలిక లక్ష్యాలు, దార్శనికతల మధ్య నిజమైన అర్థంలో ఎటువంటి వైరుధ్యం కనిపించదు. రూపాన్ని బట్టి అవి వేర్వేరు కావచ్చు. కానీ, సారాన్ని బట్టి ఒకటే. తాను తెలంగాణలో చేసిన కృషి తమ వద్ద కూడా జరగాలని మహారాష్ట్ర ప్రజలు ఒక పొడగింపును చెప్పుకొన్నట్టు, ఆ పొడగింపు దేశమంతటా జరగాలన్నది ఆయన ఉద్దేశమైతే, రెండు రూపాలకూ వాటి ఉమ్మడి సారానికీ వైరుధ్యం ఎక్కడి నుంచి వస్తుంది? కనుక, స్థూలంగా కాదు, సూక్ష్మంగా ఆలోచించటం అవసరం అని మహారాష్ట్ర ఉదాహరణ చెప్తున్నది. వాస్తవానికి, రెండింటి మధ్య వైరుధ్యాన్ని ఇటువంటి స్థూలమైన దృష్టితో తెలంగాణలోని 'అర్బన్ క్రౌడ్' అనబడేది చూసింది. వారు, ప్రతిపక్షాలు కలిసి ప్రచారాలు చేసి కొందరిని నమ్మించారు. కానీ, నేను తెలంగాణ గ్రామీణులతో, పట్టణాలలోని సామాన్యులతో మాట్లాడినంతవరకు, వారికి అటువంటి వైరుధ్యమేమీ తోచలేదు, పట్టించుకోలేదు. మహారాష్ట్రలో, ఆ కాలంలో కేసీఆర్‌ను సంప్రదించిన ఇతర రాష్ట్రాల వారిలోనూ సరిగా అంతే జరిగిందనుకోవాలి.

# మానసిక ఆరోగ్యమూ ప్రధానమే!











మానసిక ఆరోగ్యానికి మన జీవితంలో నాణ్యతకు సంబంధం ఉంటుంది. ఇది సవాళ్లను, ఒత్తిళ్లను తట్టుకునేలా మనల్ని సన్నద్ధం చేస్తుంది. మనసు సానుకూలంగా ఉంటే మనం సంతోషంగా ఉంటాం. పనిలో ఉత్పాదకత పెరుగుతుంది. భావోద్వేగాలు కూడా అదుపులో ఉంటాయి. మెరుగైన మానసిక ఆరోగ్యం కోసం అనుసరించాల్సిన పది మార్గాల గురించి తెలుసుకుందాం.

### పెంపుడు జంతువుల పాత్ర

మానసిక ఆరోగ్యంలో పెంపుడు జంతువులు కూడా తమవంతు పాత్ర పోషిస్తాయి. పెంపుడు జంతువుల వల్ల సురక్షితంగా ఉన్నామన్న భావన కలుగుతుంది. ఒంటరిగా ఉన్నామనే భావన తగ్గిపోతుంది. వాటి చేష్టల కారణంగా సంతోషం కలుగుతుంది.

### పిల్లలు పెద్దలతో

రోజూ కాసేపు పెద్దలతో మాట్లాడటం, పిల్లల్ని చదివించడం, ఆడించడం వల్ల కూడా మానసిక ఆరోగ్యంపై ప్రభావం సానుకూలంగా ఉంటుంది.

### నిద్రతో హాయి

రాత్రిళ్లు నాణ్యమైన నిద్ర కూడా మానసిక ఆరోగ్య సంక్షేమానికి కీలకంగా నిలుస్తుంది. ఎనిమిది గంటల నిద్రతో శరీరంలో ఒత్తిడి స్థాయిలు తగ్గిపోతాయి. తగినంత నిద్ర లేకపోతే మాత్రం ఒత్తిడిని నియంత్రించుకోవడం కష్టమైపోతుంది.

### ఎరుకతో ఉండటం

వర్తమానాన్ని అర్థం చేసుకుని ఎరుకతో ఉండటం వల్ల ఒత్తిళ్ల నుంచి త్వరగా కోలుకుంటాం. మైండ్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ ప్రక్రియలను అనుసరించడం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు.

### మీతో మీరు

ఉరుకులు పరుగుల జీవితంలో ఒక్కోసారి ఊపిరి తీసుకోవడమూ మర్చిపోతాం. కాసేపు కూడా సంతోషంగా గడపలేని పరిస్థితి ఉంటుంది. దీంతో ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, రోజులో కాసేపు మీకంటూ కొంత సమయం కేటాయించుకోవాలి.

### రాతతో సాంత్వన

ఒత్తిడిగా అనిపించినప్పుడు.. ఏకాంతంగా కూర్చుని మీ ఆలోచనలను ఓ నోట్‌ప్యాడ్‌లో రాసుకోవాలి. ఇలా చేస్తే మనసులో గందరగోళం చెదిరిపోతుంది. ఆలోచనలు దారిలోకి వస్తాయి. అంతేకాదు.. జర్నల్ రాయడం వల్ల ఒంటరితనం భావన దూరమైపోతుంది.

### పుస్తక పఠనం

ఒత్తిడి నుంచి బయటపడటానికి మంచి మార్గం పుస్తక పఠనం. వార్తాపత్రికలు, క్లాసిక్స్, కామిక్స్, స్ఫూర్తిదాయకమైన పుస్తకాలు చదవడం మంచిది.

పది నిమిషాల నడక

ఒత్తిడి మీపై ఆధిపత్యం చలాయిస్తున్నప్పుడు ఓ పది నిమిషాల నడకతో దాన్నుంచి బయటపడొచ్చు. నడక మన శరీరంలో ఫీల్ గుడ్ హార్మోన్లు విడుదల కావడానికి దోహదపడుతుంది. కుంగుబాటు, ఆందోళనను దూరం చేస్తుంది.

### హాబీలో లీనమవడం

మీకంటూ ప్రత్యేకమైన సృజనాత్మక కార్యక్రమంలో మునిగిపోవాలి. దీంతో మీ మూడ్, సంతోషం మీద సానుకూల ప్రభావం పడుతుంది. హాబీ మీ ఆరోగ్యం, మూడ్ తదితర మానసిక విషయాలపై గొప్ప ప్రభావాన్ని చూపుతుందని నేచర్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం పేర్కొన్నది.

### మిత్రులతో మాటలు

పరిస్థితులు బాగాలేనప్పుడు.. అవి చిన్న విషయాలే అయితే మీ ఆత్మీయులతో పంచుకోవడం ఉత్తమం. మీరు అభిమానించే వ్యక్తి సాన్నిహిత్యం మీకు సాంత్వన చేకూరుస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మంచి మిత్రుల అండ మన ఆందోళన, ఒంటరితనం భావనలను తగ్గిస్తుంది.

# గురి మిస్సవొద్దు గురూ!



అది ఓ పూర్వ విద్యార్థుల సమావేశం. కాలేజి వదిలిన ఇరవై ఏళ్లకు వాళ్లందరూ ఒకచోటుకు చేరుకోగలిగారు. వాట్సాప్ గ్రూపుల్లోనో, ఒకే ఊళ్లో ఉండటం వల్లనో కొందరు తరచూ కలుసుకుంటున్నా%ౌా% అందరూ కలిసి కబుర్లు కలబోసుకున్న సందర్భం అదే! నువ్వేం చేస్తున్నావంటే.. నువ్వేం చేస్తున్నావనే పలకరింపులతో సమావేశం మొదలైంది. ఆశ్చర్యం! అప్పట్లో చాలా ప్రతిభావంతులైన కొంతమంది కెరీర్లో వెనకబడి, ఉద్యోగాలకు ఇబ్బందిపడటం కనిపించింది. అరకొరగా స్థిరపడతారనుకున్న మరికొందరు అద్భుతంగా రాణిస్తున్నారు. దీనికి విధి, పరిస్థితులు, దురదృష్టం లాంటి కారణాలు చెప్పుకోవచ్చు. కానీ, కొన్ని విషయాల్లో మన అలసత్వం, చిన్నవే కదా అనుకునే బలహీనతలే జీవితాన్ని శాసిస్తాయి. వాటిని కూడా మనం సరిచేసుకోవచ్చు. కానీ, మన పనితీరును, జీవితాన్ని మెరుగుపరుస్తాయనే భ్రమలో కొన్ని తప్పులు చేస్తుంటాం. అవి తప్పు కాదన్న విషయమే గ్రహించం కాబట్టి%ౌా% సరిదిద్దుకునే ప్రయత్నమే జరగదు. అలాంటి కొన్ని అంశాల గురించి మాట్లాడుకునే ప్రయత్నమిది. చెట్టు మీద పక్షి కన్నును మాత్రమే చూసి బాణం గురిపెట్టిన అర్జునుడికి ఆ రోజున ఏ పరధ్యానాలూ లేకపోవచ్చు. కానీ, కాలం మారింది. అరచేతిలో వైకుంఠంలా తోచే మొబైల్ ఫోన్ దగ్గర నుంచీ నట్టింట తాండవమాడే ఓటీటీ వరకూ అన్నీ మన దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేసేవే. మరోవైపు లక్ష్యాల తీరు కూడా మారిపోయింది. ఒక ప్రభుత్వ ఉద్యోగమో, ఓ సొంత ఇల్లో మాత్రమే ఇప్పటి గురికి సరిపోవడం లేదు. ఖండాలు దాటి వెళ్లాలి, గజాల కొలతల్ని మించిన భవనాలు కొనాలి, అంతులేని ఎత్తులకు ఎదగాలి. అందుకోసం మరింతగా ప్రయత్నించాలి. కాలాన్నీ, డబ్బునూ, ప్రతిభనూ మరింత జాగ్రత్తగా వినియోగించుకోవాలి. ఆ నేపథ్యంలో మరికొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కెరీరే కాదు జీవితమే పరిపూర్ణంగా మారుతుంది.

### మల్టి టాస్కింగ్- ఒకేసారి ఎక్కువ తప్పులు

ఉన్న సమయం తక్కువ. సాధించాల్సింది కొండంత. అందుకే అందరూ మల్టి టాస్కింగ్ మీద దృష్టి పెడుతున్నారు. కోడింగ్ చేస్తూనే ఆఫీస్ కాల్, ప్రాజెక్ట్ గురించి సమాచారం వెతుకుతూనే మెయిల్, వంట చేసుకుంటూనే జూమ్ మీటింగ్. ప్రతీ రంగంలోనూ ఈ మల్టి టాస్కింగ్ కనిపిస్తున్నది. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ పరిశోధన మల్టి టాస్కింగ్ మరింత ఒత్తిడికి దారి తీస్తుందని తేల్చింది. మల్టి టాస్కింగ్ చేస్తున్నప్పుడు అభ్యర్థుల హృదయ స్పందన పెరిగిపోవడాన్ని పరిశోధకులు గమనించారు. అంతేకాదు! ఏకాగ్రతతో చేయాల్సిన పనిని మరో పనితో జోడించినప్పుడు ఏ సమాచారం విలువైంది, ఏ విషయంలో చర్యలు తీసుకోవాలి లాంటి కీలకమైన అంశాలలో పొరపాట్లు చేస్తామట. మన స్వల్పకాలిక జ్ఞాపక శక్తి (%వాప్త్రశీతీ్ వతీఎ ఎవఎశీతీఎ%) మీద తీవ్రమైన ప్రభావం చూపడమే ఇందుకు కారణం. ఉదాహరణకు ఆఫీస్ కాల్ వింటూ పనిచేసుకుంటున్నామని మనం అనుకుంటాం. కానీ, ఆ కాల్‌లో అతిముఖ్యమైన విషయం మన చేజారిపోయి, అల్పమైన సందర్భమేమో గుర్తుండిపోతుంది. ఇదే విశ్వవిద్యాలయంలో జరిగిన మరో పరిశోధన, మల్టి టాస్కింగ్ వల్ల పొరపాట్లు కూడా ఎక్కువ అవుతాయని తేల్చింది. ఇలాంటి ఎన్నో కారణాలు వల్ల%ౌా% మల్టి టాస్కింగ్ చేసేటప్పుడు మన ఉత్పాదకత కనీసం 20 శాతం తగ్గిపోతుందని ఓ అంచనా. దురదృష్టం ఏమిటంటే%ౌా% ఈ ప్రక్రియను సమర్థతకు ప్రతీకగా భావించడం. ఆ దృక్పథం సైతం ప్రతికూలమైన ఫలితాలను ఇస్తుందని చెబుతున్నారు.

### నూటికి నూరు శాతం!

ఏం చేసినా పరిపూర్ణంగా (%జూవతీటవషీ%) చేయాలని చాలామందికి ఉంటుంది. వినడానికి బాగానే ఉంటుంది. అది ఓ గొప్ప లక్షణంగానూ అనిపిస్తుంది. ఇందులో నిజానిజాలు తెలుసుకోవాలని అనుకున్నారు హార్వర్డ్ బిజినెస్ స్కూల్ పరిశోధకులు. దీనికోసం ఉద్యోగాలకు సంబంధించిన ఓ 95 పరిశోధనల సారాన్ని గమనించారు. వీటన్నిటిలో వ్యక్తమైన అభిప్రాయం ఒక్కటే! ప్రతిదీ పరిపూర్ణంగా చేయాలనుకునే తత్వం, ఉద్యోగానికీ విజయాలకూ అడ్డంకిగా నిలుస్తున్నది. పైకి చూసేందుకు పరిపూర్ణవాదులు అవసరానికి మించి శ్రద్ధ కనబరుస్తున్నట్టుగా, ఎక్కువగా గంటలు పనిచేస్తున్నట్టుగా కనిపిస్తుంది. కానీ, దీర్ఘకాలంలో అది ఒత్తిడి, కుంగుబాటు లాంటి పరిస్థితులకు దారితీస్తున్నది. పని ఒక వ్యసనంగా మారిపోవడం, దానివల్ల ఒంటరితనం, అనుకున్నది నూరు శాతం సాధించలేనప్పుడు నిరాశ%ౌా% లాంటి సవాలక్ష సమస్యలు కనిపించాయి. అన్ని విషయాల్లోనూ పరిపూర్ణంగా ఉండాలనుకునే తత్వం ఓ వ్యక్తి చుట్టూ కనిపించని గోడను కట్టేస్తుంది. తినే ఆహారం దగ్గర నుంచీ తన చుట్టూ ఉన్న బంధాల వరకూ ప్రతిదీ పర్‌ఫెక్ట్‌గా ఉండాలనుకునే ప్రయత్నం నిరంతరం యుద్ధానికి దారితీస్తుంది. మరి దీన్ని నియంత్రించడం ఎలా? తేలికే! ఎక్కడ ఆగాలో స్పష్టత ఏర్పరుచుకోవడం, తప్పులు సహజమని మనకు మనం ఒప్పుకోవడం, సమస్యను ఎవరో ఒకరితో పంచుకోవడం%ౌా% ఇవేవీ కుదరకపోతే థెరపిస్టును కలవడం తప్పకుండా ఫలితాన్ని ఇస్తాయి.

### తెర చాటున

ఏదో ఊసుపోక పని మధ్యలో మొబైల్ చూస్తాం. ఓసారి అలా స్క్రీన్ కదుపుతామా%ౌా% ప్రతి 30 సెకన్లకీ ఓ కొత్త వీడియో కనిపిస్తుంది. ఏదో ఓ వైరల్ వార్త పలకరిస్తుంది. చూస్తుండగానే 30 సెకన్లు కాస్తా 30 నిమిషాలుగా మారిపోతాయి. ఉపశమనం రాదు సరికదా%ౌా% అలసట కూడా తీరదు. 77 శాతం మంది ఉద్యోగులు పని సమయంలో సోషల్ మీడియాలో మునిగిపోతున్నారని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. హార్వర్డ్ బిజినెస్ రివ్యూ ఓ ఆరున్నర వేల మంది ఉద్యోగుల మీద సోషల్ మీడియా ప్రభావాన్ని అంచనా వేసింది. 'ఊరికే ఓ వీడియో చూడండి. ఆ తర్వాత పని చేస్తారా లేకపోతే అలాంటి వీడియోనే చూస్తారా!' అనే సందర్భాన్ని సృష్టించినప్పుడు వరుస వీడియోలకే ఓటు పడటాన్ని గమనించింది. మన దేశానికే చెందిన %చీ×వీనాాచీూ% సంస్థ చేసిన మరో పరిశోధనలో%ౌా% ఒకసారి సోషల్ మీడియాలో తలదూర్చి తీస్తే, మళ్లీ పని మీద పూర్తి ఏకాగ్రత కలగడానికి ఏకంగా 23 నిమిషాలు పడుతుందని తేలింది. సోషల్ మీడియా వల్ల పనితీరే కాదు%ౌా% మానసిక, శారీరక సమస్యలు కూడా వస్తాయన్న విషయం తెలిసిందే. ఆ నష్టాల జాబితా మొదలుపెడితే ఇక అంతే ఉండదు. అందుకే సోషల్ మీడియా వ్యసనం మనకు కూడా ఉందేమో అని సరిచూసుకోవాలి. చూడకుండా ఉండలేకపోవడం, నియంత్రణ లేకపోవడం, తగ్గించే ప్రయత్నం చేస్తే చిరాకు, ఎక్కువ సమయం గడపడం లేదంటూ అబద్ధాలు చెప్పాల్సి రావడం లాంటివన్నీ ఆ వ్యసనానికి లక్షణాలే. నోటిఫికేషన్స్ తీసేయడం, కొన్ని యాప్స్ డిలిట్ చేయడం, ఆఫీసులో సాధారణ ఫోన్ వాడటం%ౌా% లాంటి ఎన్నో చర్యల ద్వారా ఈ వ్యసనం మీద నియంత్రణ సాధించవచ్చు.

### ముక్కలుగా వ్యక్తిత్వం!

మనస్తత్వశాస్త్రంలో ఫ్రాగ్మెంటేషన్ అనే మాట ఉంది. నిర్ణయాలు తీసుకోలేకపోవడం, ఉద్వేగాలలో చిక్కుకోవడం. అయితే ఉద్రేకంగా లేదా నిస్తత్తువగా ఉండటం, మనసుకు నచ్చింది చేయాలని ఉన్నా తీవ్రమైన విముఖత, శరీరం మీద కూడా అభిమానం లేకపోవడం, ఎవరితోనూ సన్నిహితంగా ఉండలేకపోవడం, జీవితం పట్ల విరక్తి%ౌా% ఇలాంటి లక్షణాలు ఉండే స్వభావమిది. చిన్నతనంలో నిర్లక్ష్యం, హింస, కష్టాలు ఎదుర్కొన్నవారిలో ఈ తీరు ఎక్కువగా కనిపిస్తుంది. నిజానికి ఇది ఓ సమస్య అని కూడా ఎవరూ గుర్తించకపోవడమే అసలైన సవాలు. దాన్ని గుర్తించి అధిగమించే ప్రయత్నం చేసినప్పుడు తప్పకుండా సత్ఫలితాలు ఇస్తుంది. తన సమస్యను దగ్గరి వారితో పంచుకోవడం, అనుబంధాలను పెంచుకునే ప్రయత్నం చేయడం, ఏకాగ్రత పెరిగే అలవాట్లు చేసుకోవడం, ప్రకృతి మధ్య గడపడం, తనలో ఉన్న వైరుధ్యాలను అవసరమైతే నోట్ చేసుకుని విశ్లేషించుకోవడం%ౌా% లాంటి సవాలక్ష సూచనల ద్వారా దీన్ని సరిదిద్దుకోవచ్చు. ఇవేవీ పనిచేయకుంటే థెరపిస్టుల దగ్గరకు వెళ్లినా చాలా ఉపయోగం ఉంటుంది.

### వాయిదా!

చాలామంది అద్భుతంగా పనిచేస్తారు. ప్రతిభతో మెప్పిస్తారు. కానీ, గడువు పెడితే మాత్రం గడగడలాడిపోతారు. ఈ పని చేసి తీరాలి, ఇది నిబంధన ప్రకారం సాగాలి అన్న మాటలు వినిపించగానే వాటిని వాయిదా వేయడం మొదలుపెడతారు. చూసేవాళ్లకు అది బద్ధకంగా కనిపిస్తుంది. నిజానికి వాయిదా వేయడం అనేది జ్వరంలాగా ఓ లక్షణం మాత్రమే. వ్యక్తిత్వంలో ఉన్న భయాలకు అది చిహ్నం. వాటిని గుర్తించనంత వరకూ వైఫల్యాలను కప్పిపుచ్చుకోక తప్పదు. ఫలితం అప్పటికప్పుడు కనిపించాలనే అసహనం (%ూతీవంవత్ దీఖుం%), పెంపకంతోపాటు పెరిగిన ఆత్మన్యూనత, తేలికైన ఎంపికనే కోరుకునే తీరు (%జూశ్రీఖుంబతీవ జూతీఅఎఛఅజూశ్రీవ%), కుంగుబాటు, విజయం సాధిస్తానో లేదో అనే ఒత్తిడి (%జూవతీటశీతీఖుఅఎవ ఖఅఇఅవ్ఎౌ% లాంటి ఎన్నో కారణాలు ఇందుకు దారితీస్తాయి. వాయిదా వేయడానికి ఎప్పుడైతే కారణాలు వెతుక్కుంటున్నామో, వాయిదా వేస్తున్నామనే మాటను పడుతున్నామో%ౌా% అప్పుడే మనలో సమస్య ఉందని గుర్తించి తీరాలి. అనుకున్న పనిని వెంటనే చేసెయ్యడం, సమయ పాలన (టైం మేనేజ్‌మెంట్)కు సంబంధించిన %ూబాజుజ% లాంటి చిట్కాలను పాటించడం, భయం మూలాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లాంటి చర్యలతో దీన్ని సరిదిద్దుకోవచ్చు.

### జీవితం మరీ అంత చిన్నది కాదు!

ఆయన ఒక్కసారి కూడా సెలవు పెట్టలేదు, తన పనేదో తనది, క్రమశిక్షణకు మారుపేరు. ఇలాంటి మాటలు పొగడ్తలుగా బాగుంటాయి. కానీ, సంస్థకు నష్టం వచ్చినప్పుడు? అందుకే జీవితం అంటే ఆఫీసు కుర్చీనో, ఉద్యోగమో మాత్రమే కాదు. ఓసారి తలెత్తి చుట్టూ ఏం జరుగుతున్నదో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఆఫీసులో ఎలాంటి మార్పులు వస్తున్నాయి, మార్కెట్లో ఎలాంటి నైపుణ్యాలకు విలువ పెరుగుతున్నది అన్న విషయం మీద ఎరుక ఉండాలి. ఇంట్లో పిల్లలు ఏం చేస్తున్నారు, వాళ్ల భవిష్యత్ అవసరాలు ఎలా ఉండబోతున్నాయి అనే ఆలోచనా ఉండాలి. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అంటే ఇంట్లో మొబైల్ చూసుకుంటూనో, నిద్రపోతూనో కాదు%ౌా% కలిసి కాలం గడపడం అని గుర్తించాలి. ఒక్కమాటలో చెప్పాలంటే మంచి పెయింటింగ్%ౌా% ఏదో ఒక చుక్కతోనో గీతతోనో పూర్తయ్యేది కాదు. జీవితం ఓ అందమైన దృశ్యంలా ఉండాలంటే ఇల్లు, ఆఫీసు, చెట్లు, కొండలూ%ౌా% అన్నీ ఉండాల్సిందే!

### ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నాం!

అసలే కదలని మెదలని సెడెంటరీ లైఫ్ ట్కస్టైల్. దానికి తోడు పోషకాలు లేని ఆహారం. ఆపై ఉద్యోగంలో ఒత్తిడి. ఆరంకెల జీతాన్ని, కారు మోడళ్లనీ గమనించుకుంటే సరిపోదు. నడివయసుకు చేరుకోక ముందే అకస్మాత్తుగా మాయం అవుతున్న నేస్తాలు చేస్తున్న హెచ్చరిక ఇదే! అందుకే కెరీర్‌లో ఎదుగుతూనే ఆరోగ్యాన్ని సంరక్షించుకునేందుకు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చేసిన %ాఅటవం ాఅఎజూశ్రీవ% 7 అనే సూచనను చాలామంది పాటిస్తున్నారు. వేలమంది ఆరోగ్యశైలిని వారిలోని కోట్లాది జన్యువులనూ పరిశీలించిన తర్వాత రూపొందించిన నివేదిక ఇది. ధూమపానం చేయకపోవడంబీ బరువును నియంత్రణలో ఉంచుకోవడంబీ కనీస వ్యాయామంబీ పౌష్టికాహారంబీ కొలెస్ట్రాల్, రక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం%ౌా% ఈ ఏడు సూత్రాల మీద పట్టు సాధిస్తే%ౌా% నిండైన జీవితం మన సొంతం అవుతుందనీ, పరిపూర్ణ ఆయుష్షు సాధ్యమవుతుందని గణాంకాలతో సహా నిరూపిస్తున్నది నివేదిక. ఇవే కాదు రిస్క్ తీసుకునేందుకు భయపడటం, దక్కినవాటి పట్ల కృతజ్ఞతగా లేకపోవడం, ఎవరి జీవితం వారిదే అనుకుంటూ ఇతరులకు సాయం చేసేందుకు వెనకాడటం%ౌా% లాంటి ఎన్నో విషయాలు చాలామందిని తమ ప్రతిభకు తగిన స్థాయిలో ఎదగనీయకుండా చేస్తున్నాయి. ఇలాంటి చిన్నచిన్న అడ్డంకులను దాటుకుంటే ప్రతీ జీవితమూ అద్భుతంగా మారిపోతుందనడంలో అనుమానం లేదు. కావాలంటే ఓసారి పాటించి చూడండి.

### లక్ష్యం ముఖ్యం

జాగ్రత్త ముఖ్యమే. లక్ష్యాన్ని నిర్ణయించుకునేటప్పుడూ, ప్రణాళికలు రూపొందించుకునేటప్పుడూ%ౌా% దారిలో ఉండే సమస్యలను దృష్టిలో ఉంచుకోవడమూ అవసరమే. అలాగని నిరంతరం అడ్డంకుల మీదే మనసును సారిస్తే%ౌా% తెలియకుండానే దాని వైపు ప్రవర్తిస్తాం. రోడ్డు మీద ప్రయాణించేవారికి ఇది అనుభవమే. దారి పక్కనే ఉన్న దిమ్మెను తప్పించాలి అని మనసులో నిశ్చయించుకుని%ౌా% నేరుగా వెళ్లి దాన్నే గుద్దుకుంటారు. అందుకే పైలట్లకు శిక్షణలో ఓ ముఖ్యమైన సూచన చేస్తూ ఉంటారు. %ఖీశీఛబం శీఅ్ ష్ట్రవ జూఖ్ష్టా చీశీ శీఅ్ ష్ట్రవ శీఎఖుఎశ్రీవం% అని. రన్‌వే మీదకు దిగేటప్పుడు, వేల అడుగుల ఎత్తున ఎగిరేటప్పుడు దారి మీద కాకుండా పక్కన ఉన్న ప్రమాదాల మీద దృష్టి పెడితే ఏకాగ్రతే కాదు, పట్టు కూడా తప్పుతుంది. అర్జునుడు పక్షి కన్నుకే గురిపెట్టిన కథ ఇందుకే చెప్పుకునేది!

### రాజకీయానికి బలయ్యేది మనమే!

ఓ కొత్త ఉద్యోగంలో చేరాం. మిగతావాళ్లకంటే భిన్నమని ఎలా నిరూపించుకోవాలి? జీతంలో, పదోన్నతిలో పై మెట్టుకు ఎలా చేరాలి? ఇంతవరకూ ప్రశ్నలు సబబుగానే ఉంటాయి. కానీ, అంతకు మించితేనే సమస్య. సృజన చూపిస్తే, శ్రమిస్తే%ౌా% మన సత్తా ఎలాగూ తెలుస్తుంది. ఒకరి మెప్పు కోసమో, మరొకరిని తక్కువ చూపించడానికో ప్రయత్నిస్తే మాత్రం దీర్ఘకాలంలో పతనం తప్పదు. సాటి ఉద్యోగి తప్పు చేయాలని ఎదురుచూస్తూ%ౌా% చేస్తే దాన్ని ప్రచారం చేస్తూ సంతోషించడం, గ్రూపులుగా విడిపోవడం, నైపుణ్యాన్ని ఇతరులతో పంచుకోకపోవడం, ఇతరుల గురించి చెడుగా మాటలు, పై అధికారిని పొగడ్తలతో ప్రసన్నం చేసుకోవడం%ౌా% లాంటివన్నీ ఆఫీసు రాజకీయాల కిందకే వస్తాయి. ఆఫీసులో ఇలాంటి వాతావరణం ఉంటే స్పష్టంగా తెలిసిపోతుంది. మనం కూడా అందులో భాగస్వాములు కావాలా వద్దా అనే జంజాటమూ మొదలవుతుంది. చాలామంది ఏదన్నా సంస్థలో కొన్నేళ్లకు మించి పనిచేయకపోవడానికి కారణం ఆఫీసు రాజకీయాలే! వాటిలో మునిగిపోయి, అవమాన భారంతో సంస్థ నుంచి బయటికి వచ్చి%ౌా% రాజకీయాలకు బలైపోయానని చెప్పుకోవడం బాధాకరమే. కానీ, వీటిని తప్పించుకోవడం తేలికే అన్నది కార్పొరేట్ పండితుల మాట. ఇందుకోసం చాలా సూచనలే వినిపిస్తాయి కానీ అందులో ముఖ్యమైన కొన్ని అంశాలు మాత్రం తప్పకుండా గుర్తుంచుకోవాలి. విలువల పట్ల కచ్చితంగా ఉండేవారిని ఆఫీసు రాజకీయాల్లోకి దింపేందుకు ఎవరూ బలవంతపెట్టరు. మీ గురించో ఇతరుల గురించో వినిపించే ప్రతికూలమైన మాటలకు స్పందించే ముందు కాస్త ప్రశాంతంగా ఆలోచించండి. ఆఫీసు నిబంధనలను, లక్ష్యాలను క్రమం తప్పకుండా పాటించినంత కాలం ఏ రాజకీయాలూ మన జోలికి రావు. ఆఫీసుకు సంబంధించి మీ నోటి నుంచి వచ్చే ప్రతి మాటా%ౌా% మరొక చోటికి చేరుతుందని గుర్తుపెట్టుకోండి. ఇతరులకు సాయం చేసేందుకు, అనుమానాలు తీర్చేందుకు సిద్ధంగా ఉండండి. అది మీ గౌరవాన్ని పెంచుతుంది. ఫలితాలు ఎప్పటికైనా బయటపడతాయి. మాటల కంటే ఎక్కువ శబ్దం చేస్తాయి. అందుకని మీ పనినే మాట్లాడనివ్వండి.

పనికి సంబంధించి ఏం చేశాం, అది ఏ దశలో ఉంది, ఎలాంటి ఫలితాలు వచ్చాయి లాంటి విషయాలన్నీ నోట్ చేసి ఉంచుకోండి. చిన్నచిన్న తప్పులే! ఆదిలో నిష్ఠూరమే మేలు: సరే అని ఒప్పుకోవడం తేలిక%ౌా% ఆ తర్వాత తప్పుకోవడం అసాధ్యంగా మారిపోవచ్చు. పై అధికారి పెట్టే బాధ్యత కావచ్చు, కొలీగ్ అడిగే సాయం కావచ్చు, వచ్చిన పనిలో నాణ్యత కావచ్చు%ౌా% తలాడించే ముందు ఒక్క క్షణం ఓపిక పడితే, ఆ పని చేయడంలో సాధకబాధకాలను ముందే నివృత్తి చేసుకుంటే పని సజావుగా సాగిపోతుంది. లేకపోతే తిట్టుకుంటూ పని చేయడం అటుంచితే%ౌా% వాయిదాలు వేయడం, మాటామాటా పెరగడం లాంటి సమస్యలు ఎదురవుతాయి.

**వైఫల్యాల బరువు మనదే:** తీవ్రతను బట్టి ప్రతి వైఫల్యమూ ఎంతో కొంత ప్రభావం చూపిస్తుంది. ఆ విస్ఫోటనంలో అసహనం బయటపడటం సహజం. దాంతో ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడమో, తప్పు నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడమో జరుగుతుంటుంది. గెలుపోటములలో ఒక భాగంగా వైఫల్యాన్ని అంగీకరించినప్పుడు, పరిస్థితులను అంచనా వేసేందుకు గొప్ప అవకాశంగా భావించినప్పుడు%ౌా% అసహనం ఉండదు.

**మనసా రిలాక్స్:** నిరూపించుకోవాలంటే కష్టపడి తీరాల్సిందే. శక్తియుక్తులను పూర్తిగా వినియోగించాల్సిందే! కానీ, అటు శరీరమూ, ఇటు మనసూ ఒత్తిడిలోకి జారకుండా, నీరసించి పోకుండా గమనించుకుంటూ ఉండాలి. పనికీ పనికీ మధ్యలో విశ్రాంతి తీసుకోవడం, పనిగంటల విషయంలో పరిమితి గమనించుకోవడం, కుటుంబంతో కాసేపు సమయం గడపడం, వ్యాయామానికీ తగినంత ప్రాధాన్యం ఇవ్వడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

**సలహాలు వినండి:** పని అన్నాక రకరకాల సలహాలు వినిపిస్తాయి. వినడంలో తప్పు లేదు. వాటి గురించి కాసేపు విశ్లేషించడం వల్ల సమయం వృథా కాదు. మెదడుకి మూతపెట్టేసి, సలహా వినిపిస్తే చిరాకుపడిపోతే%ౌా% కొన్నిసార్లు విలువైన సూచనలు చెవి పక్క నుంచి జారిపోవచ్చు. సలహాలు వినేందుకు సానుకూలంగా లేకపోతే అనుభవజ్ఞులు దూరమైపోవచ్చు.

**సాయం కోసం సిగ్గు వద్దు:** అందరికీ ప్రతి విషయంలోనూ అన్నీ తెలియాలని లేదు. సకలశాస్త్ర పారంగతుడు ఈతలో ప్రావీణ్యుడు కాకపోవచ్చు. కానీ, చాలామంది ఇతరులను అడిగేందుకు సిగ్గుపడతారు. చులకన అవుతామని వాపోతారు. సాంకేతికంగానే కాదు%ౌా% ఏదన్నా కష్టం వచ్చినప్పుడు కూడా దాన్ని ఇతరులతో పంచుకునేందుకు మొహమాటపడతారు. సలహా అయినా, ఓదార్పు అయినా నోరు తెరిచి అడిగినప్పుడు అంతరాలు కరిగిపోతాయి. పరిష్కారానికి ఎంపికలు పెరుగుతాయి.

# మీ గోడ బంగారం కానూ









ఇల్లు బాగుందా అని ఎవరన్నా అడిగితే బాగాలేకేం బంగారంలా ఉంది అంటుంటాం. బాగున్నదేన్నైనా బంగారంతో పోల్చడం మనకు అలవాటు. మరి ఆ సింగారాన్ని స్వీట్‌హోమ్‌కి జోడీ చేస్తే మరింత సొబగుగా ఉంటుంది అనుకున్నారేమో డిజైనర్లు వాల్ పేపర్లను పసిడి వర్ణాల్లో తీర్చిదిద్దుతున్నారు. ఇంటీరియర్ ఏదైనా ఇట్టే సెట్ అయిపోతూ వావ్ అనిపించే లుక్ తేవడం ఈ వన్నెకే సాధ్యం మరి! ఎండదీ వెన్నెలదీ బంగారు వన్నే ఓ మసక వేళ. మబ్బులదీ, కెరటాలదీ కూడా ఒకానొక సంధ్యన పసిడి ప్రియరాగమే. గుండెల్లో గుడి కట్టిన వాళ్ల మనసుకంటే బంగారం మరోటి కనిపించదు చాలాసార్లు. అలాంటి వాళ్లతో కలిసుండే ముచ్చటైన పొదరింట్లో బంగారం రంగారుతుంటే ఎంత అందంగా ఉంటుంది. తొలిమలి సంధ్యలన్నీ మనవే అనిపిస్తాయి! కంటికీ మనసుకూ 'సిరి'సంగా ఉంటుంది కదా?! అందుకే ఇంటీరియర్‌లో ఇప్పుడు స్వర్ణవర్ణపు సందడి పెరిగింది. గోల్డెన్ యాక్సెంట్ వాల్ పేపర్లు ఇంటీరియర్‌లో నయా ట్రెండ్ అయ్యాయి.

### రిచ్ రిచ్

బంగారమే కాదు బంగారపు రంగు కూడా రిచ్ లుక్‌ని ఇస్తుంది. హొటల్, రెస్టారెంట్లలోనూ ఆంబియన్స్ రిచ్‌గా కనిపించిందంటే అక్కడ పసిడి ఛాయలున్నట్టే. ఇక, ఇంటి విషయంలోనూ ఈ సూత్రం వర్తిస్తుంది. మనం ఏదైనా గదికి రిచ్‌లుక్ తీసుకురావాలనుకుంటే ఆ గది ఇంటీరియర్ అక్కడి వస్తువుల్లో బంగారు రంగు జొప్పిస్తే సరి! వాల్‌పేపర్లు ఇందుకు సరైన ఎంపిక. గోల్డెన్ షేడ్‌లో మెరిసే రకరకాల ఆకులు, తీగలు, చెట్ల ఆకృతులు ఉన్న చోటికి కొత్త ఆకర్షణను తీసుకొస్తాయి. రస్టిక్‌లుక్ కోసం వాడే ఇటుకలు, రాళ్లలాంటి వాల్ పేపర్లనూ బంగారు వన్నెల్లో రూపొందిస్తున్నారు. చమ్కీలా మెరిసే గోల్డెన్ కలర్ వాల్ పేపర్లతో పాటు, సాదా పసిడి రంగు మీద చిన్నచిన్న డిజైన్లు వచ్చేవీ ఉంటున్నాయి. ఇవి కాక, పున్నమి నాటి పసిడి వెన్నెల కాంతులను ఆవిష్కరించేవీ ఈ రకంలో దొరుకుతున్నాయి. హాలు, బెడ్‌రూం, లివింగ్ రూం ఇలా మనకు నచ్చిన చోట వీటిని అతికించుకోవచ్చు. పసిడి వన్నెలు చిమ్మే వీటిని చూసిన ఎవరైనా మీ గోడ బంగారం కానూ అనాల్సిందే ఇక!

# పౌరుల గోప్యతకు ముప్పు!

**కొత్త సైబర్ సెక్యూరిటీ నిబంధనలపై అభ్యంతరాలు**

**యూజర్ల డాటాపై ప్రభుత్వానికి అధికారాలు**

**రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకం: న్యాయ నిపుణులు**




కేంద్ర ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ల విభాగం(డీఓటీ) తీసుకురానున్న నూతన సైబర్ భద్రత నిబంధనల పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిబంధనలు వినియోగదారుల డాటాపై ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో అధికారాలు కల్పిస్తున్నాయని, వ్యక్తిగత గోప్యతకు ఇది భంగకరమని, రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకమని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సైబర్ భద్రతను పటిష్ఠం చేసేందుకు రూపొందించిన సైబర్ సెక్యూరిటీ రూల్స్ ముసాయిదాను ఆగస్టు 28న డీఓటీ ప్రకటించింది. 30 రోజుల గడువు ఇచ్చి అభిప్రాయాలు సేకరించింది. టెలికం సంస్థలు, న్యాయ నిపుణులు ఈ నిబంధనలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది. సైబర్ భద్రత కోసం ప్రభుత్వం టెలికం సంస్థల నుంచి వినియోగదారుల సమాచారాన్ని సేకరించేలా కొత్త నిబంధనలు అధికారం కల్పిస్తున్నాయి. ఇప్పుడు జాతీయ భద్రతకు సంబంధించిన విషయాల్లో మాత్రమే ఇలా డాటాను పొందేందుకు ప్రభుత్వానికి చట్టాలు వీలు కల్పిస్తున్నాయని ఇండస్‌లా సంస్థ భాగస్వామి శ్రేయ సూరి చెప్పారు. కొత్త నిబంధనలు మాత్రం వ్యక్తిగత డాటాను పూర్తిస్థాయిలో పొందే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తున్నాయని, ఇది డిజిటల్ పర్సనల్ డాటా ప్రొటెక్షన్ యాక్ట్(డీపీడీపీ చట్టం)తో పాటు రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకమని ఆమె అభిప్రాయపడ్డారు.

# సింగరేణి రికార్డు లాభాలు



సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకెళుతున్నది. అద్భుతమైన ప్రదర్శనను కనబరుస్తూ ఈ ఏడాది మొదటి అర్ధభాగంలోనే అధనంగా వెయ్యికోట్లకు పైగా లాభాలు గడించినట్టు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం తెలిపారు. ఏప్రిల్ నుంచి అక్టోబర్ మధ్యకాలానికిగాను పన్ను చెల్లింపులకు ముందు రూ. 4 వేల కోట్ల స్థూల లాభాన్ని ఆర్జించినట్టు పేర్కొన్నారు. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.2,932 కోట్లతో పోలిస్తే 36 శాతం అధికమని చెప్పారు. అలాగే గడిచిన ఆరు నెలల్లో బొగ్గు అమ్మకాల ద్వారా రూ.17,152 కోట్లు, విద్యుత్తు విక్రయాల ద్వారా రూ.2,286 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

## నిన్నటి వరకు ఆ కంపెనీలో నెల జీతగాళ్లు- నేటి నుంచి కోటీశ్వరులు- ఎలా అంటే?



దలాల్ స్ట్రీట్?లో స్విగ్గీ గ్రాండ్ ఎంట్రీ - ఏకంగా 500 మందిని కోటీశ్వరులను చేసిన ప్రముఖ ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ సంస్థ స్విగ్గీ దలాల్ స్ట్రీట్?లో గ్రాండ్?గా ఎంట్రీ ఇచ్చింది. అంతేకాదు దాదాపు 500 మంది స్విగ్గీ ఉద్యోగులను ఏకంగా కోటీశ్వరులను చేసింది. ఇలా కరోడ్ పతి అయిన వారిలో ప్రస్తుతం స్విగ్గీలో పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు, మాజీలు కూడా ఉన్నారు. స్విగ్గీ తమ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా 'ఎంప్లాయీస్? స్టాక్ ఆప్షన్ ప్లాన్?' తీసుకువచ్చింది. దీని మొత్తం విలువ రూ.9,000 కోట్లుగా ఉంది. దీనిలో స్విగ్గీలో పనిచేస్తున్న దాదాపు 5000 మంది సిబ్బందికి వాటాలు ఉన్నాయి. స్విగ్గీ ఐపీఓ ఇష్యూ ధర రూ.371 - రూ.390గా ఉంది. కానీ బుధవారం ఎన్?ఎస్?ఈలో స్విగ్గీ షేర్లు ఇష్యూ ధర రూ.390 కంటే, దాదాపు 8 శాతం ప్రీమియంతో లిస్ట్ అయ్యాయి. అంటే సిగ్గీ షేర్లు మార్కెట్లో రూ.420 వద్ద లిస్ట్ అయ్యాయి. అలాగే బీఎస్?ఈలో స్విగ్గీ ఇష్యూ ధర కంటే 5.64 శాతం ఎగబాకి రూ.412 వద్ద లిస్ట్ అయ్యింది. తరువాత ఆ లాభం 7.67 శాతం పెరిగి రూ.419.95కు చేరింది. దీనితో తమ ఉద్యోగుల షేర్లు విలువ అమాంతం పెరిగింది. దీనితో దాదాపు 500 మంది ఉద్యోగుల దగ్గర ఉన్న షేర్ల విలువ రూ.2 కోట్ల వరకు పెరిగింది. అంతేకాదు ఈ బంపర్ లిస్టింగ్? ద్వారా 5000 మంది స్విగ్గీ ఉద్యోగుల వద్ద షేర్ల విలువ ఏకంగా రూ.9,000 కోట్లకు పెరిగింది.

### ఐపీఓ డీటైల్స్ ఇవే!


స్విగ్గీ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 8న ముగిసింది. షేర్ ధరల శ్రేణిని రూ.371-390గా కంపెనీ నిర్ణయించింది. ఇందులో తాజా షేర్ల జారీ ద్వారా రూ.4,499 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.6,828 కోట్లు సమీకరించింది. వాస్తవానికి రూ.11,327 కోట్ల విలువైన ఈ ఐపీఓ మొత్తం 3.599 రెట్ల వరకు సబ్‌స్క్రిప్షన్ పొందింది. 16 కోట్ల షేర్లకు గానూ 57.53 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 6.02 రెట్లు సబ్‌స్క్రైబ్ అవ్వగా, రిటైల్ ఇన్వెస్టర్లు 1.14 రెట్ల వరకు సబ్‌స్క్రైబ్? చేశారు. ఇక నాన్ ఇన్‌స్టిట్యూషనల్ కోటా 41 శాతం మాత్రమే సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. కాగా స్విగ్గీ ఇప్పటికే రూ.5,085 కోట్లను యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి సమీకరించింది. స్విగ్గీ ఈ ఇష్యూ ద్వారా వచ్చిన ఆదాయాన్ని టెక్నాలజీ, క్లౌడ్? ఇన్?ఫ్రాస్ట్రక్చర్?లో పెట్టుబడులకు, బ్రాండ్ మార్కెటింగ్?, బిజినెస్ ప్రమోషన్ సహా రుణ చెల్లింపులకు ఉపయోగించనుంది.

## హెూండా థర్డ్ జనరేషన్ అమేజ్?లో అదిరిపోయే ఫీచర్స్! తెలిస్తే షాకవ్వాల్సిందే! లాంఛ్ ఎప్పుడంటే?



భారత్ మార్కెట్లోకి హెూండా అమేజ్? థర్డ్ జనరేషన్! ఫీచర్స్, స్పెసిఫికేషన్స్ ఇవే! ప్రముఖ కార్ల తయారీ సంస్థ హెూండా భారత్ మార్కెట్లోకి థర్డ్ జనరేషన్ అమేజ్ కారును లాంఛ్? చేసేందుకు ఇప్పటికే ముహూర్తం ఖరారు చేసింది. థాయిలాండ్?లోని హెూండా ఆర్ అండ్ డీ ఆసియా పసిఫిక్ సెంటర్‌లో డిజైన్ చేసిన 2024 అమేజ్ కారును డిసెంబర్ 4న మార్కెట్?లోకి విడుదల చేయనుంది. అయితే కొత్త జెనరేషన్? కారులో హెూండా పలుమార్పులు చేసినట్లు, ముఖ్యంగా అధునాతన ఫీచర్స్?ను పొందుపరిచినట్లు సమాచారం. అవేంటంటే? థర్డ్ జనరేషన్ హెూండా అమేజ్ మోడల్?లో ఎల్ఈడీ హెడ్ లైట్లతోపాటు రీ డిజైన్డ్ గ్రిల్?, జడ్-షేప్డ్ ఎల్ఈడీ టెయిల్ లైట్స్, న్యూ అల్లాయ్ వీల్స్, రీ డిజైన్డ్ డాష్ బోర్డ్, స్లీక్ ఎయిర్ వెంట్స్, న్యూ ఫ్రీ స్టాండింగ్ టచ్ స్క్రీన్? ఇన్ఫోటైన్?మెంట్ సిస్టమ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, వైర్ లెస్ ఛార్జర్, క్రూయిజ్ కంట్రోల్?తోపాటు సేఫ్టీ కోసం సిక్స్ ఎయిర్ బ్యాగ్స్ ఉంటాయని తెలుస్తోంది. హెూండా అమేజ్ కారు 1.2 లీటర్ల 4 సిలిండర్ ఎస్ఓహెచ్?సీ ఐ-వీటెక్ పెట్రోల్ ఇంజిన్ (90 పీఎస్ పవర్?, 110 ఎన్ఎం టార్క్)తో అందుబాటులోకి రాబోతుందని సమాచారం. ఈ కారులో 360-డిగ్రీ సరౌండ్ వ్యూ కెమెరా? ఉంటుందని తెలుస్తోంది. కారు క్యాబిన్ నలుపు, లేత గోధుమరంగు రంగులో, సీట్స్? ఇంటీరియర్ థీమ్‌కు అనుగుణంగా ఉంటాయని సమాచారం. పాత మోడల్ హెూండా అమేజ్ కారు ధర రూ.7.19 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి రూ.9.95 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ఉంది. న్యూ హెూండా అమేజ్ ధర బహుశా రూ.7.25 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.10.10 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు పలుకుతుందని అంచనా. హెూండా తన ఫస్ట్ జనరేషన్ అమేజ్ కారును 2013లో, సెకండ్ జనరేషన్?ను 2018లో మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇప్పుడు తీసుకొస్తున్న థర్డ్ జనరేషన్? అమేజ్? మోడల్? - మారుతి సుజుకి న్యూ డిజైర్, హ్యుందాయ్ ఆరా, టాటా టిగోర్ మోడల్ కార్లతో కచ్చితంగా పోటీ పడే అవకాశం ఉంది.

## కాస్త ఊరట! ఉల్లి ధరల మంటకు కేంద్రం బ్రేకులు!



మండుతున్న ఉల్లి ధరలు - తగ్గిన టమాటా రేట్లు - స్థిరంగా బంగాళాదుంప ధరలు దేశంలో ఉల్లి ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో, రేట్లను స్థిరీకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. బఫర్ స్టాక్స్? నుంచి రిటైల్ మార్కెట్లోకి ఉల్లిని వీలైనంత ఎక్కువగా సరఫరా చేయాలని నిర్ణయించినట్లు మంగళవారం తెలిపింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, దేశ రాజధాని నగరం దిల్లో ఉల్లిపాయల రిటైల్ ధర కిలో రూ.67 ఉండగా, అఖిల భారత సగటు రిటైల్ ధర కిలోకు రూ.58గా ఉంది. పండుగ సీజన్? కావడం, మండీలు మూసివేసి ఉండడం వల్ల గత 2,3 రోజులుగా మార్కెట్లోకి ఉల్లి సరఫరా బాగా తగ్గింది. దీనితో డిమాండ్ పెరిగి ఉల్లి ధరలు కూడా బాగా పెరిగాయి. అందుకే సామాన్య వినియోగదారులపై ఎలాంటి ప్రభావం పడకుండా చూసేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఈ ఉల్లి ధరలను స్థిరీకరించడానికి, బఫర్? స్టాక్స్? నుంచి రిటైల్ మార్కెట్లోకి ఉల్లి నిల్వలను భారీ మొత్తంలో సరఫరా చేయనున్నట్లు పేర్కొంది. రైలు, రోడ్డు రవాణా మార్గాల ద్వారా ఎన్?సీసీఎఫ్? ఈ ఉల్లి నిల్వలను దేశం నలుమూలలకు సరఫరా చేయనుంది. ఇక పంజాబ్?, హరిణాయా, చండీగఢ్?, హిమాచల్?, జమ్మూకశ్మీర్?, దిల్లీ మొదలైన ప్రాంతాల అవసరాలను తీర్చడానికి సోనిపట్?లోని కోల్డ్ స్టోరేజ్ నుంచి ఉల్లిపాయలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**బఫర్ స్టాక్?**

ఈ ఏడాది రబీ సీజన్?లో ప్రభుత్వం 4.7 లక్షల టన్నుల ఉల్లిపాయలను సేకరించి బఫర్ స్టాక్?గా ఉంచింది. సెప్టెంబర్? 5 నుంచి కిలో రూ.35కు చొప్పున రిటైల్ విక్రయాల కోసం పంపిణీ చేస్తోంది. ఇప్పటి వరకు బఫర్?లో ఉన్న 1.50 లక్షల టన్నుల ఉల్లిపాయనలు నాసిక్? సహా ఇతర ప్రాంతాలకు ట్రక్కుల ద్వారా పంపించారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం, ఈ ఏడాది ఖరీఫ్? సీజన్.

# డొనాల్డ్ ట్రంప్ విజయం గోల్డ్ మార్కెట్ పతనం!

### గోల్డ్‌కు ట్రంప్ గుబులు
### దేశీయ విపణిలో క్రమేణా క్షీణిస్తున్న ధరలు
### గత 10 రోజుల్లో తులం రూ.5,350 తగ్గుదల
#### అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపుతో మార్కెట్ రివర్స్‌గేర్



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం.. గోల్డ్ మార్కెట్ పతనానికి దారితీస్తున్నది. ఈ నెల 4న ట్రంప్ గెలిచినట్టు అధికారికంగా వెల్లడైన విషయం తెలిసిందే. అయితే అప్పట్నుంచి ఇప్పటిదాకా దేశీయ విపణిలో 10 గ్రాముల 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) బంగారం ధర రూ.5,350 (6.5 శాతం) పడిపోవడం గమనార్హం. డాలర్ ఇండెక్స్ (డీఎక్స్‌వై) అంతకంతకూ బలపడుతుండటం.. బులియన్ మార్కెట్‌ను బేరిష్ ట్రెండ్‌లోకి నెడుతున్నది. ప్రస్తుతం తులం రూ.77వేల దరిదాపుల్లో ఉన్నది. గత నెలాఖరున మునుపెన్నడూ లేనివిధంగా రూ.82,400 పలికిన సంగతి విదితమే. హైదరాబాద్‌లో తులం 22 క్యారెట్ రేటు రూ.70వేలకు పడిపోయింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివరిదాకా డౌన్‌ట్రెండ్ కొనసాగవచ్చున్న అంచనాలే వినిపిస్తున్నాయి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టాక, పాలసీ నిర్ణయాలు వచ్చేదాకా గోల్డ్ రేట్ కరెక్షన్ ఉంటుందంటున్నారు.

### ఎందుకింత ఒత్తిడి?

గత 10 రోజులుగా బంగారం ధరలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. బహిరంగ మార్కెట్‌తోపాటు కమోడిటీ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లోనూ ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. గతంలో అమెరికా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ట్రంప్ విధానాలను గమనిస్తే.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు చేపట్టారు. అమెరికాకు చైనా నుంచి వచ్చే వస్తూత్పత్తులపై అధిక సుంకాలు విధించడం, వీసా విధానాన్ని కఠినతరం చేయడం వంటివి వీటిలో ఉన్నాయి. మళ్లీ జనవరి నుంచి ఆయనే అధ్యక్షుడిగా రానుండటంతో అమెరికా ఎకానమీపై ముఖ్యంగా ఆ దేశ కరెన్సీ డాలర్‌కు ఎక్కడలేని డిమాండ్‌ను తెచ్చిపెడుతున్నది. దీంతో పెట్టుబడులన్నీ స్టాక్స్, బాండ్ల మార్కెట్ వైపు వెళ్లిపోతున్నాయి. ఫలితంగా పసిడికి ఆదరణ తగ్గి ధరల క్షీణత చోటుచేసుకుంటున్నది.

### ప్రభావితాంశాలివే..బిట్‌కాయిన్

బిట్‌కాయిన్‌పట్ల మదుపరులు చూపిస్తున్న అమితాసక్తి కూడా గోల్డ్ మార్కెట్ క్రాష్‌కు దారితీస్తున్నది. ఈ వర్చువల్ కరెన్సీకి అమెరికా మద్దతు ఉండబోతుందన్న అంచనాలే ఇందుకు కారణం. ఈ క్రమంలోనే తరలివస్తున్న పెట్టుబడులతో మళ్లీ ఆల్‌టైమ్ హైల్లో కి బిట్‌కాయిన్ విలువ వెళ్లింది. ప్రస్తుతం విలువ 89వేల డాలర్లపైనే పలుకుతున్నది.

### ఈక్విటీ మార్కెట్లు

స్టాక్ మార్కెట్లలో నష్టాలను, ఒడిదొడుకులను తట్టుకొనేందుకు ఇన్వెస్టర్లు ఎంచుకొనే సురక్షిత పెట్టుబడి మార్గమే బంగారం. అయితే ప్రస్తుతం మారిన ట్రెండ్‌తో ఇన్నాళ్లూ పెట్టిన పెట్టుబడులను గోల్డ్ మార్కెట్ నుంచి మదుపరులు వెనక్కి తీసుకుంటున్నారు. రిస్క్ ఎక్కువగా ఉన్నా ఈక్విటీల్లోనే ఇన్వెస్ట్ చేసేందుకు సిద్ధమైపోతున్నారు. ఈటీఎఫ్‌ల నుంచి తరలిపోతున్న నిధులే ఇందుకు నిదర్శనం.

### ఉద్రిక్తతలు తగ్గుతాయని..

యూరప్‌తోపాటు పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతాయన్న అంచనాలు కూడా పసిడి ధరల్ని కిందకు లాగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైతే రాజకీయ, భౌగోళిక పరిస్థితుల్లో మార్పు ఉంటుందన్న విశ్వాసం మెజారిటీ మదుపరుల్లో కనిపిస్తున్నది.

### డాలర్ ఇండెక్స్...

ట్రంప్ గెలుపుతో ప్రపంచ కరెన్సీగా పేరున్న అమెరికా డాలర్లకు భారీగా డిమాండ్ వచ్చిపడింది. ఈ క్రమంలోనే డాలర్ ఇండెక్స్ పరుగులు పెడుతున్నది. దేశీయ మార్కెట్ నుంచి గతకొద్ది రోజులుగా తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం అమెరికన్ మార్కెట్లలోకే చేరుతున్నాయి.

### గ్లోబల్ మార్కెట్‌లో..

అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పసిడి ధరలు నేలచూపుల్నే చూస్తున్నాయి. ఔన్సు గోల్డ్ విలువ రికార్డు స్థాయిల నుంచి దిగజారింది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో 2,557.40 డాలర్లు పలికింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గిస్తుండటం కూడా పుత్తడి మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నది.

# మీ హెూమ్ రెనోవేషన్? కోసం లోన్? కావాలా? ఇలా చేస్తే చాలు - తక్కువ వడ్డీతో రుణం గ్యారెంటీ



మీ పాత ఇంటిని రినోవేషన్ చేయించాలా? ఇందుకోసం బ్యాంక్? లోన్ కావాలా? ఈ సింపుల్ టిప్స్ మీ కోసమే! చాలా మంది తమ పాత ఇంటిని సరికొత్తగా తీర్చిదిద్దుకోవాలని అనుకుంటారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో అది అంత ఈజీ వ్యవహారం కాదు. హెూమ్ రెనోవేషన్?కు చాలా పెద్దమొత్తంలో డబ్బులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం హెూం రినోవేషన్ లోన్‌ను తీసుకుంటే బెటర్. ఈ లోన్‌ను తీసుకునేటప్పుడు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### ఇంటి విలువకు రెక్కలు

కొత్త ఇంటిని నిర్మించడానికి, పాత ఇంటికి రినోవేషన్ చేయించడానికి మధ్య చాలా తేడా ఉంది. కొత్త ఇల్లు కట్టడానికి ఎంత ఖర్చవుతుందో మనం ముందే అంచనా వేయొచ్చు. కానీ పాత ఇంటి పునరుద్ధరణ ఖర్చును ముందే అంచనా వేయలేం. పాత ఇంటి అసలు నిర్మాణం దెబ్బతినకుండా దాన్ని జాగ్రత్తగా పునరుద్ధరించాల్సి ఉంటుంది. రిస్క్ తీసుకొని మనం పాత ఇంటిని పునరుద్ధరిస్తే, కచ్చితంగా దాని మార్కెట్ విలువ పెరుగుతుంది. అందుకే హెూం రినోవేషన్ వల్ల ఆ ఇంటి యజమానులకు లాభమే తప్ప నష్టం కలగదు.

### మరమ్మతు ఖర్చులకు చెల్లు

ఇంటిని రినోవేషన్ చేయిస్తే యజమానికి ప్రతి సంవత్సరం చాలా మరమ్మతు ఖర్చులు మిగిలిపోతాయి. పాత ఇంటికి పదేపదే మరమ్మతులు చేయించాల్సి వస్తుంటే, తప్పకుండా హెూం రినోవేషన్‌కు మొగ్గుచూపడం బెటర్. రినోవేషన్ చేయించే క్రమంలో ఇంటిలో వాస్తుపరమైన మార్పులు చేసుకోవచ్చు. అదనంగా గదులు నిర్మించుకోవచ్చు. కొత్త అవసరాలకు అనుగుణంగా ఇంట్లో మార్పులు చేయొచ్చు. ఇవన్నీ కలిసి రినోవేషన్ తర్వాత ఇంటి విలువను పెంచుతాయి.

### వడ్డీరేటు, రీపేమెంట్

ఇంటి రినోవేషన్ లోన్‌ను బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకోవచ్చు. సాధారణ హెూం లోన్ వడ్డీ రేట్లే ఈ లోన్‌కు కూడా వర్తిస్తాయి. ఫ్లోటింగ్ వడ్డీరేటు లేదా నిర్దిష్ట కాల స్థిర వడ్డీరేటుల్లో ఏదైనా ఒకదాన్ని మనం ఎంపిక చేసుకోవాలి. ఇంటి ప్రస్తుత మార్కెట్ ధరపై ప్రతిపాదిత సీలింగ్‌కు లోబడి రినోవేషన్ వ్యయ అంచనాలో 100 శాతం దాకా లోన్ చేస్తారు. క్రెడిట్ స్కోరు బాగా ఉన్నవారికి వడ్డీరేటు తక్కువగా ఉంటుంది. మెటీరియల్స్, లేబర్ ఖర్చులు, కాంట్రాక్టర్ ఫీజుల వంటి రినోవేషన్ ఖర్చుల కోసం ఈ ఫండ్స్‌ను వాడాలి. ఈ లోన్ రీపేమెంట్ రూల్స్ సరళతరంగానే ఉంటాయి. హెూం రినోవేషన్ లోన్‌కు వ్యక్తిగతంగా లేదా ఉమ్మడిగా కూడా దరఖాస్తు చేయొచ్చు. లోన్ కాలవ్యవధి 15 సంవత్సరాల వరకు ఉంటుంది. రుణం తీసుకునే సమయంలో మీ వయసు, ఇంటి వయసు, మీ ఆదాయం మొదలైన వాటి ఆధారంగా రుణ కాలవ్యవధిని నిర్ణయిస్తారు.

### ఆర్థిక పరిస్థితిపై అంచనాకు వచ్చాకే

మీ ఆర్థిక పరిస్థితి, అవసరాలకు సరిపోయేలా ఉండే హెూం రినోవేషన్ లోన్‌ను ఎంచుకోవాలి. ప్రతినెలా ఎంతమేర ఈఎంఐ చెల్లించగలరు? అనే దానిపై మీకు స్పష్టమైన అంచనా ఉండాలి. హెూం రినోవేషన్ కోసం వాడే మెటీరియల్స్, పనివాళ్ల ఖర్చులకు ఎంత డబ్బులు అవసరం అవుతాయనే దానిపైనా ముందస్తు ఎస్టిమేషన్‌ను రూపొందించుకోవాలి. స్థానిక సంస్థల అనుమతులు, అత్యవసర ఖర్చులు వంటి అన్ని ఖర్చులను కలుపుకొని లెక్కలు వేసుకోవాలి. ఇవన్నీ చూసుకున్న తర్వాతే హెూం రినోవేషన్ లోన్ కోసం బ్యాంకుకు వెళితే బెటర్. తొందరపాటులో లోన్ తీసుకొని తర్వాత కట్టలేకపోతే ఇబ్బందుల్లో పడతారు. ఈ లోన్‌కు సంబంధించిన వడ్డీ కాంపోనెంట్‌పై సెక్షన్ 24 కింద సంవత్సరానికి రూ.30 వేల వరకు పన్ను ప్రయోజనం లభిస్తుంది.

### పర్సనల్ లోన్

ఇంటి రినోవేషన్ కోసం మనం బ్యాంకు నుంచి పర్సనల్ లోన్ తీసుకోవచ్చు. మంచి క్రెడిట్ స్కోరు ఉన్నవారికి ఈ లోన్‌ను పూచీకత్తు లేకుండానే ఇస్తారు. కొన్ని బ్యాంకులు రూ.25 లక్షల దాకా పర్సనల్ లోన్ ఇస్తాయి. హెూం రినోవేషన్ లోన్‌తో పోలిస్తే పర్సనల్ లోన్‌లో వడ్డీ రేటు ఎక్కువ. లోన్ రీపేమెంట్ కాల వ్యవధి ఐదేళ్లలోపు ఉంటుంది. ఎక్కువ విలువగల షేర్లు/మ్యూచువల్ ఫండ్లు కలిగి ఉన్నవారు వాటిపైనా లోన్ తీసుకోవచ్చు.

### టాప్-అప్ లోన్

ఇప్పటికే హెూం లోన్ ఉన్నవారు ఇంటి రినోవేషన్‌ను చేయదలిస్తే టాప్-అప్ లోన్ కోసం అప్లై చేయొచ్చు. టాప్-అప్ లోన్‌లో భాగంగా మీ ప్రస్తుత హెూం లోన్ అమౌంటుకు మించి అదనపు నిధులను తీసుకోవచ్చు.ఈ ఫండ్స్‌ను హెూం రినోవేషన్ సహా వివిధ పనుల కోసం వాడుకోవచ్చు. లోన్ అగ్రిమెంటుపై సంతకం చేసే ముందు నిబంధనలను పూర్తిగా చదువుకోవాలి. వడ్డీ రేట్లు, రీపేమెంట్ షెడ్యూల్, ముందస్తు చెల్లింపు జరిమానాలు, ఏవైనా అదనపు ఛార్జీల సమాచారాన్ని తెలుసుకోవాలి.

### ఈ డాక్యుమెంట్స్ తప్పనిసరి

హెూం రినోవేషన్ లోన్‌కు అప్లై చేయాలంటే కొన్ని డాక్యుమెంట్స్ తప్పనిసరి. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పత్రం, ఆదాయ రుజువు, ఆస్తి టైటిల్ డీడ్, గత ఆరు నెలల బ్యాంకు స్టేట్‌మెంట్, పునరుద్ధరణ పనికి సంబంధించిన ఇంజనీర్? అంచనాకు సంబంధించిన ప్రాథమిక డాక్యుమెంట్స్ సిద్ధం చేసుకోవాలి. ఇప్పటికే హెూం లోన్ తీసుకున్న వాళ్లకు ఈ డాక్యుమెంటేషన్ ప్రక్రియ చాలా ఈజీగా అయిపోతుంది. కొన్ని బ్యాంకులు పే స్లిప్ కూడా అడగవు. ఇంటి యజమాని ఇచ్చిన అంగీకార లేఖ సరిపోతుంది. స్వయం ఉపాధి పొందేవారు రుణాన్ని తిరిగి చెల్లించగలరని నిరూపించడానికి ఆదాయ రుజువులను చూపించాలి.

# వరుసగా ఐదో రోజు భారీ నష్టాలు సెన్సెక్స్? 984 పాయింట్స్ డౌన్?

23,600కు పడిపోయిన నిఫ్టీ భారీగా నష్టపోయిన ఆటో, బ్యాంకింగ్?, ఫైనాన్సింగ్ స్టాక్స్? దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో రోజు భారీ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు రావడం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు భారీగా తరలివెళ్తుండడమే ఇందుకు కారణం. వీటికి తోడు అక్టోబర్?లో వినియోగ ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6.21 శాతానికి పెరగడం కూడా మదుపరుల సెంటిమెంట్?ను దెబ్బతీసింది. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్? 984 పాయింట్లు నష్టపోయి 77,690 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ నిఫ్టీ 324 పాయింట్లు కోల్పోయి 23,559 వద్ద ముగిసింది. లాభపడిన షేర్లు : టాటా మోటార్స్?, ఎన్?టీపీసీ, ఏసియన్ పెయింట్స్?, ఇన్ఫోసిస్? నష్టపోయిన షేర్లు : టాటా స్టీల్?, ఎం అండ్ ఎం, అదానీ పోర్ట్స్?, హెచ్?డీఎఫ్?సీ బ్యాంక్?, ఎస్?బీఐ, ఇండస్?ఇండ్? బ్యాంక్, కోటక్ బ్యాంక్?, యాక్సిస్ బ్యాంక్?, రిలయన్స్?, పవర్?గ్రిడ్?, టీసీఎస్

### విదేశీ పెట్టుబడులు

స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటా ప్రకారం, మంగళవారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఏకంగా రూ.3,024.31 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను అమ్మేశారు.

### గ్లోబల్ మార్కెట్స్?

బుధవారం ఏసియన్ మార్కెట్లలో సియోల్?, టోక్యో, హాంకాంగ్ నష్టాలతో ముగియగా, షాంఘై లాభాలతో స్థిరపడింది. ప్రస్తుతం యూరోపియన్ మార్కెట్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. మంగళవారం యూఎస్ మార్కెట్లు నష్టాలతో ముగిసిన విషయం తెలిసిందే.

### రూపాయి విలువ

అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ ఒక్క పైసా పెరిగింది. ప్రస్తుతం డాలర్?తో పోల్చితే రూపాయి మారకం విలువ రూ.84.38గా ఉంది.

### ముడిచమురు ధరలు

అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు 0.93 శాతం మేర పెరిగాయి. ప్రస్తుతం బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 72.56 డాలర్లుగా ఉంది.



### పెట్రోల్, డీజిల్?? ధరలు

తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో పెట్రోల్?, డీజిల్? ధరలు స్థిరంగా ఉన్నాయి. హైదరాబాద్?లో లీటర్ పెట్రోల్? ధర రూ.107.39గా ఉంది. డీజిల్? ధర రూ.95.63గా ఉంది. విశాఖపట్నం?లో లీటర్ పెట్రోల్? ధర రూ.108.27గా ఉంది. డీజిల్? ధర రూ.96.16గా ఉంది. దిల్లీలో లీటర్? పెట్రోల్? ధర రూ.94.76గా ఉంటే, డీజిల్? ధర రూ.87.66గా ఉంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com